The Chintamani.

A MONTHLY TELUGU MAGAZINE

EDITED BY N. SUBBARAU B. A. & B. L.

Vol.4.] RAJAHMUNDRY: AUGUST, 1894. [No.2.

CONTENTS.

RAJAHMUNDRY:

Printed for the Proprietor at the Vivekavardhani Press.

విషయసూచిక.

THE CHINTAMANI. చింతామణి

RATES OF SUBSCRIPTION (*inclusive of Postage.*)

For one year (*in advance*) ... Rs. 3-0-0
Single copy. ... 0-4-6

For *bonafide* students and village school masters, the annual subscription, if paid in advance, is Rs2-6-0 only. In case the subscription is not paid within a month after the commencement of the year, it will be collected by V. P. P.

ADVERTIZEMENT RATES.

One page annually.	Rs.25-0-0.	One page half yearly.	15-0-0.
Half page ,,	,, 15-0-0.	Half page, ,,	10-0-0.
One line single insertion.			0-3-0.

☞ Apply to the Manager, Chintamani, Rajahmundry.

చందానిర్ణయము. (అంచెకూలితోకూడ.)

సంవత్సరమునకు (ముందుగాచెల్లించిన) రు 3-0-0. విడిప్రతియొకటికి. 0-4-9

విద్యార్థులకును పల్లెటూరి యుపాధ్యాయులకును సంవత్సరమునకుముందుగా పంపినయెడల చందా రెండురూపాయల ఆఱణాలుమాత్రమే. చందాసంవత్సరము ప్రారంభమయిన మాసములోపల పంపనిపక్షమున, తరువాతిసంచికను వా॰ పేయేబిలుగా పంపి సొమ్ము వసూలుచేయఁబడును. వలయువారు రాజమహేంద్ర ములో చింతామణిమేనేజరుగారికి వ్రాసికొనవలయును.

శ్రీ

చింతామణి.

ఇది మాసమున కొకసారి ప్రకటింపఁబడును.

రాజమహేంద్రవరము.

[సంపుటము ౪. జయసంవత్సర శ్రావణమాసము. [సంచిక. ౨.

ఉదయపుర రాజ్యము.

ఉదయపుర రాజ్యము జనసంఖ్యచేతను వైశాల్యముచేతను రాజపుత్ర సంస్థానములలో మూడవదియైనను చిరకాలప్రఖ్యాతిచేత మొదటిదిగానున్నది. దీని వైశాల్యము ౧౨౬౭౦ చదరపుమైళ్లు; వచ్చుబడి ముప్పదియేడులక్షల డేఁబదివేలరూపాయలు; జనసంఖ్య ౧౮౮౧ వ సంవత్సరమునందు ౧౪౯౪౨౨౦. ఈజనులలో నించుమించుగా నేనుబదివేలు జైనమతస్థులు; వీరు బౌద్ధులవలెనే యీశ్వర సద్భావము నంగీకరింపరు. ఈ దేశమునందు బ్రాహ్మణులు నూటపదునాలుగువేలును రాజపుత్రులు నూటయిరువదియాఱువేలును ఉన్నారు. ఈదేశమునకు పడమటివైపున హారావళిపర్వతములున్నవి. ఈదేశమునకు మీవారుదేశమని మాఱుపేరుగలదు. ఈరాజ్యములోని జయసముద్రమను చెఱువు భరతఖండములోని కృతకసరస్సులలోనెల్ల పెద్దది; దాని నిడివి తొమ్మిదిమైళ్లు; వెడల్పయిదుమైళ్లు. ఇది యుదయపురమునకిరువదిమైళ్లదూరములోనున్నది. రాజధానియైన యుదయపురమునందు దాదాపుగా నలువదివేల జనులున్నారు. ఇది హిందూదేశమునందుఁగల సుందరములయిన పట్టణములలోనొకటి. ౧౫౬౮ వ సంవత్సరమునందు అక్బరుచక్రవర్తి చిత్తూరును స్వాధీనను చేసికొన్నతరువాత ఉదయసింగు మహారాణాగారీస్థలమునకువచ్చి యుదయపురమునుగట్టి దానిని తమ రాజ్యమునకు రాజధాని చేసికొనిరి. ఈ మహారాణాచేత త్రవ్వింపఁబడిన యుదయసాగరమను గొప్ప చెఱువొకటి యీదేశమునందున్నది. ఉదయపురమునందొకయాంగ్లోదేశభాషా పాఠశాలయు నొక గొప్పవైద్యశాలయుఁగలవు. ఈ ప్రధాననగరమునకు మూడుమైళ్ళదూరములో రాజులకు దహనసంస్కారముచేసెడు పితృవనమున్నది. ఆరుద్రభూమిలో భర్తలతో సహగమనముచేసిన స్త్రీల విగ్రహములతో నిండియున్న చైత్యములుగలవు. ఈదేశమునకు క్రీస్తుశకము ౭౨౮ వ సంవత్సరము మొదలుకొని ౧౫౬౮ సంవత్సరమువఱకును చిత్తూరు రాజధానిగానుండెను. ఇప్పుడు దొరత

రాజపుత్రస్థానమాళవ అయోమార్గ మీపట్టణము మీఁదుగా వేయఁబడియున్నది. ఇప్పుడీదేశమును మహారాణా సర్ ఫతేసింగు బహదూర్ జీ. సీ.- యస్.- ఐ గారు పరిపాలించుచున్నారు. ఈయన వయస్సిప్పుడు నలువదినాలుగు సంవత్సరములు. ఈక్రింది పటములోఁ జూపఁబడినవా రిప్పటి మహారాణాగారికి పూర్వమునందు రాజ్యభారము వహించిన మహారాణాగారు.



ఈదేశపురాజులు తాము రాముని జ్యేష్ఠపుత్రుఁడయిన కుశుని సంతతి సూర్యవంశపురాజులమని చెప్పుకొందురు. అందుచేత వీరికి భారతఖండమునందుఁగల రాజమండలిలోనెల్లను గౌరవమధికము. ఇప్పటి రాజవంశమును క్రీస్తుశకము ౧౪౪ వ సంవత్సరమునందు కనకసేనుఁడు స్థాపించెను. ఈదేశపురాజులతో సమానముగా మహమ్మదీయులతో నంతకాల మెదిరించి పోరాడిన యితరరాజు లెవ్వరును లేరు. ఇతరరాజులు మొగలాయి చక్రవర్తులతో సంబంధములు చేసినప్పుడు తాము మాత్రము తమకన్నె మహమ్మదీయుల కియ్యలేదని వీరిప్పటికిని గొప్ప చెప్పుకొందురు. వీరు కొంతవఱకును మహమ్మదీయులతో సంబంధములు చేసిన రాజపుత్రులతో సంబంధ

బాంధవ్యములు చేయకుండిరి. వీరి పూర్వులు చూపిన పౌరుష విశేషములను దెలిపెడి యీ క్రిందికథలు టాడ్డుగారి రాజస్థానచరిత్రమునుండి సంగ్రహింపఁబడినవి—

అక్బరుచక్రవర్తి పుత్రుఁడయిన జహంగీరుకాలములో చిత్తూరుకోట మహమ్మదీయులచే నాక్రమింపఁబడినది. ఆకోటను మరల స్వాధీనము చేసికొనుటకయి యప్పటి రాణా తన సామంతులను బిలిచి యాలోచించెను. అప్పుడు రాజపుత్రసేనను ముందు నడపవలసినవా రెవ్వరని సూక్తవంతులు ఛందోవంతులు నను రెండుతెగల రాజవంశస్థులకు తగవువచ్చెను. ఎవ్వరు ముందుగాఁబోయి కోటలోఁ బ్రవేశింతురో యాతెగవారు సేనలను నడుపుట కర్హులని రాణా వారి వివాదము పరిష్కరించిపంపెను. ఆకోట చుట్టును కందకముకలదయి ప్రవేశించుట కొక్కటియేమార్గము కలదయియుండెను. ఆ యిరుతెగల రాజపుత్రులును కోటలోఁ బ్రవేశించుటకయి తెల్లవాఱుజామున బైలుదేఱి కోటగుమ్మమువంకనడిచిరి. వారిలో సూక్తవంతులు పూర్వమాప్రదేశమెఱిఁగినవారగుటచే తిన్నగా మార్గమునడిచి యేమఱుపాటునఁబోయి గవనుకాచుచున్న శత్రువులమీఁదఁబడిరి. ఇంతలో లోపలినుండి తురకలందఱును గుమికూడివచ్చి ఘోరయుద్ధముచేయఁజొచ్చిరి. ఛందోవంతులు తామదివఱకు దారి యెఱుఁగనివారగుటచే బురదనేలనుబడి నడిచి తుదకు కోటనుజేరి లగ్గలుపట్ట యత్నించిరి. సూక్తవంతులవలెఁగాక వారు మెలఁకువపడి తమతో నిచ్చెనలనుగూడ తెచ్చుకొన్నందున వారినాయకుఁడు నిచ్చెనవేసికొని కోటగోడయెక్కెను. కాని యింతలో శత్రువుల శతఘ్నిగుండొకటి వచ్చి యాతనికిఁదగిలి యాతనిని మరల తనసేనలో వెనుకకు తలక్రిందుగా చచ్చి కూలునట్లుచేసెను. వీరి యవస్థ యిట్లుండఁగా గుమ్మమువద్దనున్న సూక్తవంతుల నాయకుఁడు తనయేనుఁగుచేతత్రోయించి గవని తలుపులను భేదింపవలెనని ప్రయత్నించెనుగాని తలుపులకు ముందువంక సూదులవంటి మొనలుగల మేకులు తాపఁబడి యున్నందున కుంజరము నొప్పిచేత పట్టుపట్టకపోయెను. ఆనాయకుఁడంతట తా నేనుఁగును దిగి తలుపుమేకులకుఁ జేరగిలఁబడి నిలుచుండి తనమీఁదినుండి యేనుఁగుచేత తలుపులు తోయించుమని మావటీని కాజ్ఞాపించెను. తన యజమానుని యాజ్ఞాప్రకారముగా వాఁడట్లుచేయఁగా మదపుటేనుఁగుయొక్క త్రోపుడుచేత తలుపులు విడిపోయెను. అంతట సూక్తవంతులు మృతుఁడయిన తమ నాయకుని కళేబరమును వహించి సింహనాదములు చేయుచు కోటలోఁ బ్రవేశించిరి. ఇంతచేసినను వారి మనోరథము సిద్ధిపొందినదికాదు. అంతకుమునుపే వారి ప్రతిస్పర్థులయిన ఛందోవంతుల నాయకుని దేహము కోటలోనుండెను. గుండుదెబ్బచేత తమ నాయకుఁడు క్రింద

కూలఁగానే వారిలో ద్వితీయనాయకుఁడుగానున్న రాజపుత్రుఁడు తనప్రభువుయొక్క శరీరమును బుజముమీఁదవేసికొని చేత బల్లెముతో నిచ్చెనమీఁదుగా కోటగోడనెక్కి బల్లెముతోపొడిచి మూఁకలోనుండి త్రోవచేసికొనిపోయి "కోటలో మేము ముందు ప్రవేశించుటచేత సేనను నడపవలసినవారు ఛందోవంతులు" అని యఱచుచు తన బుజముమీఁది శవమును గోడమీఁదినుండి కోటలోపలఁ బడవైచెను. ఆకేకలతో ఛందోవంతు లనేకు లాతనివెంటఁ గోటలో ప్రవేశించి సూక్తవంతులు లోపలికివచ్చు వఱకే తామచ్చటనుండిరి. అప్పుడు జరగిన మహాయుద్ధములో రాజపుత్రులు తమ వాఁడికత్తులతో శత్రువులతలలు నఱికి తమ ధ్వజపటమును మరల కోటలోనెత్తిరి. పౌరుషమన్న నిట్లుగదా యుండవలయును!

అల్లాఉద్దీన్ ఢిల్లీచక్రవర్తిగానున్న కాలములో మీవారు దేశమునకు లక్ష్మణసింగు రాజుగానుండెను. అతఁడు యుక్తవయస్సురానివాఁడుగా నుండినందున, రాజ్యభారము నాతని పినతండ్రియైన భీమసింగు వహించియుండెను. భీమసింగునకు పద్మిని భార్యగానుండెను; ఆమె యాకాలమునందలి సుందరులలోనెల్లను రూపము చేతను గుణముచేతను నసమానురాలయి త్రిలోకసుందరియని దేశమునందంతను పేరు నొందెను. ఇట్లుండఁగా ౧౩౦౩ వ సంవత్సరమునందు అల్లాఉద్దీన్ సేనలతోవచ్చి చిత్తూరుకోటను ముట్టడివేసెను. అప్పుడు హిందువులకును మహమ్మదీయులకును జరగిన ఘోరయుద్ధములో నుభయపక్షములవారికిని విశేషముగా ప్రాణనష్టముకలిగెను. ఈప్రకారముగాముట్టడి కొంతకాలము నడుచునప్పటికి శత్రువులదాడిచేతను వ్యాధుల చేతను పురసంరక్షణము చేసికొనుచున్న రాజపుత్రసేన యంతకంతకు పలచపడఁ జొచ్చెను. రాజపుత్రుల యవార్యశౌర్యముచేత నష్టబలుఁడయి హృదయములో ముట్టడి మాని లేచిపోవలెనని తలఁచుకొని యల్లాచక్రవర్తి పద్మావతిని తనకిచ్చినపక్షమున ముట్టడి మానివేసి రాజ్యము విడిచిపోయెదనని భీమసింగునకు వర్తమానముపంపెను. భీమసింగాతని సందేశమును తిరస్కారముతో నిరాకరించెను. అల్లాఉద్దీన్ అంతట తనపడి తగ్గించి కొంత శాంతుఁడయి పద్మిని నొక్కసారి చూడనిచ్చినయెడల తాను దేశము విడిచి లేచిపోయెదనని మరల సందేశమునుబంపెను. అప్పుడు రాజపుత్రులాలోచించి చక్రవర్తి పద్మావతియొక్క ప్రతిబింబము నద్దములోఁజూచి తృప్తినొంది దేశమును విడుచుట కొప్పుకొన్నపక్షమున, అంతమాత్రపు మన్నన కంగీకరించెదమని చెప్పిపంపిరి. అల్లాఉద్దీన్ ఆపద్ధతికొప్పుకొని, మాటయిచ్చినతరువాత రాజపుత్రులు తిరిగిపోవువారు కారని యెఱిఁగినవాఁడయి నమ్మినవారిని మోసపుచ్చి ద్రోహము తలఁచువారుకారన్న

పూర్ణనిశ్వాసముతో నొక్కఁడును రాజాంతఃపురమునకుఁబోయి యక్కడ దర్పణములో పద్మినియొక్క రూపముఁజూచి కృతార్థుఁడయ్యెను. వచ్చిన పని యైనతరువాత చక్రవర్తి భీమసింగుతో మాటాడుచు కోటదాటివచ్చెను. చక్రవర్తియొక్క మర్యాద కర్హముగునట్లుగా తాను కోటవెలుపలిదాఁక సాగనంపుట యుచితమనియెంచి యమాయకుఁడైన భీమసింగాతని వెంటవచ్చెను. అల్లాఉద్దీన్ ద్రోహచింతగలవాఁడయి యదివఱకే యాయుధపాణులయిన వీరభటులను కోటవెలుపల వేచియుండునట్లుత్తరువుచేసి వచ్చినందున, ప్రభువులిరువురును మాటాడుచుండఁగా తురకబంట్లు చుట్టుముట్టి భీమసింగును పట్టుకొని మహమ్మదీయుల సేనానివేశమునకుఁ గొనిపోయిరి. ఇట్లు భీమసింగు తనచేతఁజిక్కినతరువాత అల్లాఉద్దీన్ గర్వితుఁడయి తాను మొట్టమొదట కోరినట్లుగా పద్మినిని తనకర్పించినఁగాని భీమసింగును విడువననియు కోట ముట్టడిని మాననవియు రాయబారము పంపెను. భర్తను దేశమును రక్షించుటకయి తనదేహము నిచ్చెదనని పద్మిని తెగువచూపెనుగాని రాజమంత్రులట్టి యవమానమున కొడఁబడక తమ రాణియొక్క మానమును రాజుయొక్క ప్రాణమును కాపాడుటకేమి చేయుదుమాయని యుపాయాన్వేషణము చేయఁజొచ్చిరి. ఇట్లు తమలోతా నాలోచించుకొని మంత్రులు మహమ్మదీయసేనలు కోటచుట్టడివిడిచి దూరముగా తొలఁగిన తరువాత పద్మిని యామె సౌందర్యమునకును గౌరవమునకును తగినట్లుగా సముచిత పరివారముతో మహమ్మదీయ స్కంధావారమునకుఁ బంపఁబడుననియు, ఆమెను సాగనంపి కడసారి సెలవుపుచ్చుకొని మరలుటకయి యామెవెంట పట్టణములోని గొప్పయింటిస్త్రీలందఱు వత్తురనియు, ముష్కర తురుష్కులవలన కులకాంతలకేబాధ్యమైన తొందరలును పుట్టకుండునట్లుగా ముందుగానే సేనలకు కట్టుదిట్టము చేయవలెననియు, పద్మినిని ఢిల్లీనగరమునకు తీసికొనిపోకముందామెను గడియసేపు భర్తతో మాటాడనియ్యవలెననియు, ఇట్లు స్త్రీలందఱును సమావేశమగుచోట పెద్ద పటమందిరమును నిర్మించిపురుషులదృష్టిసోఁకి రాణివాసమునకు భంగముకలుగకుండుటకయి యాగుడారముచుట్టును తెరలుకట్టింపవలయుననియు, అల్లాఉద్దీన్ వద్ద కొకదూతచేత చెప్పిపుచ్చిరి. కామాతురుఁడయియున్న యా యున్మత్తుఁడు వారడిగినపద్ధతులకెల్ల నొప్పుకొని తన సేనానివేశమునకు సమీపముననొక గొప్పపటగృహమును వేయించి సేనలకు కోటవిడిచి వచ్చునట్లుత్తరువుచేసెను. అంత్యసమావేశమునకు నిర్ణీతమయినదినమునం దేడువందల పల్లకులు కోటలోనుండి వెలువడి సంకేతస్థలమువంక నడవఁజొచ్చెను. ఇట్లువచ్చి యాపల్లకులన్నియు తిన్నగా గుడారములో ప్రవేశించెను. భీమసింగుతోమాటాడుట

కేర్పఱుపఁబడినమితి గడియనేపును పూర్తిగా కాకముందే భీమసింగు నొకపల్లకిలో నెక్కించుకొని గుడారము వెలువడి ధృతాయుధమయియున్న సేనాసముదాయము మహావేగముతో చిత్తూరుకోటవంక నడవనారంభించెను. పద్మినినిగాని భీమసింగును గాని విడిచిపెట్ట నుద్దేశింపక యల్లాఉద్దీన్ వారిరువురిని ఢిల్లీనగరమునకుఁ దీసికొని పోఁదలఁచి నియమితమయియున్న గడియలోపల నేవారినిపట్టుకొనుటకై గుడారము చుట్టును ఖడ్గహస్తులయియున్న వీరభటులను చేర్చినందున, అప్పుడు రాజభటులకును తురుష్కభటులకును పోరాటమారంభమయ్యెను. ఇంతలో గుడారము తెగలు చీల్చుకొని లోపలినుండి నానాముఖముల రణశూరులయిన వీరభటులు శతసహస్రసంఖ్యలు వచ్చి తురకబంట్లుమీఁదఁబడి సంహరింపనారంభింపఁగా నాసందడిలో తప్పించుకొని పోయి భీమసింగు సురక్షితముగా చిత్తూరుకోటచేరెను. చిత్తూరుకోటలోనుండి గుడారములోనికివచ్చిన యేడునూఱుపల్లకులలోను పద్మినియు పద్మినిచెలికత్తెలును వచ్చుటకు మాఱుగా నొక్కొక్కపల్లకిలో నేడుగురికిఁదగిన యాయుధములను బెట్టుకొని యొక్కొక్క వీరభటుఁడువచ్చెను. ఒక్కొక్కపల్లకిని వహించివచ్చిన యాఱుగురేసి మనుష్యులునుకూడ బెస్తలుగాక యుద్ధములయం దాఱితేఱిన వేషధారులయిన యోధవీరులు. ఆ యేడునూఱుపల్లకులును లోపలికిఁబోయిన కొన్ని నిమిషములకెల్ల నెల్లవారును నాయుధధరులయి నాలుగువేల తొమ్మిదినూఱుల యోధవరులయిరి. ఇట్లు గుడారము ముందఱ నుభయసైనికులకును సంగ్రామము జరగుచుండఁగానే తప్పించుకొనిపోయిన భీమసింగు తనసేనను గూర్చుకొనివచ్చి తాఁకెను. అప్పుడు నడచిన మహాహవములో రాజపుత్రసేనలు విస్తారముగా నష్టపడినను, శత్రుసేన లంతకంటెను చెడి చెల్లాచెదరయి మట్టుడివిడిచి తమ వచ్చినత్రోవనే మరల ఢిల్లీనగరమునకు పలాయితము కావలసినవయ్యెను. పూర్వకాలమునందు రాజపుత్రుల ధైర్యశౌర్యము లిట్లుండెను.

శివరాత్రిమాహాత్మ్యము.

నెల్లూరు నివాసులయిన ఒడయరు వీరనాగయకవిచే విరచింపఁబడి, వెంకటగిరి రాజగారైన మ-రా-రా-శ్రీ, రాజగోపాలకృష్ణ యాచేంద్రులు K. C. I. E. గారికిఁ గృతియియ్యఁబడిన పైగ్రంథమును మేమామూలాగ్రముగాఁజూచితిమి. ఈగ్రంథము సంస్కృత పద్మపురాణమందలి మాఘమాహాత్మ్యములోని శివరాత్రి మాహాత్మ్యమునుండి

తెనిఁగింపఁబడినది. ఇది రెండాశ్వాసముల చిన్నపుస్తకమయినను, ఈకవి కవిత్వధార మాత్రము నిరంకుశముగానున్నది. పద్యములందెక్కడను కుంటులేదు. నిరర్థక పదములులేవు. అన్వయకాఠిన్యములేదు. అచ్చటచ్చటఁ గఠినపదప్రయోగమున్నను మొత్తముమీఁద శైలినాతి కఠినమయి, మనోహరమైయున్నది.

అంకిలుఁడను నొక కిరాతున కబుద్ధిపూర్వకముగాఁ గలిగిన శివరాత్రి జాగరణమువలన నాతనికి శివసాలోక్యము లభించుట ప్రథమాశ్వాసమందలి ముఖ్యవిషయము. సోమశర్మయను విప్రోత్తముఁడనపత్యుఁడయి కుందికుంది, తుదకు దూర్వాసఃప్రసాదముచే సిద్ధవనస్థుఁడయిన యోగలింగమూర్తియను దేవుని శివరాత్రి వ్రతముచే నుపాసించి పుత్త్రునిఁబడయుటయు దక్షయాగ విధ్వంసనమును ద్వితీయాశ్వాసమందలి ముఖ్యవిషయములు. ఈకవీశ్వరుఁడు ఛందోవ్యాకరణవేత్తయయినను గొన్నిచోటుల నిరాకరములయిన ప్రయోగములను జేసియున్నాఁడు. వానిలోఁ గొన్నిటిని క్రింద వ్రాయుచున్నాము.

౧౭వ పుట:— "చ. లుబ్ధకతేఁడు నివ్వెఱన్" అని యొకప్రయోగమున్నది సంస్కృతాచ్ఛపదములతోఁ గూర్చిన యీబుక్సమాసము లక్ష్యలక్షణవిరుద్ధముగానున్నది. 'లుబ్ధకరాజు' అని యుండనొప్పును.

౩౫వ పుట:— "క.........కటకటా దయలేకన్" అని వ్యతిరేకక్త్వార్థమైన 'లేక' ను ద్రుతాంతముగాఁ బ్రయోగించినాఁడు. ఇట్లే యింకను గొన్ని ప్రయోగములున్నవి. ఆంధ్రశబ్దచింతామణియందలి కళాగణములో "క్త్వాకిలతూష్ణీమాద్యా" యని యున్నది. "ఉఱక, మిన్నక, చేయక, యెఱుఁగకయును" కళలని కాకునూర్యప్ప కవి చెప్పియున్నాఁడు.

౪౦వ పుట:— "పున్నామనరకమునను । డిన్నిపుణతఁగాచు........"అని 'ఉండి' శబ్దమును ద్రుతాంతముగాఁ బ్రయోగించినాఁడు. విజయవిలాసమునందు "వెన్నమరేలు తత్పురముపొంతనెపో శిఖరాళిఁ దాకి వి । చ్ఛిన్నగతిన్ సుధారసము చిందిపయిన్ దిగజారె నంతనుం । డిన్నెల సన్నగిల్లె........" నని యొక ప్రయోగమున్నది. ఈ ప్రయోగమందలి ద్రుతము 'అంతనుండియున్' అను పదమునందలియు వర్ణకములోపింపఁగా నిలిచినదిగాని పై ప్రయోగమునందలి దానివంటిదిగాదు. "నరకమునుండి" అనుచోట యువర్ణకము ప్రసక్తియేలేదు,

౬౧వ పుట:— "ఉ.........నీవు వాని య । ట్లిందిలకించుచుండువె..." అని కళాశబ్దమయిన 'అట్లు' అను దానిని ద్రుతాంతముం జేసినాఁడు.

౫౭వ పుట:— “మ.........లోకపా। లన దక్షుల్ దిగధీశులన్......” అని విశేషణము ద్వితీయకుఁ బ్రథమావిభక్తి ప్రయోగింపఁబడినది. భవత్యర్థ వ్యవహితముగానిచో విశేషణము షష్ఠీవిభక్తియందుఁదప్ప తక్కినచోట్ల విశేష్యవిభక్తి యందే యుండవలయునని మాకుఁ దోచుచున్నది.

౩౧వ పుట:— “పంచచామరము. నమోలలాట చక్షువే లసద్విశాలవక్షసే” ఇట్టియావృత్తము నాలుగుపాదములును ఆంధ్రకవిత్వమున కావశ్యకమైన ‘యతి’నిఁ బాటింపకయే వ్రాయఁబడినవి. పూర్వకవుల యాంధ్రగ్రంథములందు సంస్కృతవిభక్తులతోడి పద్యములున్నను యతిస్థానములనుమాత్రము వారుమీఱలేదు.

౫౩వ పుట:—‘మ.........నిర్జరులన్ దారక దైత్యదుర్దమతమస్తోమంబునన్ బాపి.........’ ఇక్కడఁగూడ యతిభంగముగానిపించుచున్నది.

ఈగ్రంథమునందు కవిదిగాక ముద్రాయంత్రకార్య నిర్వాహకుల లోపము లనేకములు గానఁబడుచున్నవి. తిన్నగా సవరింపక అచ్చువేయఁబడుటచేత మనయాంధ్రగ్రంథము లనేకములు లోపములతో నిండిపోవుచున్నవి.

ఈకవి కవితాధోరణిం దెలుపు పద్యములు మూఁడుదాహరించుచున్నాము.—

ఉ. శీలము సత్యమున్ విబుధసేవయు లోనగు సద్గుణౌఘముల్
లాలితరూపవిభ్రమ విలాసములున్ దొలిపుట్టువందె సా
బాలుగ బంచికొన్నటుల ప్రౌఢిమలొల్తురయా రయా సుశీ
లాలలనా శిరోమణియు లబ్ధయశుండగు సోమశర్మయున్.

చ. అనఘచరిత్ర జంతునిచయంబులు సర్వముతల్లి ప్రోవునన్
మనుగతి నాశ్రమంబులు గ్రమంబున మూఁడు గృహస్థుఁ జేరి పెం
పొనర సుఖించు గావున ననుత్తముఁ డాగృహమేధి వాఁడు
దనయులు లేమి నిష్ఫలవనద్రుమ తుల్యుఁడు గాడె యెన్నగన్.

సీ. కమ్మతావులు జిమ్ము ధమ్మిల్లభారంబు భృంగసంతతికి నైల్యశిక్షఁ జెట్ట
కలికి పల్కులు ముద్దుగుల్కు చిల్కలకును కలనాదచాతురీ గరిమ గఱప
మధురాధరము విద్రుమ లతావితతులకు నరుణశోభాపూరమప్పలిడగ
నిద్దపుచెక్కుల నెఱి లవలీదళ విభవసంపత్తికి నభయమొసగ
నడబెడంగులు దమకు జొప్పడమి నాన
వాడమి రాయంచగములెడ నెడలబింపు
గట్టి తోడిబడ బిఱిదికట్టిట్టుసురగ
నత్తరుణినిలా భర్తవెన్నాడి యరిగె.

P. V. G.

రామాభ్యుదయము. (౪౦-పుట శేషము.)

తృతీయాశ్వాసము.

క. శ్రీరఘునాయకచరణాం । భోరుహరసపరవశైకపుష్పంధయ గం
భీరగుణోదధి విజయ । శ్రీరత గోబ్బూరి నారసింహనృపాలా.

వ. అవధరింపుము తదనంతరకథావిధం బెట్టిదనిన.

మ. రమణుల్ సంభ్రమమూని సూనిఁ గొని తేరంగాంచి రేతెంచి చూ
పు మెఱుంగుల్ కచమేఘముల్ దడబడం భ్రూమండలీశక్ర చా
పములే కాకృతిమీఱ హారకరకాపాతంబురోజాద్రి పా
ర్శ్వములన్ సామ్యమునొంద నప్పటికి వర్షాలక్ష్మితోఁ బుట్టువై.

చ. ఇతఁడు తపస్వివేషదివిజేంద్రుఁడ తప్పదు గాకయున్న నాఁ
డితఁడరుదేరఁ దోరణము లెల్లెడలందు నమర్చి పేర్చి న
ట్లుతుల సుపర్వకార్ముకచయప్రభ నింగి నలంకరించునో
యితని ప్రయాణభేరులయి యెంతయు మ్రోయును మేఘమాలికల్.

మ. అని పైపైఁ బ్రమదంబునన్ బురమువా రాబాలగోపాలమున్
గనుఁగొనన్ మునిలోకచంద్రముని దృక్పర్వంబు సంధిల్లఁ జే
యున జేయున్ నిఖిలాఘమోఘ కరణోద్యుక్తప్రభావాధికం
జనపాలాగ్రణి తెచ్చె నచ్చెరువుగా శాంతాసమేతంబుగన్.

మ. జలబిందుచ్యుతికల్మి జల్లెడల యోజన్ బోల్చు క్రొక్కాఱ్తాంగుల్
బలుగమ్మచ్చుల సాఁగఁగాఁదిగిచి కాలస్వర్ణకారుండు వె
గ్గలమై యంబరలక్ష్మి కాభరణము ల్గావించెనో నా నిర
ర్గళదీప్తిన్ గనుపట్టె నమ్మెఱుఁగుఁదీగెల్ కంకణవ్రాతముల్.

క. ఈపగిదిన్ భీకరకర । కాపాదస్తనితవిద్యుదాటోప మరు
చ్చాపలతా శ్రీకరమై । యాపుణ్యఘనాగమము ఘనాగమమయ్యెన్.

క. ఆదంపతులం గొనిచని । పూజించెన్ వినయపూర్వముగ మగువలతో
రాజిల్లు చేర్చెదీప్తిన్ । రాజిల్లుమణీమయాసనంబిడి కూర్మిన్.

క. సుతజనికారణమగు న । య్యతి యతిభవ్యాగతిం బ్రహర్షోత్కర్షా
న్వితలైరి దశరథక్షితి । పతికులశేఖరుని ధర్మపత్నులు కోర్కెన్.

క. మునిచంద్రుని యకలంకా । భినవద్యుతి మీఁద మీఁదఁ బ్రేమఁ గ్రోలెన్
దనివిసన కపుడు నృపము । ఖ్యునికులపాలికల దృక్చకోరశ్రేణుల్.

పరమతపోనిధి నమ్ముని । నరపతి యీగతి పునఃపునః పూజాసం
క. స్ఫురణంబుల నతిసంతో । షరసాంబుధిఁ దేల్చి సూక్తిచాతురిఁ బలికెన్.
క. ఈశుద్ధసత్త్వగిరి మ । హైశ్వర్యశ్రీవిభూతి నాశౌరివిగా
కోశాంతాధిప పరమ ద । యాశాలి ఋశ్యశృంగ యతిమాత్రుఁడవే?
చ. అనికొనియాడి యాత్మనిలయంబున నొక్కెడనూనినుంచి మం
తనఘునఁ బుత్రకామ సవనక్రియకున్ దగుయత్నముల్ప్రధా
నునకటఁ దెల్పి యమ్మునియనుజ్ఞ నయజ్ఞుఁడు యజ్ఞకర్మక
ల్పన మతినమ్మహీపతిలలాముఁడు పొల్చె మహోత్సవంబునన్.
క. ముష్టింపచ చరితామృత । వృష్టిన్ నిజదారసస్యవిసరంబునకున్
బుష్టిఘటించె నతి సం । తుష్ట మనోరథుఁడు దశరథుఁడు భూవిభుఁడై.
మ. అలఘుశ్రీనిధి విశ్వభూతలవరుం డాఋశ్యశృంగర్షి ము
ఖ్యుల ఋత్విక్కుల నప్పుడేర్పఱిచి యాగోద్యోగరాగాంకురం
బులసందీపమదిన్ జెనంగ నుచితంబుల్ ద్రవ్యముల్ తోరహ
త్తులు గాఁగూర్చి నిజాంగనాజన సమేతుండై ప్రమోదంబునన్.
క. హరిసరయూసరిజ్జల । పూరంబులఁ గ్రుంకి యాగభూస్థలిచేరన్
బ్రారంభించిరి నిగమా । కారులు యాజికులు పుత్రకామాధ్వరమున్.
చ. అలనృపయాగభాగఫల మానదివిన్ బలభేదియాదిగాఁ
గలసుగ లేగుదెంచి కుతుకంబున నుండఁగ వారివారిబా
త్ములతుదవాఁడి కోడెవలిగుబ్బల జొబ్బిలు నమ్మృగీమదో
జ్జ్వలతరగంధసారము లసారములయ్యె నిరర్థకస్థితిన్.
క. ఆవర్త్యభూమచికురధు । రావహమున్ శ్రుతిమనోహరస్వరము శుభాం
గావిష్కృతంబునై భా । మావేషముదాల్చెనపుడు మఖవాటితగన్.
క. చుట్టునపరంజిబంగరు । టిట్టికపనిహోమకుండ మింపొందఁగటిన్
గట్టినపీతాంబరమై । తొట్టినపొగచాలు లచ్చిదొరమైడాలే.
గీ. వ్యంజనవిభక్తిచాతురి నందమొంది । కర్మకారకగుణవృద్ధి గరిమనొంది
యుత్తమాగమ పురుషాగమోత్తమగుచుఁ । గ్రతుభుజక్రియమించె వ్యాకరణసరణి.
క. పాకవిధానంచిత్రం । శాకరుచిం కింవదామి సమతానాస్త్య
స్తోకదధిఘృతానాం నా । నాకల్పిత ఫలరసాయ నానామనుచున్.
క. పలుమాఱు మెచ్చి పరికర । ములఁ గులికెడు భక్ష్యలేహ్యములఁ బానీయం
బులఁ జోష్యములఁ జతుర్విధ । కలితాహారములఁ దృప్తిగాంచిరి విప్రుల్.

క. అమృతమునకంటెను మధురము । సమలము నతిరుచియు శుచియు నని యమ్మఖహ
వ్యము చవులఁదవిలి కాక । య్యమరులు దివినుండి నేలకరుదే నేలా.

గీ. తాను బశుపతియయ్యు సంతసమునొందె । ఖండపరశుండు పశుబంధ కర్మమునకు
సోమభూషణుఁడయ్యును బ్రేమఁజెందె । సోమశోషణ విధికిది చోద్యమెందు.

క. ఘనధూమోదయ మంబర । మునఁదారొల్కొని శ్రుతిమనోజ్ఞభూరి నినాదం
బున గర్జిల్లఁగఁ దాండవ । మొనరించెన్ పవనశిఖిసముత్సాహమునన్.

గీ. ఆత్తసోమంబు నజహన్మృగాజినంబుఁ । బరిచితశ్రుతిపదముఁ గపాలయుతము
హవ్యవాహనధరమునై హరుని విగ్ర । హంబుఁదలఁపించె నయ్యధ్వరాలయంబు.

గీ. విమలశిఖిహూయమాన హవిర్వితతులు । గీయమానశ్రుతిధ్వనుల్ పీయమాన
మధురపరమాన్నములు సూయమానసోమ । లతలునై యాక్రతుక్రియాగతులుమించె.

క. కీలాకరములఁగ్రతుభు । గ్జాలములకు హవ్యమియ్యఁ జనులీలసమ
ద్వేలప్రవర్గ్యవేళా । లోలహుతాశనుఁడు వర్తిలు మహోన్నతుఁడై.

క. పావనహవిర్వికస్వర । పావకులన సప్తమునులు భాసిల్లిరి నా
నావిధమణిభూషణ వ । స్త్రావళులంబూని యజ్వ లాకారములన్.

క. ఈగతిగతాఘయోగము । యాగమువర్తిల్ల రావణార్దితమతులై
వాగీశ్వరానుమతులై । సాగరవరశయనుఁగానఁ జనిరిసుపర్వుల్.

ఉ. అప్పుడ యప్పయోనిధిశయానుఁడు మేల్కనె గర్భయుక్తమై
యొప్పుజగత్త్రయంబు తనయొప్పమిగానఁ బరస్పరవ్యథన్
నెప్పరిపద్మపత్త్రయుత నీరగతిం జలనంబునొందనా
చప్పుడులోన నెచ్చరికసల్పఁ బ్రబోధమునొందెనోయనన్.

క. నెవ్వదెరువరి చల్లనినీడక్రమ్మఁకు । రోగివెజ్జునుఁబోలె మరుద్గణంబు
కోరితాపత్రయవిదూరకారి శౌరి । నాద్య భవరోగ వైద్యు డాయంగఁజనిరి.

వ. చనిచని.

క. ఆలోకించిరి వేల్పులు । వేలావేలానిరోధ విచలద్వీచీ
డోలాలీలాలోలమ । రాళశ్రీకరము దుగ్ధరత్నాకరమున్.

క. హరికిమణిపేటి గౌరీ । శ్వరునకు నవతంస పుష్పవాటియు నగునా
శరనిధులమేటిఁగనె నా । సురతమరుత్కోటి భూవధూటీశాటిన్.

క. అని కలశజలధి నిర్విధి । ననిమిషులు నుతించి రపుడు యాతాయాతా
భినవాయతోర్మి ఘుమఘుమ । నినద జగీషోక్తిపటిమ నిహతశ్రములై.

క. నెత్తమ్ముబొమ్మరిండ్లన్ । బుత్తడిబొమ్మనలెమెలఁగు పుత్రిన్నారిలో
కోత్తరవరుఁడౌ జెట్టఁగి యు । దాత్తమతిన్ దారవోసితలరిపయోధీ.

మ. సరయూ జహ్నుసుతా సరస్వతులఁ గృష్ణా గౌతమీ సింధు భీ
మరథీ వేత్రవతీ కవేరతనయా మార్తాండజా గండకీ
వరుణా మేఖల కన్యలంగలసి తేవస్మేరతోవారిఁ ద
త్పరయుక్తిన్ సమబుద్ధినేలితిగదా పాథోనిధానాగ్రణీ.

క. బంగారుమగునమగఁ డి । యంగజగురుఁ డల్లుఁడఁటు కృతార్థుండై యొ
ప్పంగద నీజీవనమో । గంగాముఖనిఖిలనిమ్నగాగృహమేధీ.

క. పరమామృతమిడిచావున్ । జరమానిపిమమ్ము మనుపఁజాలినకరుణా
పరమాద్భుతులగువారికిఁ । దరమా నినుఁబొగడఁగా సుధాసాగరమా.

క. అల్లుఁడు నీకాహరి నీ । వల్లుఁడవైతతనికిన్ దదంఘ్రికుమారీ
వల్లభుఁడవైతివిచిత్రము । కల్లోలవతీకళత్ర కల్మషదైత్రా.

వ. అనిపొగడి మగుడమగుడ నిచ్చ మెచ్చి యచ్చెరుపడి వియచ్చరులకమృతాన్నదాతయు నచ్చరలకుఁ దాతయునగు నా నిగనిగరత్నంబులగనింగని యంతరాంతరసహజ ముక్తాఫలగుళుచ్ఛాచ్ఛాదితంబును విమలకమలరాగ మఘువమణీరమణీయంబునునగు కలశపాథోధిసౌధ ప్రదేశంబులఁ బలువగలచలువగల కమ్మతెమ్మరలు శ్రమభరమ్ము దీఱ నరుదేర మఱుంగులం గలిమిచెలువంగలసిమెలసి యలసి యోగనిద్రంగూరి తేరి కొలువుదీరం డెల్లదీవిభువనేశ్వరంబుగా నచ్చటంబలుకు చిలుకలకొలికి సంగడీఁడును జడలనాడల నెలంతలన్నిలుపు వలపుబూదిపూఁత యొడయండును రెండు గ్రేవలంజెంది వందివైఖసులశ్రుతి మనోహరవచనరచనా చమత్కారంబులఁ దైవారంబులదొరయ గరుడగంధర్వకిన్నర కింపురుష యక్షగానంబు లనూనంబులై బెరయ నిర్యత్ననిర్య న్నారాయణేతి మధురనాదానువాద నారద కరాగ్రజాగ్ర స్మహిత మహతీవికస్వరస్వరంబులు మొఱయనెఱయం బ్రమదంబుమీఱి శౌరిపేరోలగం బున్నయవసరంబున.

క. వచ్చిరిసురలు సుమాంజలు । లిచ్చిరి హరియున్ననెలవు నింపగు చెలువున్
మెచ్చిరి యాశౌరికిఁ గృపఁ । దెచ్చిరి పొడగాంచి తమమదెసగన్నంతన్.

ఉ. తెల్లని దీవి తమ్మినెలదేఁటివలెన్ దగునాక్కబాగరిన్
నల్లనివాని లచ్చి రతనంబును మచ్చ యెదందలిర్ప రం
జిల్లెడువానిఁ జట్టులుగుఁ జిందమునందినవానిఁ బెంపు సొం
పెల్లెడఁగల్గుపాల్కడలి యిల్లటపల్లునిఁగాంచి రయ్యెడన్.

సీ. తావితమ్మికింపుగన్ననాభి మించినవాఁడు జాళువామినిమి పచ్చడమువాఁడు
కన్నుమీనులకెజ్జయున్న వన్నియవాఁడు తపసిడెందపుటిండ్లఁ దనరువాఁడు
కలిమిచేడియఁ బంటవలఁతి నేలినవాఁడు పుడమివేల్పులకుఁ జేపడనివాఁడు
తొంటి జేజేమూఁకఁ దూలింపఁగలవాఁడు ముజ్జగంబులచూలు బొడ్డువాఁడు
పొగసినవ్వకనవ్వు నెమ్మొగమువాఁడు । కలుములీనెడు తళుకుఁగ్రేఁగంటివాఁడు
పేదసాదల బ్రదికించు పెంపువాఁడు । పాలమున్నీటిలోనఁ జూపట్టెనపుడు.

ఉ. నిస్తులబాహుమధ్యమున నీరధిముద్దులపట్టి యింటిలోఁ
గౌస్తుభరత్నదీప కళికా నవకజ్జలరేఖవోలె రో
చి స్తవనీయ నీల తులసీదళ శీతలదామ మొప్ప గ
ర్భస్థితత్రిలోకుఁ డలపన్నగశాయి దలిర్చె నచ్చటన్.

క. నీలమణివిద్రుమోల్బణ । లోలోర్ములఁ దెగడు నాభిలోచనరోచి
ర్జాలికలు త్రివిధవర్ణ । శ్రీలందలుకొత్త నల్లసిలు హరియచటన్.

చ. కడునపరంజిచాయ లాలుకొంగల పొక్కిటితమ్మి కమ్మప
ప్పొడిసుడిగాలిఁ జుట్టుకొనఁబోలుననన్ మొలఁద్రోఁబసిండి ప
చ్చడముదలిర్ప నాజలధిజాపడయూవక బింబలీల యే
ర్పడియెదఁ గౌస్తుభంబమర రంజిలుఁ గంజదళాక్షుఁడయ్యెడన్

గీ. నాభిపద్మాంతరావర్తనద్విరేఫ । మాలికాకృతి నిజభుజామధ్యసీమ
వ్రేలువనమాలికదలిర్పఁ బాలకడలి । నా త్రిలోకీగృహస్థుఁ డొప్పారుశౌరి.

గీ. కైరవాబ్జ సుహృత్తులై కాంతిమహిమ । నలరునీరెండు రెంపుగన్ను లని తెల్పు
కరణిఁ గరముల శంఖచక్రములు దాల్చి । తెల్లురాగిల్లు మున్నీటి యల్లుఁడచట.

గీ. చామనపుమేని మొగులుపై సంజకెంపు । లోఁతుపొక్కిటితమ్మికిలేఁతయెండ
దొరయఁజేయు ప్రశస్త కౌస్తుభగభస్తి । నలరుహరిధాతుమయకజ్జలాద్రివోలె.

క. చుక్కలరాజొక్కఁడకాఁ । డక్కాఁక వెలుంగు హృదయమందుజనించెన్
నిక్కమని తెల్పు క్రియనెదఁ । జక్కన్ గౌస్తుభముఁ దాల్చి శౌరిదలిర్చెన్.

క. డెందంపుమానికంపుం । గెందామర క్రేవఁ దేఁటిక్రియ సిరి బిగిచం
టుందార్పనంటుకస్తురి । చందంబునమచ్చమీఱ శౌరిదలిర్చెన్.

శా. చుట్టుంగైదువజోదు ప్రామినుకుటంచుల్ మెట్టుపెన్ బ్రోడ పొం
బుట్టంబూనిన వన్నెవేల్పు దొర వేల్పుం జెట్టు రాకాసులన్
జట్టల్ చీఱెడిదిట్ట పంటవలఁతిన్ జాబిల్లితోఁబుట్టుఁ జే
పట్టంగల్గినభాగ్యశాలి యటులంబాటిల్ల జేజేగముల్.

క. చేరి భువనత్రయీవాసం । సారి నృశంసారి శౌరి సముదీర్ణకృపా
హారిం దాపసహృదయ వి । హారిన్ గొనియాడిరీక్రియన్ మధువైరిన్.
క. హరయేజితమరుదరయే । తరయేభవవారిధేశ్చ ధన్యజనానాం
సురతరవే స్మర గురవే । స్థిరవేదమయాయ దేవదేవాయనమో.
స్రగ్ధర. శ్రీమన్నేత్రాంచలాయ శ్రితభరణ సమస్సింధుకన్యావరాయ
క్షేమారామాయమాయాకితవదితి భవక్లేశకృత్త్రాభవాయ
శ్యామాయక్ష్మాపతే తేజటిహృదయ గృహస్థ ప్రసీదప్రసీద
స్వామిన్మాంపాహిపాహీశ్వర వరదహరిశార్ఙ్గపాణేకృపాళో.
వ. అని మరియును
క. అనుపమమజేయమాద్యం । బనవద్య మమేయ మవ్యయం బనపాయం
బనవధి నీచరితంబో । వననిధిపర్యంక పొగడ వశమానిన్నున్.
క. ఓడవు సురాసురాదుల । కోడవు భవజలధి గడవ నొండెవ్వఁడు నీ
జోడుజగంబుల మాకున్ । జోడుభవత్కారుణ మనుపఁ జూడుమహాత్మా.
క. విడఁగంటిమి భవబంధము । పొడగంటిమి కోర్కిసఫలముగ నిన్నిటు నీ
కడకంటిమినిమి పాలయం । గడగంటిమి కేఁడు విపదగాధాంబుధికిన్.
ఉ. అర్థుల నీవనేర్తువరయంగఁ ద్రిమూర్తివిలాసవర్తివై
గర్తవుభర్తవుంధలఁపఁగాఁ బరిహర్తవునీవ నీవ చి
న్మూర్తివి నీవపోషణచణుండవు కర్తుమకర్తుమన్యథా
కర్తుముదారశక్తియు జగంబులనీవగదా గదాధరా.
చ. అణునిభమధ్యనీగృహిణి యార్తశరణ్య త్రిలోకమాత వీ
క్షణములు తద్దివాకరనిశాకరమూర్తులు పద్మగర్భ గ
ర్భిణినతనాభి యామర సరిజ్జనయిత్రి భవత్పదాంగుళీ
మణి తగునీకునిట్టి యసమానమహత్త్వము కైటభాంతకా.
గీ. నీ వగణనాకృతివహించు నిర్గుణుండ । వీవజననీ జనకరీతి నిజ్జగంబు
మనుప దుష్టాసురకులంబు మదములడఁప । సగుణధర్మంబుచేకొన్న శార్ఙ్గి నీవ.
గీ. క్రొవ్విడికయ్యంబునకుఁ గాలుద్రవ్వునొక్క । పదితలల రక్కసునిచేతఁ బడనిపాట్లఁ
బడితిమార్తశరణ్య నీప్రాపుగలిగి । యుండఁగా నిట్టికొదవమాకొదవనేల.
ఉ. ఏమని విన్నవింతు మఖిలేశ్వర రావణబాధ బ్రహ్మరు
ద్రామరయక్షరాక్షసుల కద్దనుజేంద్రుఁడ జేయవర్తనం

డై మెఱయఁగ విశిష్టముని యజ్ఞతపోజప నిత్యకృత్య ని
ష్ఠామహనీయధర్మములు సాఁగఁగనీఁడు మహోగ్రకర్ముఁడై.

క. మాయాపదఁబాపుము వా । లాయ మశక్తులము దుర్బలస్యబలంరా
జాయని యనఁజేయుఁ ద్రిజగ । న్నాయకుఁ జక్రధరు నిన్నె నమ్మితిమి హరీ.

క. కింకరత నన్యభజనా । తంకంబులఁబడక నిన్నె తలఁపుదుము నదై
వంకేశవాత్పరంబని । పంకేరుహనాభ దనుజభయ ముడుపఁగదే.

క. జలచరయుగ కిటి నరమృగ । బలిభిద్భృగురామలీలఁ బాటిలిసుర వై
రులఁ జెండాడితివిఁక నాక । విలసద్వేషమునఁ దునుమవేదశకంఠున్.

క. నావుడుఁ గృపతో నాసుమ । నోవర్గముఁ జూచి యిట్లనున్ వెఱవకుఁడీ
దైవతములార త్రిజగ । ద్రావణు రావణుని దాశరథినై త్రుంతున్.

చ. సురవరులార నాప్రతిన చూడుఁడు నేఁడుడుగుండు సాధ్వసం
బరమర లేకవింటి భవదాపదవస్థలు నా శిలీముఖో
త్కరముల కెంతయున్ దనివిగా నతిమాంసలపఙ్క్తికంఠ ని
ష్ఠురతరకంఠనాళ నవరక్తమరందము విందుచేసెదన్.

క. వసుమతిజనించి దశరథ । వసుధాధిపసూతినై యవశ్యమునిప్పు డ
య్యసురహితుఁ బఙ్క్తికంధరు । నసురహితున్ జేయుదున్ భయంపడ నేలా?

క. అని యనునయించి వేల్పుల । ననిచి రమారమణుఁ డప్పుడ యంతర్ధానం
బానరించెఁ బఙ్క్తికంధర । దనుజవధార్థము నృపావతారంబొందన్.

క. సురలు నిజాంశంబుల శ్రీ । ధరునిన్ దశరథసుతావతారోద్యుక్తున్
హరినాద్యనుసరించిరి । ఝరులహరులచేత గిరులు జలధిన్ బోలెన్.

గీ. అంతయాగాంతమునను హోమాగ్నినుండి । దివ్యపూరుషుఁ డొకరుఁ డేతెంచినిలిచి
చారుచరుపూర్ణకనకభాజనముఁ దెచ్చి । సదయుఁడై యిచ్చె నాదశస్యందనునకు.

గీ. శ్రుతులు తలనూచి తెచ్చిన యతులరుచిర । చరుమయామేయ విష్ణుతేజంబు విభుఁడు
జలజరాగైక కరముల సంగ్రహించె । రవిసుధాకరకిరణసారంబువోలె.

గీ. చరువు గైకొని నృపతియచ్చెరువునొంది । యిది మదీయతపఃఫలం బిది యఖర్వ
పూర్వజన్మకృతాగణ్యపుణ్యసార । మౌర నేఁడిట్లు గోచరంబయ్యెననుచు.

క. అలకోసలకేకయతన । యలకిడియెన్ బంచి పాయసాన్నము నీలో
త్పలినీకుముద్వతీక । న్యలకన్నెలకరసుధాంశమందిచ్చు గతిన్.

క. ఇచ్చినఁగని యిరువురుఁబోర । పొచ్చెము లేకపుడు సవతిపోలఁతి సుమిత్రన్
మచ్చికఁ బిలిచి కృపామతి । నిచ్చిరి చెఱిసగముతమకు నిడినందులలోన్.

క. తమతమభాగములు త్రను । తమచారిత్రలు తటిల్లతా నేత్రలు భూ
రమణురమణుల్ భుజించిరి । క్రమమున ధరియించిరలఘు గర్భోదయముల్.

క. వారలలోఁ గౌసల్యా । నారీమణి యఖిలపావన శ్రీమద్గ
ర్భారూఢలక్షణంబులఁ । గారాబముఁ జెందెవిభుఁడు కడురంజిల్లన్.

ఉ. వారిదఖండముల్ తుదలఁబ్రాకెనన్ మొనలందుఁగప్పు చే
కూరఁగ నొప్పరెండుచనుఁగొండలనుండి జనించిపొల్చు శృం
గారరసప్రవాహమనఁగాఁ గనుపట్టిమెఱుంగుబోఁడి నూఁ
గారుదలిర్చు నాభివివరాగతకృష్ణభుజంగమాకృతిన్.

ఉ. బాలకురంగలోచనకుఁ బాటిలుమోహననాభిమండలా
వాలమునన్ జనించి పరువంబున మీఁదికిఁ బ్రాఁకురోమరా
జీలత నుద్భవిల్లి విలసిల్లుకుచస్తబకద్వయంబునన్
వ్రాలినగండుఁదేఁటులనవర్తిలుఁజూచుక మేచకప్రభల్.

క. ప్రతిబింబించెనొగర్భ । స్థితుఁడగు నానీలవర్ణు దేహద్యుతి నా
సతిరోమరాజిరాజిలు । నతులతరశ్లాఘ నీలిమాయతరేఖన్.

క. వేణీభరకుచకుంభ । శ్రోణీభారములఁగాను సుడిపడఁగ గదా
పాణిగరుఁశించిపల్లవ । పాణికి గర్భంబునందుఁ బ్రాపైలిచెన్.

క. హరిమధ్యయనుటవరమం । థరగామినులందువర్ణనామాత్రముగన్
బరమార్థము కౌసల్యాం । బురుహాక్షికి విష్ణుగర్భమునఁ బూనుటచేన్.

క. భూమానిని యాభూవర । భామామణియాశయంబుఁ బ్రాపించెను మృ
త్స్నామయరీతిభవిష్య । జ్ఞానూత్పవిలోకన ప్రసక్తయుఁబోలెన్.

క. తామరసకట్మలాగ్రశ్రీ । లీముఖమేచకములద్యో లికుచకుచాచూ
డామణి చూచుకములతి । శ్యామలకోమలకుమారజని సూచకముల్.

క. నెలమసలమెఱసె నా నృప । కులసతి లేఁగౌనుమిన్న కుచకోక ముఖం
బులు నల్లనయ్యెఁ గ్రుస్మర । నలఁతంబడె మందగతుల నడుగుందమ్ముల్.


గీ. ఉదరగత పద్మనాభ తల్పోరగేంద్ర । జనితఫూత్కృతియలో నాఁగ నినుమడించె
నొడలి యబ్బసత నకనకలాడవఁబొదలు । బెట్టునిట్టూర్పు లాచంద్రబింబముఖికి.

క. నిగడిపొక్కిలి విరినుండి నిర్గమించు । నట్టి షట్పదరేఖ దానగుటఁ జేసి
యారుపేరెన్నికకునెక్కి యతిశయిల్లుఁ । గప్పునునుఁజాయజిగికల్మిఁ గంజముఖికి.

క. మన్నించునుడిగమోపక । యున్నంబతిసతిని దౌహృదోదయ శుభసం
పన్నతవర్తిల్లెను నెడ । మన్నించుటసిద్ధమెందు మానినులందున్.

(సశేషము.)

నీతికథామంజరి.



పిల్లి, గబ్బిలము.

ఇంటనున్న పెంపుడుచిలుకను చంపినందున యజమానుఁడు ఖేదపడి యీసారి కంటఁబడినపక్షమున తన్ను చావఁగొట్టెదనని మహాకోపముతో ప్రతిజ్ఞపట్టుట విని, పిల్లి భయపడి పాఱిపోయి యొకమూలనుదాఁగి దేవుని ధ్యానించి "స్వామీ! ఈసారి నన్నీయాపదనుండి తప్పించినపక్షమున నేనిఁకముం దెప్పుడును నా జీవితకాలములో పక్షులను భక్షింపను." అని మ్రొక్కుకొనెను. యజమానునికోపము శాంతిపడి తనకు మరణశిక్ష తప్పిపోయినతరువాత నొకనాఁడు పిల్లి గదిలో పెట్టెవద్దఁ గూరుచుండి యుండఁగా గబ్బిల మొకటివచ్చి పెట్టెమీఁదవ్రాలెను. అప్పు డాఁకలియొకమూలను వెనుక తాను మ్రొక్కుకొన్న మ్రొక్కుబడి యొకమూలను మనస్సును బాధింపఁగా పిల్లి కొంతసే పేమిచేయుటకును తోఁచక యాలోచించి, తుదకు రక్షణమార్గ మొకటి కనిపెట్టి సందేహ నివారణముచేసికొని, నోటిలో పండ్లున్న హేతువునుబట్టి గబ్బిలము పూర్ణముగా పక్షికానందున దానిని వధించుట దోషముకాదని నిశ్చయించి తత్క్షణమే యెగిరిపట్టుకొని దానిని భక్షణముచేసెను.

గీ. స్వార్థపరతను ధర్మ బాహ్యంపుఁబనులు
చేయఁగాఁదాము జనులు వాఛించునపుడు
ధర్మసూక్ష్మతలంచు వ్యర్థంబులైన
భేదములుపెట్టిచొత్తురు విపథమందు.



బాలుఁడు, భాగ్యదేవత.

ఒకనాఁడు బాలుఁడొకఁడు నూతియంచుపైని బరుండి నిద్రపోవుచుండెను. అదృష్టదేవత వానిని దూరమునుండిచూచి దాపునకువచ్చి యా చిన్నవానిని కొట్టిలేపి "ఓ బాలుఁడా! నీవీ యపాయకరమైన స్థలమునువిడిచి నిరపాయమైన 'మఱియొక చోటికిఁబోయి హాయిగా నిద్రింపుము. ప్రమాదవశమున నీవిప్పుడీనూతిలోఁగూలిన పక్షమున, లోకులు నీతప్పిదమును కనిపెట్టలేక యీ యాపదను నిష్కారణముగా నాకారోపించి నామీఁద లేని నిందమోపుదురు. కాఁబట్టి నాయందనుగ్రహించి శీఘ్రముగా లేచిపొమ్ము." అని వాని నక్కడనుండి పంపివేసెను.

గీ. ప్రజలు తమదోషముననె విపత్తులొంది
నిలుపుదు రదృష్టదేవతతలను దప్పు.
ధరణిఁ దమకీడుమేల్లకుఁ దామెకాని
కాదు భాగ్యదేవతయెందుఁ గారణంబు.

తపస్వి, భల్లూకము.

ఒకానొక తాపసుఁడొక యెలుఁగుబంటి కుపకారముచేయఁగా, ఉపకారస్మృతి కలదయి యాభల్లూకమాతనియొద్ద నివసించి సేవచేయుచుండుటకయి సెలవు వేఁడుకొనెను. ఆతపస్వి దానిప్రార్థన నంగీకరింపఁగా, ఎలుఁగుబంటి ప్రతిదినము నాతని కుపచారముచేయుచు నతఁడున్న గుహలోనే యుండెను. కొంతకాలమీప్రకారముగా నుండఁగా నతఁడొకనాఁటి మధ్యాహ్నమున నెండబడలికచేత తనగుహలో

నిద్రపోవుచున్నప్పు డెలుఁగుబంటి దాపునఁ గూరుచుండి యీఁగలు మొగముమీఁద వాలకుండ తోలుచుండెను. అది యెన్నివిధముల తోలినను పోవక యొకయీఁగ మరలమరలవచ్చి యాతని మొగముమీఁద వాలుచువచ్చెను. "ఈసారి నిన్ను తప్పక చంపెదనుచూడు." అనిపలికి యెలుఁగుగొడ్డు ముక్కుమీఁదవాలియున్న యీఁగమీఁది కోపముచేత నాతని ముక్కుమీఁద తన చేతికోలఁదిని మంచియుద్దేశముతోనే యొక్క చఱపుచఱచెను. ఈఁగ యాచఱపుతో చచ్చెనుగాని గోళ్లు గ్రుచ్చుకొనుటచేత తపస్వియొక్క మొగము గాయపడి యాతనికి మిక్కిలి బాధకలిగించెను.

గీ. చెలులఁగా బుద్ధిహీనులఁ జేర్చుకొన్న
మంచియుద్దేశములతోనె మనకువారు
తెలివిలేమిని నహితంబు సలుపవచ్చుఁ
గాన, మూర్ఖులతో మైత్రి పూనరాదు.



బీదవాఁడు, కొడుకు, గాడిద.

ఒక బీదవాఁడును వాని కొడుకును విక్రయించుటకయి తమగాడిదను సంతకు తోలుకొనిపోవుచుండిరి. ఇట్లు పోవుచుండఁగా దారిలో నూతివద్ద నీళ్ళుతోడుకొనుచున్న కొందఱు స్త్రీలు వారినిజూచి తమలోఁదాము నవ్వుకొని "అక్కలారా! ఇటువంటి బలిసిన గాడిదను వెంటఁబెట్టుకొని తాము దానిమీఁదనెక్కక కాళ్ళీడ్చుకొనుచు క్రిందనడచుచున్న యీ బుద్ధిహీనులవంటివారిని మీరెప్పుడైనఁ జూచినారా?" అని ముక్కుమీఁద వ్రేళ్ళువైచుకొని యాశ్చర్యపడసాఁగిరి. ముసలివాఁ డాయమ్మలక్కలమాటలు విని వెంటనే తన కొడుకును గాడిదమీఁదనెక్కించి తాను దాని ప్రక్కను నడిచిపోవుచుండెను. అటుతరువాతఁ గొందఱు ముసలివాండ్రు వారికెదురు

పడి "ఈకాలములో పెద్దలయెడల నెవ్వరికిని గౌరవములేదు. నడువ సత్తువలేని తన తండ్రిని ముసలివాఁడని చూడక క్రింద నడిపించుచు తానుమాత్రము సుఖముగా గాడిదమీఁదనెక్కి యీ సోమరికుఱ్ఱవాఁ డెట్లునిర్విచారముగాఁ బోవుచున్నాఁడో చూడుఁడు. ఓ బుద్ధిమాలిన బాలుఁడా! పిక్కబలముగల నీవింతటనైనను గాడిద మీఁదినుండి దిగి శోషిల్లుచున్న యీవృద్ధుని గొంతసేపు దానిమీఁదనెక్కనిమ్ము.' అని మందలించిరి. అటుపిమ్మట ముసలివాఁడు తనకొడుకును గాడిదమీఁదినుండి దింపి తాను దానిపై నెక్కిపోవ మొదలుపెట్టెను. ఇంతలోఁ గొందఱు బాలురు వారికెదురు గావచ్చి "ఓ నిర్దయుఁడా! ఈ పసివానిని కాళ్ళకు నెత్తురుదిగునట్లుగా క్రిందనడిపించుచు తుండులాగున నీవు గాడిదమీఁద నెక్కిపోవుటకు నీకెట్లు మనసువచ్చినది?" అని కేకలువేసిరి. అంతట ముసలివాఁడు తనకొడుకునుగూడ తనవెనుకను గాడిద మీఁద నెక్కించుకొని యూరివంకఁ బోవుచుండెను. ఈవిధముగా వారూరిచేరువకుఁ బోవునప్పటికి ఘుఱిమొకగుంపు వారిని గలిసికొని "ఈగాడిద యెవరిది?" అనియడిగిరి. "మాదే' అని వారుచెప్పిరి. "మీఁదేయయినపక్షమున మీరిద్దఱు దీనిమీఁద నెక్కియుండరు. ఈ బక్కగాడిదమీఁద మీరిద్దఱెక్కి మోపించుకొనిపోవుటకంటె మీరిద్ద ఱునుజేరి యీగాడిదను మోచుకొనిపోవుట మాబుద్ధికి యుక్తముగాఁ గనుపట్టుచున్నది." అని వారాతండ్రికొడుకులను పరిహాసముచేసిరి. అందఱిని సంతోషపెట్ట వలెనన్న యాశచేత నా ముసలివాఁడు తోడనే తాను గాడిదమీఁదనుండి దిగి కొడుకును దింపి త్రాళ్ళుతెచ్చి యాగాడిదకాళ్ళంటఁగట్టి నడుమ నొకగడ తగిలించి యిరువురును చెఱియొకకొనను బుజములమీఁదఁ బెట్టుకొని యూరిబయలనున్న వంతెన మీఁదినుండి యా గాడిదను తలక్రిందుగా మోచుకొని పోవుచుండిరి. అప్పుడు జను లావింతనుజూచి యద్భుతపడి చప్పటలు చఱచి యఱవసాగిరి. ఆ కేకలకు బెదరి యా గాడిద కాళ్ళ నిగుడఁదన్ని కట్లుత్రెంచుకొని క్రింది కాలువలోఁబడిచచ్చెను. అదిచూచి యావృద్ధుఁడు తన బుద్ధిహీనతకు పశ్చాత్తాపపడి, స్వబుద్ధిననుసరించి నడువక యెల్లవారిని మెప్పింపవలెనని ప్రయత్నించుటకంటె వెఱ్ఱి వేఱొకటిలేదని తెలిసికొని, గాడిద పోయినందుకు ఖేదపడుచుఁ గొడుకుతోడఁగూడ నింటికి నడిచెను.

గీ. ప్రజల నందఱ సంతోష పఱుపఁగోరి
యెల్లరకు నింపుగ మెలంగ నెంచువాఁడు
పిదప నెవ్వారి సంతోష పెట్టలేక
యన్నిటికిఁ జెడ్డ మతిహీనుఁ డగునుజుమ్ము.



తోడేలు, మేఁకపిల్ల.

కావలికుక్కలు చెట్లక్రింద శయనించియుండఁగా, మేఁకలమంద యొకటి దొడ్డిలో మేయుచుండెను. అందొక మేఁకపిల్ల యాటలసందడిని మందనువిడిచి దూరముగాఁబోయి కంచెవద్ద నిలుచుండెను. అప్పుడొక్క బక్క తోడేలు కుక్కలభయముచేత లోపలికిఁబోవుటకు సాహసింపలేక వెలుపలనుండి తొంగిచూచుచుండెను. దానిని జూచి మేఁకపిల్ల "నీవిక్కడ నేమి వెదకుచున్నావు?" అని యడిగెను. "మఱేమియు లేదు. నాలుగు గఱికపోఁచలు గొనిపోవుటకువచ్చి చూచుచున్నాను. సంతుష్టిగలవానికి స్వచ్ఛందముగా మొలచిన గడ్డిపరకలు నాలుగు నోటవేసికొని యేగుంటనీరయినను పుడిసెడు త్రాగిన కడుపునిండదా? జేనెడు పొట్టకయి యేల యాయాసపడవలెను? నేనిప్పుడు చెప్పినటువంటియల్పాహారముతో తృప్తిపొందియుండెడు మీజాతిని జూడఁగా నా కత్యంత సంతోషము కలుగుచున్నది." అని తోడేలు చెప్పెను. "నీవు మాంసభక్షణము చేయుదువని మా పెద్దలు చెప్పుచుందురే! అది సత్యము కాదా?" అని మేఁకపిల్ల మరలనడిగెను. "మీవారు చెప్పినట్లు పూర్వము నేను మాంసాహారము గొనువాఁడనే కాని యీనడుమ వేదాంతోపదేశముపొంది యుదరపోషణమునకయి హింసాకర్మము చేయుట పాపమనిరోసి జలపర్ణమాత్రభక్షణముచేత దేహయాత్ర చేయుచు నాకుఁ గలిగిన దానిలో నింత నీవంటి యతిథ్యభ్యాగతులకుఁ బెట్టుచు సంతుష్టుఁడనయి వనవాసమున కాలముగడపుచున్నాను. నీవొక్కసారి యీవలికివచ్చి నావలన నతిథిసత్కారమును బొంది మరలఁబొమ్ము. నీవంటివాని కుక్షిలో నాచేతిదొక్క తృణముపడిన పక్షమున నేను కృతార్థుఁడనగుదును." అని తోడేలు దాని నాతిథ్యమునకుఁ బిలిచెను.

లోకానుభవము లేకపోవుటచే మేఁకపిల్ల దాని మాయమాటలునమ్మి మోసపోయి యీవలికివచ్చి యా మాయవేదాంతిచేత భక్షింపఁబడియెను.

గీ. పూని లోకానుభవశూన్యులైనవారి
మోసమొనరించి తమపొట్టపోసికొనఁగ
వెదకుచుందురు వంచకుల్ వృకములట్లు;
కావున మనీషు లవ్వారిఁ గదియరాదు.

నౌకాధికారి, యాత్రికుఁడు.

ఒకఁడు సముద్రయాత్రచేయుచుండఁగా నోడ కొంతదూరము పోయినతరువాత నడిసముద్రములో గొప్ప గాలివానపట్టెను. అప్పుడు తరంగములు పర్వతోపమానములుగా లేచి సముద్రము నల్లకల్లోలముచేయఁగా మహావాయుపథమందలి గాలిపటము వలె నావయల్లలనాడుచుండుటచూచి యెల్లవారును ప్రాణములమీఁది యాశవదలుకొని యోడపగులునని నిశ్చయించుకొనియుండిరి. అయినను దామాసమయమునందు భయపడక నౌకాధికారియు నావికులును మహోత్సాహముతోఁ బనిచేయుచుండిరి. ఇట్లు కొంతసేపు జరగినపిమ్మట నీశ్వరానుగ్రహమువలన గాలి చల్లారఁగా నెల్లవారికిని మరల ప్రాణములమీఁదియాశ కలుగ నారంభించెను. గాలి శాంతిపొందినతరువాత నోడలోనున్న యాత్రికుఁడు మెల్లగా నౌకాధికారియొద్దకుపోయి “అయ్యా! మీ తండ్రిగారేమిపనిలోనుండిరి?” అని యడిగెను. ఈ యోడకధికారిగా నుండెనని యతఁ డుత్తరముచెప్పెను. ఆయన యెక్కడ మృతినొందిరని మరల యాత్రికుఁ డడిగెను. మాతండ్రిమాత్రమే కాక మా తాతకూడ సముద్రముమీఁదనే కొలువుచేసి యోడమీఁదనే మృతినొందిరని యతఁడుచెప్పెను. “మీతండ్రి తాతలకు ప్రాణోపద్రవము తెచ్చిన యీసముద్రముమీఁద వాసముచేయుటకు మీకు భయమగుచుండలేదా?” అని యాత్రికుఁ డడిగెను. “నాకణుమాత్రమును భయములేదు. మీతండ్రిమాత్రము చావలేదా? అతఁ డెక్కడ మృతినొందినాఁడు?” అని యా యోడయధికారి యాత్రికునకు ప్రశ్నవేసెను. “అతఁడు మాయింట పాన్పుమీఁద సుఖముగా ప్రాణములు విడిచినాఁడు.” అని యాత్రికుఁ డుత్తరమిచ్చెను. “మీతండ్రి పాన్పుమీఁదపోయినప్పుడు పాన్పుమీఁద పవ్వళించుటకు నీవు భయపడుచున్నావా? సముద్రముమీఁద వాసముచేసినను భూమిమీఁద వాసముచేసినను పుట్టినవాఁడెల్ల నవశ్యముగా గిట్టవలసినదే. ఈశ్వర ప్రసాదమున్నయెడల నెక్కడనున్నను భయములేదు.” అని యా నౌకాధికారి చెప్పెను.


గీ. అవనియందున్న సాగరమందునున్న
జనుల సమముగా రక్షించు సర్వభర్త.
ఎచటనున్నను భయమించుకేనిపడక
యెల్లరు స్వధర్మమును నిర్వహింపవలయు.



మద్దిచెట్టు, ముండ్లపొదలు.

తిన్నగాఁ బైకెదిగియున్న మద్దిచెట్టొకటి తన చుట్టుపట్లనున్న పొదలను నిక్కిచూచి గర్వముతో "ఓ చిఱుపొదలారా! నేనీయడవిలోఁగల వృక్షములన్నిటిలోను చక్కనిదాననయి యెట్టి మహోన్నతస్థితి నొందియున్నానో చూచితిరా? నా కొమ్మలాకాశమంటి యేజంతువునకును ముట్టరాకున్నవి. నేనిట్టి శ్లాఘ్యపదవి ననుభవించుచుండఁగా, మీరు భూమినుండి నిలువెడెత్తయినను తలయెత్తుకొని లేవలేక దురవస్థపడుచున్నారు. ఈప్రాంతములఁ దిరుగు గొఱ్ఱెలును మేఁకలును మీయాకులనుమేసి మిమ్ముఁ దలయెత్తనీకున్నవి. మీ దురవస్థను జూడఁగా నాకు పరితాపము కలుగుచున్నది" అని పరిహాసము చేయఁజొచ్చెను. దాని గర్వోక్తులు విని యొకముండ్లపొద "ఓవృక్షమా! మాస్థితి నీకు నేఁడు పరిహాసాస్పదముగా కనఁబడుచున్నది. రేపు బోయవాఁడు గొడ్డలి చేతఁబూనివచ్చి కట్టెలకయి నీమొదలు నఱకనారంభించినప్పుడు మన యిరువురిలో నెవ్వరిస్థితి కెవ్వరు పరితాపపడవలయునో నీవే తెలిసికొందువు. వేగిరపడక రెండు దినము లోపికపెట్టుము." అని ప్రత్యుత్తరముచెప్పి దానికి గర్వభంగము కలిగించెను.

గీ. కొలఁదివారలకునుబోలె గొప్పవారి
కాపదలువచ్చుఁజుమ్ము కాలాంతరమున.
కావునను లోకమునఁదామె ఘనులమనుచుఁ
బరుల దుస్స్థితిఁగని తూలఁబలుకరాదు.



గాడిద, తోడేలు.

గాడిదయొకటి యొక పొలములో మేయుచు తన్నుఁబట్టుకోవలెనని తోడేలొకటి చేరువను తనవంక వచ్చుచుండుటచూచి తప్పించుకొనుట కొకయుపాయమాలోచించి కాలెత్తిత్తివేయుచు వెంటనే తాను కుంటిదయినట్టు నటింపసాగెను. అంతట తోడేలు దాపునకువచ్చి యది యిఁక పాఱిపోలేదనితలఁచి యేలకుంటుచున్నావని కుశలప్రశ్నము చేసెను. తానొక కంచెదాఁటిపోవుచున్నప్పుడు కాలిలో నొక మోడు విఱిగెననిచెప్పి, తన్ను భక్షించునప్పుడు గొంతులో గ్రుచ్చుకొని బాధపెట్టకుండుటకయి యామోడును ముందుగా నూడఁదీయవలసినదని యాగాడిద తోడేలును వేఁడుకొనెను. తన క్షేమము నిమిత్తమనిచెప్పిన యాపనికి తోడేలొప్పుకొని దానికాలెత్తిచూపుమనిచూచి తలవంచి మోడెక్కడ గ్రుచ్చుకొన్నదో శోధించుచుండఁగా, గాడిద వెనుకటికాళ్ళతో మూతి పండ్లూడునట్లుగా దాని నొక్కతన్నుతన్ని క్రిందఁబడవైచి పరుగెత్తెను. తోడేలాదెబ్బతో సొమ్మసిల్లి వెనుకకొఱగి మరలలేచి కూరుచుండి నోటినుండి నెత్తురుకాఱ బాధపడుచు "ఇఁకముందెప్పుడును జోలిమాలిన పనులకు పోకుండునట్లుగా నాకీగాడిద మంచిబుద్ధిచెప్పినది. నాతండ్రి నాకొక్క జంతుమారణవిద్యను మాత్రమే నేర్పినప్పుడు నాకు తెలియని వ్రణవైద్యములో నేనేల ప్రవేశింప వలెను?" అని తలపోయుచుండెను.

గీ. తనకుఁ గర్తవ్యమైనట్టి పనినె తాను
జూచుకొనక యాధిక్యంబుఁ జూపఁగోరి
జోలిమాలిన పనులకుఁ జొచ్చెనేని,
నరుఁడు లాభంబుగోల్పోయి నష్టమొందు.

కం. వీరేశలింగము.

తెనాలి రామకృష్ణుఁడు. (౮-పుట శేషము.)

ఈ రామకృష్ణకవికి మొట్టమొదట రాజాస్థానమునందుఁ బ్రవేశము కలుగకపోయినను రాజపురుషుల నాశ్రయించి వారిమీఁద పద్యములుచెప్పి వారిమూలమున కడపట రాజానుగ్రహము సంపాదించుకొనెనఁట! అట్లయ్యు నితఁడు సాధుస్వభావము కలవాఁడు కానందునను, పరులను వంచించుటయందును పరిహసించుటయందును ఆసక్తి కలవాఁడయినందునను, ఏవోకొంటెపనులుచేయుచువచ్చి పలుమాఱు రాజులయాగ్రహమునకు పాత్రుఁడగుచు వచ్చెనఁట! ఇందుఁ గొంత సత్యముండకపోదు. అట్లుకాని యెడల నితఁడు తన గ్రంథమును పేరుగల రాజులకెవ్వరికి నంకితముచేయక యొక వ్రాయసగాని కంకితముచేయుట తటస్థించియుండదు. మహమ్మదీయుల దాడిచేత పేరుగల హిందూరాజ్యములు నశింపఁగా ధనసంపన్నుఁడుగాని రామకృష్ణకవి [illegible]

[illegible]రూని కరణమున కంకితముచేసెనను జేసియుండవచ్చును [illegible]

డనుగ్రహించి చచ్చినవానిని మరల బ్రతికించి పంపెనని రాజునకు నమ్మకము పుట్టునట్లుగాఁ జెప్పి నమ్మించి రాజువలన నూఱుతప్పులు క్షమించునట్లు వరము పొందెనఁట.

ఇంకొకసారి రామకృష్ణుఁడు తాతాచార్యులను మోసముచేసి తన్నుమూఁపుమీఁద నెక్కించుకొని రాజమందిరము చేరువనుండి మోచుకొనిపోవున ట్లొడఁబఱిచెననియు, ఆచార్యులవా రాతనిని మోచుకొని రాజవీథిలో నడుచుచుండఁగా రాజు మేడమీఁది నుండి చూచి కోపించి పయివానిని తన్ని యీడ్చుకొనిరండని తనభటుల కాజ్ఞ యిచ్చెననియు, రామకృష్ణుఁ డా మాటలువిని చివాలున తాను క్రింది కుఱికి గురువర్యుల పాదములమీఁదఁబడి తానుజేసిన భాగవతాపచారమును క్షమింప వేఁడుకొని పాప పరిహారార్థముగా నాతనిని తన వీఁపుమీఁద నెక్కించుకొని మోచెదనని చెప్పి యొప్పించి తాతాచార్యులను భుజములపయి నెక్కించుకొని నడుచుచుండఁగా రాజభటులువచ్చి పయినున్న గురునే రాజసన్నిధి కీడ్చుకొనిపోయిరనియు, అంతమీఁద రాజునకు మఱింత యాగ్రహమువచ్చి గురుద్రోహియయిన యా ఖలుని వెంటనే శిరశ్ఛేదము చేయుఁడని భటులకాజ్ఞ యొసఁగెననియు, రాజభటులకతఁడు లంచమిచ్చి తన్ను విడిచిపెట్టి యొకమేఁకనుజంపి దాని నెత్తురు గొనిపోయి రాజునకుఁ జూపునట్లు వారి నొడఁబఱిచెననియు, రాజు కోపముతీఱి బ్రహ్మహత్య చేయించినందునకుఁ బశ్చాత్తాపపడుచున్న కాలములోఁ దాను బ్రహ్మరాక్షసుఁడయినట్లు వేషము వేసి రాజును జడిపించి తరువాత నిజమును జెప్పి రాజుచే మన్నింపఁబడి బహుమానముల నందెననియు, మఱియొక కథగలదు.

ఇట్లే యితఁ డనేక కవులను విద్వాంసులనుగూడ నాక్షేపించినట్లు పెక్కు కథలుగలవు. అవి యెంతవఱకు సత్యములో చెప్పఁజాలము. అయినను వానిలోఁ గొన్నిసత్యములు కావనియు నితఁడీవలి వారిచేఁ గల్పింపఁబడినవనియు మనము సులభముగా నూహింపవచ్చును. తాను రచియించిన పాండురంగ మాహాత్మ్యకృతికి నాయకుఁడగు వేదాద్రియొక్క గురువైన కందాళ అప్పలాచార్యులవారు సభకు వచ్చి నప్పుడు వ్యాకరణశాస్త్రమునందలి యాయన పాండిత్య ప్రకర్షమును శ్లాఘించుచు నొక శిష్యుఁడు

శ్లో॥ "అపశబ్ద భయం నాస్తి । అప్పలాచార్య సన్నిధౌ"

అనిచెప్పఁగా రామకృష్ణుఁడు

"అనాచార భయం నాస్తి । శిష్యస్మాత్రస్యసన్నిధౌ"

అని శ్లోకపూర్తి చేసి పరిహాసించెనని చెప్పుదురు. దీనిని తెలియఁగించినచో శిష్యుఁడు చేసిన శ్లోకముయొక్క పూర్వార్థము

గీ. "అప్పలాచార్య సన్నిధియందు (కీస । మంతయున) నపశబ్ద భయంబులేదు"

అనియు, దానినిపూరించిన రామకృష్ణునియొక్క యుత్తరార్థము

"నిలిచి మూత్రవిసర్జన సలుపువాని । వద్ద (గూడ) న నాచార భయములేదు."

అనియు, నగును. శబ్దశాస్త్ర పాండిత్యమునుబట్టి యెట్టి యపశబ్దమునైన సుశబ్దమునుగా సాధింపఁగల సామర్థ్యముగల తన గురువువద్ద నెవ్వరును నపశబ్దమునకు భయపడవలసిన యక్కఱ లేదని యర్థమువచ్చునట్లు శిష్యుఁడు శ్లాఘించినప్పుడు నిలుచుండి మూత్రము విడుచువానివద్ద ననాచారభయ మెట్లక్కఱ లేదో యట్లే శుంఠయైన యీ యాచార్యునివద్ద నపశబ్దభయమక్కఱ లేదని విపరీతార్థము వచ్చునట్లు శ్లోకము పూరించి యాక్షేపించి వైష్ణవభక్తాగ్రేసరుఁడైన రామకృష్ణుఁడు భాగవతాపచారము చేయునని నమ్మఁదగియుండలేదు.

"కలనాఁటిధనము లక్కఱగలనాఁటికి" అను పెద్దనపద్యముపై రామకృష్ణకవి యాక్షేపణచేసెనన్న కథకల్పితమని యిదివఱకే యల్లసాని పెద్దనచరిత్రమునందుఁ జెప్పియున్నాముగదా? ఆప్రకారముగానే రామకృష్ణకవి ముక్కు తిమ్మనార్యునియెడఁ గూడ నొక యపరాధముచేసెననియు, తిమ్మన యలిగి పండ్లూడఁదన్నఁగా మఱునాఁడు రామకృష్ణకవి దుప్పికొమ్ముతో నూడినపల్లమర్చుకొని కృష్ణరాయలసభకువచ్చి కూరుచున్నప్పుడు రామభూషణకవి యదియెఱిఁగి

ఉ. ఆరవి వీరభద్రునిపదాహతి డుల్లినబోసి నోటికిన్
నేరఁడు, రామకృష్ణకవి నేరిచెఁబో మన ముక్కుతిమ్మరాట్
క్రూరపదాహతిం బడిన కొక్కిరిపంటికి దుప్పికొమ్ము ప
ల్గారచియింప; నౌర! రవిగాననిచోఁ గవిగాంచునేకదా.

అని యతని నవమానపఱిచెననియు, చెప్పెడి కథకూడ రామకృష్ణకవి ముక్కు తిమ్మన కాలములోనుండినవాఁడు కాకపోవుటచేత నిటీవలి బుద్ధిమంతులచేఁ గల్పింపఁబడినదనియే నిశ్చయింపవలసియున్నది. ఇతఁడు రామరాజభూషణునితో సమకాలికుఁడే యయినను, రామరాజభూషణుని వసుచరిత్రములోని "శ్రీభూపుత్రి" యను పద్యముమీఁద రామకృష్ణుఁడు చేసెనన్న యాక్షేపణము పండితులు చేయఁదగినది కానందున దానిని సహితము సత్యమని నమ్ముటకాధారము కనఁబడదు. ఇతఁడు రామరాజభూషణుని కవిత్వము నాక్షేపించుచు

క. చీపర పాపర తీఁగలఁ । జేఁపల బుట్టల్లినట్లు చెప్పెడు నీయీ
కాపుకవిత్వపు మాటలు । బాపన కవివరుని చెవికిఁ బ్రమదంబిడునే?

అని చెప్పెనఁట. ఇది నిజముగా రామకృష్ణకవియే చెప్పినదయినయెడల నీర్ష్యచేతనే చెప్పినదనవచ్చును. ఒకానొక కవి రాయల యాస్థానమునకు వచ్చినప్పుడు

క. తువ్వఁటబాబా, తలపై
పువ్వఁట జాబిల్లి, వల్వబూదఁట, చేదే
బువ్వఁట, చూడఁగనుహాలి
క్కవ్వఁట, యరయంగనట్టి హరునకు జేజే.

అనుపద్యమును జెప్పి తాటాకుమీఁద వ్రాయుమని యిందలి 'తువ్వ' 'హాళుక్కి' అను పదములను వికారనుగాఁజదివి రామకృష్ణుఁడాకవిని పరాభవించి పంపెనని చెప్పుదురు. ఈకథ కేవల పామరజనైకాదరణీయము. అప్పకవీయమునం దుదాహరింపఁబడిన రామకృష్ణకవియొక్క చాటుపద్యముల రెంటిలోను

క. బసవనకుఁ బుట్టినప్పుడె
పసరముగోవిందరాజు పసరంబైనన్,
గసవేటికిఁ దినఁ డనఁగాఁ
గసవుందిను శత్రులాజిఁ గదిసినవేళన్.

అను పద్యమువలన నతఁడు పరులను దూషించు స్వభావముకలవాఁడయినట్టు కనఁబడుచున్నది

క. చిన్నన్న ద్విపద కెరఁగును
బన్నుగఁ బెదతిరుమలయ్య పదమున కెరఁగున్
మిన్నంది మొలసె నరసిం
గన్నకవిత్వంబు పద్య గద్యశ్రేణిన్.

అను పద్యమువలన నతఁ డితరులకవిత్వమందలి గుణములనుగ్రహించి శ్లాఘించు గుణగ్రహణపారీణుఁడనియు స్పష్టపడుచున్నది.

తెనాలి రామకృష్ణుని యింద ధరోపాఖ్యానములోనిదని

మ. ఒకనాఁ డిందుధరుండుఁ బార్వతియు లీలోద్యానకేళీరతి
న్నికటానేక వనప్రదేశముల దైతేయేంద్ర కన్యాప్సరో
నికురుంబంబులు పారిజాతకుసుమానీకంబు పైఁ జల్ల ద
ర్పక బాణంబులకెల్ల నెల్లయగు సౌభాగ్యంబు శోభిల్లఁగన్.

అనెడి యీపద్యము రంగరాట్ఛందమునం దుదాహరింపఁబడియున్నది. అప్పకవి యీపద్యమునే యాదిపురాణములోనిదని యుదాహరించియున్నాఁడు. ఆదిపురాణమును, ఇందు ధరోపాఖ్యానమును వేఱువేఱుగ్రంథములో, ఒక్కగ్రంథమునకె రెండును

వేఱువేఱు పేరులతో, మా కాగ్రంథములు లభింపక పోవుటచేత మేమిప్పుడు చెప్పఁజాలము. ఈకవియొక్క పాండురంగ మాహాత్మ్యములోని కొన్ని పద్యముల నుదాహరించి యీతనిచరిత్రము నింతటితో ముగించుచున్నాము:—

మ. బొమలెక్కించిన విల్లువంచు నునుఁజూపుల్చంచలాచంచలా
క్రమరేఖన్నిగిడింప శాతశరశిఖౌఘంబుల్ మెయిన్నించు నె
య్యమునన్బల్కఁగ నల్కమీఱిచటులజ్యాఘోషముం జేయు న
య్యమప్రాపొంది రతీశ్వరుండు హరుబిట్టోడింప నుట్టాడుచున్.— ఆ. ౧.

చ. హరిహయదేశికాధుఁడగు నమ్మహిదైవత మూళియందు బం
గరువునకున్ మృగీమద సుగంధము సంధిలుభాతి నంబుజో
దర చరణారవింద సతతస్మృతిలోలుపమైన బుద్ధియున్
బరిణతిగాంచె సంపదలపై మతియుం జనియించు సంపదల్.— ఆ. ౨.

శా. ప్రారంభించినవేద పాఠమునకుం బ్రత్యూహమౌనంచునో
యేరాత్మన్నుఁడ నన్నుఁ జూడఁజనదే వెన్నాళ్ళనోయుండి చ
క్షూరాజీవయుగంబువాచె నినుఁగన్గో నన్కి మీబావయున్
నీరాకన్మదిఁ గోరుఁ జంద్రుఁ బొడువున్ నీరాకరంబుంబలెన్. — ఆ ౩

మ. వలనా యేటికి నాశ్రయించి మనఁగాహారమున్ నీరమున్
దలవెట్టే పచరింపనేటికి సమిద్ధానంబు దానంబు న
చ్చలమా యేటికి నెత్తిఁ గట్టుకొనఁగా సన్యాసము న్యాసమున్
గలిఁదేఁజాలు మదీయభక్తిరుచి భక్తశ్రేణి కశ్రాంతమున్.— ఆ. ౪.

సీ. నిలువున నాలిపించె విలువంగడము నెల్ల శరములయాయంబుఁ బారయుటుడిపెఁ
దగశబ్దమాత్రపాత్రము చేసె గుణలత ప్రాఁకునఁగట్టించె నాలబలముఁ
గంచుకివశము గావించె సేనానాథుఁ గట్టించె సహచరుఁ గటికియెంచఁ
బ్రతిపక్షభావ సంగతుఁజేసె హితుఁజూచె వరకేతనముకీర్తి భరము పలిపె
ధర్మనిర్మలబుద్ధి సుశర్మఁ గదిసి
గెలువఁగాలేక చని కోపగించిమదనుఁ
డుసురక తనవారలతనికి నోడుమనిరె?
పతికిఁగీడౌట బంట్లపాపంబుగాదె?

చరిగొండధర్మన్న.

ఈకవి నియోగిబ్రాహ్మణుఁడు; ఆపస్తంబసూత్రుఁడు; కౌండిన్యగోత్రుఁడు; తిమ్మయపుత్రుఁడు. ఇతఁడు చిత్రభారతమనెడి యెనిమిదాశ్వాసముల గ్రంథమును జేసి దాని నిమ్మలపల్లి పెద్దనామాత్యున కంకితముచేసెను. చిత్రభారతమునందు కవి తన్నుఁ గూర్చి యిట్లు చెప్పుకొన్నాఁడు—

సీ. కౌండిన్యగోత్ర దుగ్ధసముద్రచంద్రు నాపస్తంబసూత్ర శోభనగరిష్ఠు
సర్వవిద్యాభిజ్ఞుఁ జరిగొండ తిమ్మనామాత్యాగ్రణికి మాదనకుసుగూర్మి.
నందనునతిశాంతు నారాయణధ్యాన తత్వజ్ఞుశ్రీరంగ ధామసదృశ
భట్టు పరాశర ప్రభురంగ గురుపాద నీరేజబంభరు నిర్మలాత్మ,
ధర్మనాహ్వయు సత్కవితా ధురీణు
దాంతు శతలేఖినీసురత్రాణబిరుద
కలితు నను పేర్కొని బిలిపించి కరుణమీఱఁ
దేనియలు గుల్కునట్లని యానతిచ్చె.

మ. శతలేఖిన్యవధాన పద్యరచనా సంధాసురత్రాణ చి
హ్నితనామా చరిగొండధర్మసుకవీ నీవాగ్విలాసంబులా
శితికంఠోజ్జ్వల జూటకోటరకుటీ శీతాంశురేఖా సుధా
న్వితగంగా కనకాబ్జ నిర్ఝరరసావిర్భూత మాధుర్యముల్.

గీ. కావున విచిత్రగతి నలంకారసరణి
మీఱ రసములు చిప్పిల మెప్పులొసఁగఁ
దనుఁగు గావింపు నాపేర ననఘసుకవి
ధీరులు దందఁ గాఁ జిత్రభారతంబు.

పై పద్యములనుబట్టి కవి వైష్ణవభక్తుఁడనియు, శతలేఖినీ సురత్రాణబిరుదముగలవాఁడై శతలేఖిన్యవధానపద్యరచనయందు సమర్థుఁడనియు, తెలియవచ్చుచున్నది. కృతిపతి యైన పెద్దనమంత్రి మాదన కుమారుఁడు; నియోగిబ్రాహ్మణుఁడు; కాశ్యపగోత్రుఁడు. అతఁడు మానభూనాథుని మంత్రియైనట్టు క్రిందిపద్యములలోఁ జెప్పఁబడియున్నది—

సీ. అనువత్సరంబు బ్రాహ్మణులకు గోసహస్రములిచ్చు నృగనరేశ్వరునిగీతి
కంధులవెనయుపాకాల చెర్వాదిగాఁదగు చెఱువులునిల్పు సగరుకరణి
దివ్యత్రపతాపుఁడై దిగ్విజయంబుగావించు మాంధాతృ భూవిభునిలీల
దేవభూదేవతార్థిశ్రేణి కగ్రహారములిచ్చు భార్గవ రాముపగిది

నిందుశేఖర పాదారవిందయుగళ
భావనాపరుఁడంగనా పంచబాణుఁ
డతులశౌర్యాబ్ధి భూత హిమాచలుండు
మానభూనాథ పుత్త్రాబ్జ భానుఁడతఁడు.

శా. ఆరాజేంద్రశిఖా వతంసనిజ బాహాయుక్తవిశ్వంభరా
ధౌరేయుండు విరోధి మంత్రముఖముద్రాదక్షుఁ డుద్యద్దయా
పారీణుండు పటీరతారకసుధాపాణింధమ శ్రీయశో
హారుండిమ్మల పల్లినాదవిభు పెద్దామాత్యుఁ డుల్లాసియై.

ఈ మాన భూనాథుఁడెవ్వరో గ్రంథమువలన స్పష్టపడదు గాని తొమ్మిదవ యాశ్వాసాదియందలి యీ క్రింది కృతి పతి సంబోధనపద్యమువలన నతఁడు శ్రీరంగరాయని రాజ్యకాలములోని యొక మండలేశ్వరుఁడని యూహింపఁదగియున్నది—

క. శ్రీరంగరాజ సేవా। పారంగత హృదయ! కమలభవ వంశపయః
పారావార సుధాకర!। మారసమానావతార! మాదయపెద్దా!

మొదటి శ్రీరంగరాజు విజయనగర సంస్థానమును ౧౫౭౨వ సంవత్సరము మొదలుకొని ౧౫౮౫వ సంవత్సరమువఱకును పాలించెను. రెండవ శ్రీరంగరాజు ౧౬౧౪వ సంవత్సరమునకు తరువాత రాజ్యమునకువచ్చెను. ఈకవి యీ యిరువురు రాజులలో నొకరి కాలమునందుండినందున, పదునాఱవ శతాబ్దముయొక్క యంతమునందో పదునేడవ శతాబ్దముయొక్క యాదియందో యుండి యుండుటకు సందేహము లేదు. ఇదిగాక కవియొక్క కాలమును నిర్ణయించుటకు గ్రంథమునందే యింకొక యాధారము కనఁబడుచున్నది. కవి కృతినాయకుని వంశమును వర్ణించుచు కందాళ అప్పలాచార్యులు కృతిపతియొక్క తండ్రికిని పెదతండ్రికిని గురువై నట్లీక్రింది పద్యములలోఁ జెప్పియున్నాఁడు—

శా. వందారువ్రజదోష మేఘపవనున్ వారాశిగంభీరు నా
నందాత్మున్ హరిపాదభక్తు నిఖిలామ్నాయజ్ఞు విశ్వంభరా
మందారక్షితి జాతమున్ నిగమసన్మార్గ ప్రతిష్ఠాపరున్
గందాళప్పగురున్ వివేకనిధిలోకఖ్యాతు వర్ణించుచున్.

క. ఆదేశిక పదకమలము। లాదరమున హృదయవీథి ననవరతంబున్
మోదమున నిలిపి శ్రీలల। నాధవుని గొలుతురు నారనయుమాదనయున్.

ఈపద్యములనుబట్టి యీ చిత్రభారత కృతిపతియు పాండురంగమాహాత్మ్య కృతిపతియు
నులోనివాఁడయి నట్లేక గురుశిష్యత్వమువలనఁ దేటపడుచున్నందున, ఈధర్మకవి

యించుమించుగా తెనాలి రామకృష్ణుని కాలపువాఁడే. కందాళ అప్పలాచార్యులుగారు చిత్రభారతకృతిపతి తండ్రికి గురువైనందున, ధర్మకవి రామకృష్ణకవికిఁ గొన్ని సంవత్సరములు తరువాతనుండిన నుండవచ్చును. చిత్రభారతకవిత్వ మనర్గళమయిన ధారకలదయి సలక్షణముగానున్నది. ఈకవియొక్క చరిత్రమునుగూర్చి యిప్పుడు చెప్పినదానికంటె నధికమేమియుఁ దెలియరానందున, చిత్రభారతమునుండి కొన్నిపద్యముల నుదాహరించుటతోనే తృప్తిఁబొందవలసియున్నది.

చ. అని మిహనాథుఁ డమ్మునితపోనలకీలల నబ్ధి యింకినన్
దనకు విపక్షుఁడై యచటఁ దాఁగిన యాహిమవన్నగాత్మజున్
గినిసి విపక్షుఁ జేయ గమకించి ప్రచేతసు నింటనర్గళం
బనిచెడు విల్లనంగ నపరాశ సురేశ్వరచాపమొప్పెడున్.— ఆ. ౧.

సీ. ప్రవహించుశృంగార రసపూర మమ్మునిమేనికి జలకంబుగా నొనర్చి
తళతళత్కాంతిచేఁ దనరెడుదరహాస చంద్రికావితతి వస్త్రముగ నొసఁగి
మవ్వంపుఁదేనియల్ చివ్వనవిడువాక్యములు ప్రసూనములుగాఁ బూజచేసి
చొక్కంపునిడువాలుఁ జూపుమెఱుంగులుపొసఁగు నీరాజనంబులుగఁ జేసి
యమృతరసములు చిప్పిలు నధరబింబ
మదననైవేద్యమునుగ నియ్యఁగఁదలంచి
యడుగుఁ దమ్ములకెరఁగి నెయ్యంబుతోడ
రంభ యిట్లను సంభ్రమారంభ యగుచు.— ఆ. ౩.

ఉ. హారముభారమై మణిగణాకర బంధురసౌధరంగ సం
చారము దూరమై తనువుసంగతి నొప్పెడు చందనాది శృం
గారము క్రూరమై చెలియకైవడి నెమ్మియొనర్చినట్టి రా
కీరము వైరమై నిగిడెఁ గేసరి మధ్యకు నొక్కపెట్టునన్.— ఆ. ౪.

శా. ఏమో మీ హరిశూరుఁడంట నిజమా నే యాజరాసంధుఁడు
ద్దామప్రక్రియఁ జుట్టుకొన్నఁ బురమున్ దర్పంబుడించెన్ సమి
త్సీమం దాయవనుండు క్రోల గుహఁ జొచ్చెం జూడఁగా నిన్నఁ గా
దా ముంజేతుల కంకణంబులకు నద్దం బేల యక్రూరకా.— ఆ. ౬.

మ. హరితో నీధరణీవరాగ్రణిసైనై యామోదనక్రీడకున్
బురికొంటి న్వడి నేఁడు మేనులు తృణంబుల్గా విచారించి వీ
రరసోద్రిక్తమనస్కులై మెఱయువారల్నిల్వఁ డాత్మన్ శరీ
రరతిం జెందిన భూవరుల్ చనుఁడు పుత్రభ్రాతృ సంయుక్తులై.— ఆ. ౭.

80 (సశేషము) కం. వీరేశలింగము.

భాస్కరవిలాసము.

ప్రథమాశ్వాసము.

ఎన్నాళ్ళనుండియో నాజీవనచరిత్రమును వ్రాయఁ దలంచుచుంటిని గాని నా యభ్యాసప్రకారము తక్కినపనులవలెనే యిదియును రేపుచేసి జాగుచేయుచు, ఇప్పటివఱకును ఆరంభింపనయితిని. నాజీవితకాలములోని మంచియుద్దేశములన్నియు రేపు రేపని తుదినిమిషమువఱకును పనులను నిలిపియుంచెడి నానిర్భాగ్యపు టలవాటు చేతనే చెడిపోయినవి. నాయందిది యొక్కటియే లోపమని నాచిన్నతనమున నాతండ్రి గారనుచుండెను. నేనును ఆమాటనమ్ముచు ఆస్వల్పలోపమును క్రమక్రమముగా దిద్దికోవచ్చునని తలంచుచు వచ్చితిని. ఇప్పటికిని ఆతలంపు తలంపుగానే యున్నది గాని కార్యముగా మాఱలేదు. ఇఁక నది అట్లుమాఱి నేను బాగుపడుదునన్న ఆశయు లేదు. ఇఁక నేనుచేయఁగలదంతయు నిష్కపటమయిన అనుతాపముపొందుటతప్ప మఱేదియులేదు.

నాతండ్రిగారు రాయవరము మునసబుకోర్టులో ప్రసిద్ధులయిన ప్లీడరుగారు. ఒకనాఁటి ప్రాతఃకాలమున ఆయన తిక్కనచెప్పిన నిర్వచనోత్తర రామాయణమందలి

“ సారకవితాభిరాము గుంటూరి విభుని
“ మంత్రిభాస్కరు మత్పితామహునిఁ దలఁచి”

యన్నకడపాదములను జదువుచుండఁగా నాజన్మవార్తను వినెను. అప్పుడాయన “ నాపిల్లనికి ఈమహాపురుషుని పేరుపెట్టెదను. ఆయనవలె వీఁడు కవితానైపుణ్యమును మంత్రిపదమునుగూడ పొందఁగలఁడన్నంత యాశ నాకులేదుగాని ఆరెండిటిలో నొకదానినయినను పొందఁగాఁ జూచెడిభాగ్యము నాకబ్బునేమో” యని తలపోసికొనెను.

నా తండ్రిగారి కోరికప్రకారము నాకు భాస్కరరాయఁడని పేరుపెట్టిరి. చిన్నప్పటి నాబుద్ధిచాతుర్యమును ధారణాశక్తియు తర్వాత నేనుప్రసిద్ధుఁడను శ్రీమంతుఁడను అయ్యెద నన్న నాతండ్రిగారి యాశలను దృఢపర్చెను. నిజముగా నాయీడు వారికంటె నాయందా సుగుణము లెక్కువగా లేకయేయుండునుగాని పుత్త్రవాత్సల్యము నాతండ్రిగారికి నాప్రజ్ఞలు లోకాతీతములుగాకున్న మానెఁగాని అసామాన్యములయినవని తోఁపించెను. ఇంతటి బుద్ధికౌశలము గలవానికి గొప్పవిద్య చెప్పింపకుండుటయే పాపమనిచెప్పి నాతండ్రిగారు తనస్థితికిఁదగని వ్యయముకూడఁజేసి నా చదువునకు మిక్కిలి మంచిసాధనముల నేర్పఱిచెను. దీనికితోడు, గొప్పవాఁడనయ్యెద నన్నతలఁపు చిన్నతనముననే నన్ను ప్రేరేపించుటవలన నాశ్రద్ధ నాగురువులకు కొంత

కాలమువఱకును తృప్తికరముగా నేయుండెను. కాని నాబుద్ధిసూక్ష్మతయే తఱుచుగా నావిద్యాభివృద్ధికి ప్రతిబంధమగుచుండెను. పాఠములు నాకు సులువుగా వచ్చుచుం చుటవలన నేనవిచ్చినప్పుడు కొంకనిమిషములో కొంతనిమిషము జాగుచేయుచుంటిని. ఇట్లు గర్వమువలనఁబుట్టిన దీర్ఘసూత్రత తుదకవమానముగా పరిణమించెను.

మాయూరనున్న చిన్నపాఠశాలలో చెప్పెడి చదువంతయు నేను నేర్చినపిమ్మట నాతండ్రిగారు ప్రత్యేకముగా నాకొక్కనికిని ఇంగ్లీషు నేర్పుటకు నెలకు పదునయిదు రూపాయలిచ్చి యొకరిని తెనుఁగు వ్యాకరణమును ఛందస్సును నేర్పుటకు నెలకు. అయిదురూపాయలిచ్చి మఱియొకరిని సంస్కృతము నేర్పుటకును అట్లేయింకొకరిని ఇట్లుముగ్గురు గురువుల నేర్పఱిచెను.

ఇట్లుపదేండ్ల కుఱ్ఱవానికి చదువుచెప్పుటకై నాతండ్రిగారు ముగ్గురు గురువుల నేర్పఱిచి ఆ వ్యయమంతయు భరించుటకు ముద్దులకొడుకు నతిశీఘ్రముగా విద్వాంసునిఁ జేయవలయునన్న వేగిరపాటుచేత తన ధనమును లక్ష్యపెట్టకుండుటయే కారణముగాదు. ఇప్పటివలెనె నాచిన్ననాఁడును ఇంగ్లీషున ఎంతమాత్రపు ప్రవేశము గలవారును తెనుఁగున పాండిత్యము సంపాదించుట యటుండఁగా తెనుఁగునందు కొంచెమయినను శ్రద్ధచేయుటకాని తుదకు తెనుఁగు చక్కఁగా నెఱిఁగినట్లు నటిం చుటగాని అవమానకరమని తలంచుచుండిరి. ఇందువలన నాతండ్రిగారు విశ్వప్రయత్నము చేసినను ఒకరే తెనుఁగును ఇంగ్లీషునుకూడ నేర్పఁగలసామర్థ్యముగలవారు దొరక లేదు. అప్పుడును సంస్కృతపండితులు "ఎల్లభాషలకునుదల్లి" యయిన (?) గీర్వాణ మంతటిమహావిద్యను నేర్చినతాము తెనుఁగు ప్రత్యేకముగాఁ జదువవలయునా యని యనాదరము చేయుచుండుటవలన సంస్కృతాంధ్రములు రెండును ఒక్కరే నేర్పఁ గలవారును దొరకలేదు.

నాకీప్రత్యేకగురువుగారు నేర్పఁగలిగిన యింగ్లీషంతయు ఒకసంవత్సరములో ముగిసెను. నన్నంత చిన్నతనమున దూరమునవిడిచియుండుట కొప్పక నాతల్లి యెంత అడ్డుపెట్టినను మానక నా తండ్రి గారప్పుడు నన్ను చదువునకై విజయనగరమునకుఁ బంపెను. నేను సెలవులలో ఇంటికివచ్చినప్పుడెల్లను నాగురువులునా యశ్రద్ధను గుఱించి నాతండ్రిగారికి జాబులువ్రాయుచుండిరి. కాని ఆయన నన్ను కోపపడినట్లు నటించు చుండెడివారేకాని ఆయన చిఱునవ్వులవలనను ఆయన ప్రక్కనున్న యేస్నేహితుని తోనో నా తెలివిని మిక్కిలి పొగుడుచుండుటవలనను ఆకోపము నిరర్థకమే కాక అనర్థకము నగుచువచ్చెను. 'మాబాసిగాఁడు వట్టిసోమరిపోతు. ఏపనియుతుదినిమిషము వఱకును ముట్టఁడు. కాని ఆయొక్క నిమిషములో వాఁడు చేసినంతపని యెవరుచేయఁ

గలరు? లోకములో బుద్ధిసూక్ష్మతగలవారి పాటందఱిది ఇంతే.' అనినాతండ్రిగారి యిట్టిమాటలవలన నాకుదీర్ఘసూత్రత మానుకోవలయునన్న బుద్ధిపుట్టలేదు, సరిగదా, దానియందు మఱింతపట్టుదలకలిగి యుండవలయునన్న నిశ్చయము కలిగినది. ఇట్లు గొప్పదవ్వి పెంపఁబడిన దుర్గుణాంకురము వృద్ధికాఁగా తర్వాతదానిని నాబుద్ధి సూక్ష్మతయు నాగురువులశిక్షానైపుణ్యమును గలిసియు ఛేదింపఁజాలవయ్యెను.

వేయేల? తుదకొకనాఁడు కేవలము నా యీదురభ్యాసమువలననే నేనొక మంచిలాభమును పోఁగొట్టుకొనువఱకును నాకీయలవాటు చెడ్డదనియు మానుకోఁదగినదనియుఁ దోఁచలేదు. మాపాఠశాలయందు తెనుఁగుపద్యములు చక్కఁగారచించిన విద్యార్థికి ఒకబహుమానమిచ్చుటకును ఆసంవత్సరమున పారితోషికప్రదానసమయమున తామే యగ్రాసనాసీనులగుటకును శ్రీ మహారాజులుంగారు పూనుకొనుటయే కాక అప్పుడు బహుమానమును పొందినవారికి ప్రత్యేకముగా తాము దర్శనమిచ్చెదమనియు సెలవిచ్చిరి. నన్నుకీర్తికామత పురికొల్పఁగా ఎంతోకష్టపడి పద్యమును మిక్కిలి హృద్యముగా రచియించితిని. కాని వానిని తేఁటగా వ్రాసిపంపుటకు నాయలవాటు చొప్పున నాలుగుగడియలు జాలముచేసితిని. ఇంతలో నియతకాలము మించినందున, బుద్ధిపుట్టినప్పుడు కవిత్వము నేనెంతచక్కఁగాఁ జెప్పఁగలనో నామిత్రులకుఁ జూపుటకుఁదప్ప నాపద్యములు మఱియెందుకును బనికిరావయ్యెను.

నేనిట్లు మహారాజులంగారి ప్రత్యేకదర్శనలాభమును కేవలము నాదీర్ఘసూత్రత వలన పోఁగొట్టుకొన్న వృత్తాంతమును మాతండ్రిగారు విన్నప్పుడు ఆయనకు కలిగిన యాశాభంగమును కోపమును చెప్పనలవిగాదు. తాము నాజాలముచేసెడి యలవాటును చిన్నప్పుడే నివారింపనందులకు తమమీఁదనే మిక్కిలి విసుగుకొనిరి. అయినను ఇఁక మీఱనీయక నాదుర్గుణమును వెంటనేమాన్ప నిశ్చయంచుకొని, అందులకయి ఆయన భర్తృహరి మొదలగు గ్రంథములనుండి కాలమహిమను తెలియఁజేయు పద్యములను కొన్నింటిని ఎత్తివ్రాసియిచ్చి అవివల్లింపుమని నాకాజ్ఞాపించి, అవినాకు వచ్చువఱకును నాకు చిఱుతిండికయి యొకదమ్మిడియయినను ఈయమని చెప్పెను. డబ్బీయరన్నభయము వలన నసుకుకొనుచు విసుగుకొనును నేనవియన్నియు వల్లించితిని. ఇప్పటికిని అవి. కొన్నితలఁపునకు వచ్చుచున్నవి.

"కాలము పోవుటగానరాదు" —భర్తృహరి.

వలనుగ విద్యనేర్చి ప్రతివాదులగెల్చుటలేదు...ని

ష్ఫలమయి జవ్వనంబరిగెఁ బాడుగృహంబునదీపమున్నవలెఁ॥—భర్తృహరి.

"వినయవిశేషహృద్యలగు విద్యలనేర్చుటలేదు...గొ

బ్బన సమయంబుగాకులకుఁ బోలెగతించె...॥
ఆయువునూఱువత్సరములందు సగంబునశించెనిద్రచే।
నా యరలో సగంబుగతమయ్యెను బాల్యజరాప్రసక్తిచే।"—భర్తృహరి.
"ఎల్లిచేసెదననక మేలిపుడుచేయు॥—భారతము.

ఇవన్నియును, నాతండ్రిగారు కోరకున్నను నేను నేర్చుకొన్న
"జాలముసేయుటవల్లఫలమా"

అన్న ముక్కయును గూడినను నన్నావగింజంతయినను బాగుపఱుపలేదనిచెప్పుకొనుటకు సిగ్గగుచున్నది. అయినను ఈముక్కలవలన నాకొకప్పుడు సంవత్సరమునకు ఆఱువందలరూపాయల లాభము దొరకఁ బోయెను. నాకిష్టముకాకున్నను భర్తృహరిలోనివన్నిపద్యములుబలవంతముగా నేనుచదువవలసి వచ్చుటవలన భర్తృహరిమీదనాకు కోపము పుట్టి నేనాగ్రంథమును కఠినముగా విమర్శించి భర్తృహరియందువట్టివాఁగాడంబరమేకాని కవితాసార మంతగాలేదనియు చముడప్ప శతకముఁజెప్పినవానికంటె భర్తృహరియం దాధిక్యము కనఁబడదనియు సాధించి యొకగ్రంథము వ్రాసితిని. స్థాపిత ప్రఖ్యాతిగల గ్రంథకర్తల కవిత్వమునఁ దప్పులుపట్టువారికిఁ గొంతకాలము వఱకును తమకుఁదగని గౌరవలాభము తఱచుగా కలుగుచుండును. నేనువ్రాసిన గ్రంథము స్వపక్షులును ప్రతిపక్షులునుగూడ పెక్కండ్రుచదువుటవలన మిక్కిలిప్రసిద్ధమయినది. ఇదిచూడఁగా నాచిన్నతనమున నాతండ్రిగారనుచువచ్చినట్లు నేను అసాధారణ ధీసంపన్నుఁడగుటకే పుట్టితినని నాకును తోఁచనారంభించెను. ఇంతలో నా పుస్తకము, మేధావులయిన పడుచువారికాశ్రయుఁడనని విఱ్ఱవీఁగుచుండిన యొకరాజకీయోద్యోగిచేతఁ బడెను. అది చదివి ఆయన నాయందు మిక్కిలి ఆదరముకలవాఁడయ్యెను. అంతటినుండియు ఆయన నేనువెళ్ళినప్పుడెల్లను నాకు నిరభ్యంతరముగా దర్శనమిచ్చుచుండుటయేకాక ఆయనే తఱచుగా నన్నుఁబిలువనంపుచు నాతో గడియలకొలఁది కవితాశైలులు మొదలగు విషయములను గుఱించి ఆదరముతో ముచ్చటించుచుండెను. ఆసమయమున శ్రీమహారాజులంగారి కాస్థానకవియొకఁడు కావలసియుండుటవలనను, అన్నివిషయములయందును మహారాజులంగారు నాకాశ్రయుఁడయిన రాజకీయోద్యోగిమాటను తప్పక చెల్లించుచుండుటవలనను, ఆ యాస్థానకవిపదము నాకేయియ్యఁబడునని జనులు నిశ్చయించుకొనిరి. నాకును నాతండ్రిగారికిని గూడ ఈయాశయే కలిగెను. నేను గొప్పకవీశ్వరుఁడ నయ్యెదనన్నది నా నామకరణసమయమునందే నాతండ్రిగారికి కలిగినయాశలలో నొకటిగనుక ఇప్పుడాయాశ నెఱవేఱవచ్చెనని ఆయనసంతోషమగ్నమానసుఁడయ్యెను.

84 (సశేషము) బులుసు-పాపయ్యశాస్త్రి.

పండితరాజశతకము. (౮ పుట శేషము.)

ఉ. కాటుకనీటిబుగ్గ జతగాంచెదు నాత్మశిరంబు, నుక్కుతో।
దీటగు కాకిముక్కును మదింబరికించుచుఁ గోకిలంబు ఛీ।
పాటితచిత్తయై నిలువఁ, బాఱఁ, జలింపఁగఁ, గన్నుమూయ, డ।
గ్గాటునవిచ్చఁ, జావ, మెయిఁ బ్రాణముదాలుపఁ జాలదక్కటా॥ ॥౮౮॥

తే॥గీ॥ నారికేళఫల, కఠినాకార, నీవు। నీరు నీతల పగులించువారికబ్బు;।
నూరి, యంతటిపనికినే నేర; రాజ। కీరబాలుఁడనన నుపకారి వవుదె?॥౮౯॥

క. వలఁతులు తుంగాత్ముల కో। ర్కులుదీర్పం దుంగతరులు; క్షుద్రులుగా; రెం।
డలయుడుకడఁచు ధరాధరములకును ధారాధరములు; పోనిడవేళల్॥౯౦॥

ఆ॥వె॥ ఇంచుపల్లవముల, నెలదేంట్లనుసరింప। పూలఁబూలుచు మావిమోకవిడిచి,।
పికమ, లోనఁజేఁను, వెలిబలుగాకులు। గమ్ము వేఁపమూఁగ గావు కేల॥౯౧॥

శా. అయ్యయ్యా, దయనీటనింపుము మదాస్యాంబుద్ధః యొక్కండవే।
యియ్యన్నెరుతు; లోకరక్షణమె నీకిచ్చైన కార్యంబు; నే।
నెయ్యేళుత్మదిఁగోరకిల్విడిచి నిన్నేరక్షకున్నమ్మి కొం।
చియ్యాకాశముఁజేరి నానెయుఁగవే హీనున్నిశుంజాతకున్॥ ॥౯౨॥

క. తనియం బలుకుచు గూఁటం। దనరెడునను శుకముఁజూచి, తద్దయుఱిమెదో।
రిః నిను బెనుఁబండ్లఁజీరెదు। శునకముపై మగతనంబుఁ జూపవు పిల్లీ'॥౯౩॥

తే॥గీ॥ కుక్క, యెంగిలిపుల్లెలగుట్ట నీదు। పోరుకోరికదీర్పు నీవారితోడ;।
తోరలయిండులమన్ననఁబోరయుకరిపుఁ।జూచియేడ్వకు లేదేమిచూఫలంబు.౯౪

మ. అలిచిత్రమ్మునఁ దమ్మిఁగన్గొని మహాహర్షంబునన్వన్నె రూ।
పుల కేమేమొకొ మెచ్చికొంచుఁ బయిఁబైఁ బోవంగ నీపువ్వన।
న్వలపే లే; దిటఁ దేనె లే; దిటమృదుత్వం బేమియున్లేదు పె।
క్కులుమూఁఖుల్సెరలాడి, వాంఛితల, సిగ్గుంబేర్మిఁ బోయెన్వలిన్॥ ॥౯౫॥

మ. మొదలన్నీడల నాపయింబువుల నాపోవంబొనర్పుప్రసా।
ప్పదతంబొల్పు ఫలంబుల న్బిదప; నీస్ఫారంపుఁ జెట్టుంచుఁ జే।
రుదురాయాసులు పాన్థ; లెవ్వఁడెఱుఁగుం గ్రూరాహముం దొఱ్ఱఁగ్రొ।
త్తది హాలాహలము న్వెలార్చుచును రౌద్రంబుండు నంచక్కటా॥ ॥౯౬॥

కం. ఏవీడున నేవాడను। గావరులు భుజంగులుంటఁ గాలుగదలుప।
న్గావలను గామిచేనకు। లావనమే శ్రేయమని మదాశయముసఖీ॥ ౯౭॥

క. గొనములచే నున్నతిఁగను। జనుఁడున్నతపీఠ ముఖ్యసంపాదనముం।
బొనరుచుటఁగాదు, మేడకుఁ। గొననున్నను గాకిపక్షి కోట్యధిపతియే॥ ౯౮॥

చ. భువిననుపారెఁ; గానసము పొందెను బచ్చలరంగు పచ్చికః।
న్భవనధరా? నదీజలము పొల్చెను బెన్నుదుల; న్నభమ్ము నీ।
యవయవరాజి మేమర; మిటంతయు నీయుదయమ్మునన్నభః।
మ్మవు నిదె కీడుగోఁదురుల యార్పను గోకిలమూకభావమున్॥ ॥౯౯॥

క. వెలి, సబహుకంటకము, లోపల భూయశ్ఛిద్రయుతము; పద్మపుఁగాఁడం।
గల నిష్కళంక సుగుణాత్ముల వెటుభంగస్వభావములు కాకుండున్॥౧౦౦॥

మహాస్రగ్ధర. కరుణారత్నాకరా శంకరభసిత సితాకార శైలేంద్రకన్యా।
వరదేవాధార సర్పాభరణ మృగకరా భక్తమందారగంగా।
ధరసూర్యేంద్వగ్నినేత్రా ధరణి జలబృహద్భానువాయ్వంబరాహ।
స్కర నక్షత్రేశయజ్వాష్ట తనురుచిరవాసవ్య పత్యేష్టసారా॥

క. అలపయిఁడిగట్టువిలు, కల్కుల పయిదలి మగఁడుములికి, పుడమియరద, మా।
దలపయినెల, చిలువలు సా। మ్ములుపయ్యరజియ్యమాలపొలుచు తెలిదొరా॥

గద్య. ఇది శ్రీమత్కాశీనమూర్తి వ్యాసేశ్వర కృపాపాత్రాశ్వలాయనసూత్రాత్రేయస
గోత్రవేంకటమనీషిప్రపౌత్రస శేముషీవికాస వ్యాసపండితపౌత్ర సనామకన్యా
పరిణేత్రాకుండివేంకటాంతర్వాణిపుత్రసీతారామాగ్రజవ్యాసమూర్తిశాస్త్ర్యాంధ్రీ
కృతశ్రీజగన్నాథ పండితరాజ విరచిత భామినీవిలాస ప్రాస్తావిక విలాసదృశ్య
మానాసమాన పద్యసమాన తురీయశతకము సంపూర్ణము.

(సశేషము) ఆకుండి వ్యాసమూర్తిశాస్త్రి.

మందసారాజుగారికుటుంబము.

హిందూదేశమందలి ప్రాచీన కుటుంబములలో మిగులఁబ్రసిద్ధిఁగాంచి నేటివరకును ఘనతవహించి చెన్నపురిరాజధానిలోచేరిన గంజాము మండలమందలి మందసా కుటుంబమునుబోలిన కుటుంబము లనేకములుగానరావు. విదేశస్థుల పరిపాలనచే మన దేశమునకు కష్టములెన్నిసంభవించినవో మందసాకుటుంబముగూడ నన్నియిక్కట్టులకు లోనై హిందువుల వర్తమానపుస్థితివలెనే యున్నత పదవినంది యిప్పుడు ప్రాచీనైశ్వర్యాదివిభవముల ననుభవించుచున్నది.

మందసా కుటుంబమువారి ప్రాచీనస్థానము పంజాబు దేశమందలి పేషావరు పట్టణము. వారికూటస్థుడు వామనసింగు అను క్షత్రియుడు. ఆయన తపస్సుకొరకు 1195 వ సంవత్సరమునందు మహేంద్రగిరికిబోయి అచ్చో గోకర్ణేశ్వరుని (మహాదేవుని) గూర్చి తపంబాచరించి కొంతకాలము దినములగడిపెను. అనంతరమొకనాటి రాత్రి మహాదేవు డాయనకు స్వప్నములో బ్రత్యక్షమయి ఆలయమునకు దక్షిణముగానున్న యొక్క పెద్దరాతిని దొర్లించుట కాజ్ఞనొసగి, ఆస్థలమునుండి బయలువెడలు నదీజలమువలన తడపబడు దేశమునంతను పరిపాలనజేయుమని సెలవిచ్చి అంతర్హితుడాయెను. మరునాడు ప్రాతఃకాలమున వామనసింగుగారు ప్రకారమొనర్చినతోడనే చిన్న నదియొకటి వెలువడి వర్తమానమునందు మందసా జమీయని వాడబడు ప్రదేశములగుండ వంకరగా బారజొచ్చెను. కాని ఆరాతిని గదల్చుటలో వామనసింగుగారి చేతి బంగరు టుంగరము ప్రవాహములోనూడి కొట్టుకుపోయినందున తత్ప్రవాహమునకు సువర్ణమధ్యయను నామమిడి ఆయేటియొడ్డున ప్రీతమంజిషా లేక మందసా అను పేరిట నొకకోటగట్టి, తాను బయిటదీసిన ప్రవాహములు పారుదేశమును పరిపాలించుచు, తనతాలూకాలోననేకారామతటాక ప్రతిష్ఠలచేయించి సుఖంబుగ రాజ్యముచేసెను. ఈయన సంతతివారు ఆన 1860 వ సంవత్సరమువరకుఁ బరిపాలించుచు వచ్చిరి. ఈకుటుంబములోనొకరుచేసిన యపరిమితదాతృత్వమును పట్టి ఇతరదేశపురాజులును, ప్రజలును 'రాజమణిదేవ్'' అనుబిరుదాంకము నాయనకొసగి విశేషముగా గౌరవించిరి. అదిమొదలు తద్వంశీకులందరును ఏతద్బిరుదాంకమును వంశపరంపరా వహించుచున్నారు. ఆన 1860 సంవత్సరము జనవరి 22 వ తేదిని వామనశింగుగారికి నలువదియేడవ పురుషులగు శ్రీ జగన్నాథ రాజమణిదేవుగారు తండ్రిగారి యనంతరము సింహాసనాసీనులైరి. వారిపూర్వీకులందరికంటెను వీరిపరిపాలనదేశమునకును ప్రజలకును గూడమిగుల క్షేమదాయకమైయుండెను. తమతాలూకాలో విశేషముగా చెరువులు

నూతులు త్రవ్వించుటయేకాక సువర్ణముఖ్యానదీజలములనుపయోగపర్చుటకై యనేకకాలువలనుగూడ త్రొవ్వించెను. ఆయన దాతృత్వసంపదగూడ మిగుల శ్లాఘనీయమైనది. మందసా పట్టణమునందు విశేషముగా గృహములగట్టించి, తమజమీలో వ్యాపారము జేయువర్తకుల నివాసముకొరకు కుచితముగా నిచ్చివేసిరి. పట్టణము మిగుల సుందరమైనది. తనతాలూకాలో బలుచోట్ల పాఠశాలలనుస్థాపించి 'ప్రిన్స్ ఆఫ్ వేల్సు గారి హిందూస్థాన సందర్శనసూచనార్థమై బరంపురము శాస్త్రపాఠశాలలో సంస్కృత విద్యార్థి వేతనముకొరకు దొరతనమువారికి రెండువేల రూప్యములనొసగి, దానికి 'ప్రిన్స్ ఆఫ్ వేల్సు మందసా సంస్కృత విద్యార్థివేతన' మని వాడుటకుగోరిరి. దొరతనమువారియెడల వీరికిగల కృతజ్ఞతాసూచితార్థమై ఏతచ్ఛాస్త్ర పాఠశాలలో నేఁటేట విద్యార్థులకు బహుమతులకొరకేబదిరూప్యముల నిచ్చుచున్నారు. శ్రీరాజావారు మందసాలో నొక మధ్యతరగతి పాఠశాలను స్థాపించిరి. అందులో హూణ, ఆంధ్ర, ఉరియా భాషలు నేర్పబడును. విద్యార్థులకుగావలసిన పుస్తకములుగూడ నిప్పించుచున్నారు. కాశీనుండి రామేశ్వరమునకుఁబోవు మార్గమందు హరిపురమువద్ద మిగుల నుపయుక్తమగు సత్రము నొకదానిని కట్టించి వారిదాతృత్వసంపదను వెల్లడిచేసిరి. మందసాయందుగూడ నొకధర్మశాలనేర్పరచి వైష్ణవులు, బ్రాహ్మణులు, మహమ్మదీయులు, శ్వేతముఖులు మొదలగు సమస్తజాతులవారికి నొకటి రెండు దినములు బసయిచ్చి భోజనవసతిజేయుటకు తగినయేర్పాటులను చేయించియున్నారు. తాలూకాలో బలుచోట్ల మఠములనుగూడ స్థాపించియున్నారు, మహేంద్రగిరిపై నొక బంగాళాను కట్టించి గంజాముమండలములోని శ్వేతముఖులకందరకు వేసవికాలమందచ్చట నివసించుటకు దగిన యేర్పాటులను చేయించి వారికి సమస్తమైన సదుపాయములను చేయించుచున్నారు. శ్రీరాజావారి దాతృత్వమహిమ, సుగుణసంపద, దేశక్షేమాభిలాష, ప్రజానురాగము మొదలగు గుణాతిశయములనుబట్టి వారికి 1877 సంవత్సరము జనవరినెల 10వ తేదిని బరంపురములో జరిగిన రాజకీయ మహాసభయందు (Imperial Durbar) ప్రథమయోగ్యతాపత్రికనొసగి గౌరవించిరి. ఇంతియకాక ఘనతకెక్కిన శ్రీవిక్టోరియా మహారాజ్ఞీ చక్రవర్తినీగారికి వీరియందుగల గౌరవసూచితార్థమై శ్రీరాజాగారికి సి. ఐ. ఇ పట్టము నొసగిరి. అందుల బిరుదాంకములను అప్పటి మండలాధికారియగు జి, డి. లెమన్ దొరవారు మందసాలో శ్రీరాజాగారికి నొసగి, శ్రీరాజాగారికోట లోపల వేయబడిన పందిరిలో మిగులవైభవమైన సభచేయించిరి. గంజాం, పూరి, కటకం, బాలసారు మొదలగుమండలములనుండి అచ్చటి జమీన్దారులు వారివారిప్రతినిధులనంపి శ్రీరాజాగారిని మిగులగౌరవించిరి.

88 (సశేషము) ఆ. సుందరరామయ్య.

వివేకవిజయము.

మొదటి ప్రకరణము.

ఈవసంతకాలమునందు నేఁడు ప్రాతఃకాలము మిగుల రమణీయముగనున్నది. ప్రభాతవాయువులు మందమందముగా వీచుచు, అప్పుడే మేల్కనుచున్న ప్రాణికోట్ల కానందము నిచ్చుచున్నవి. ఈలేఁదెమ్మెరల మృదుస్పర్శమువలన నప్పుడే విడుచుచున్న పుష్పములు సువాసనలిచ్చుచున్నవి. భృంగము లీ సువాసనలచే నుత్సహింపఁబడి, ఆనంద పరవశత్వముచే ఝుమ్మ్మన నాదములుచేయుచు పుష్పములపై పరుగులిడుచున్నవి. ఈ తేఁటిఝుంకారములచే నుదయము సమీపించినదని ప్రబోధింపఁబడినవో యనునట్లు కీరములు శ్రావ్యనాదములను జేయుచు జొన్నకంకులను వెదకికొనుచు నెగురుచున్నవి. కోకిలరమ్యమైన యొక మామిడిచెట్టుపైఁ గూరుచుండి యితరపక్షులను మధురస్వరమునందు తనతో 'పంతమునకు రండని పిలుచుచున్నదా యనునట్లు మృదుకూజితము చేయుచున్నది. అప్పుడు రాజమహేంద్రవరమున గోదావరిగట్టుమీఁదినుండి దక్షిణముఖముగా జేమతోఁటవైపున కొక యౌవనపురుషుఁడు పోవుచుండెను. రమ్యమైన యీసృష్టి శృంగారములను జూచుచు నాతఁడు జేమతోఁటవద్దకు వచ్చునప్పటికి కీరనాదము లధికమయ్యెను. సృష్టియంతయు నిట్లానందభరితమై చిత్తప్రహర్షకమైయున్నను, ఆతఁడుమాత్రము మనస్సున నేదియో దీర్ఘవిచారమున్నట్లు దీనవదనుఁడై యీతోఁటవద్ద గోదావరిగట్టునఁ గూరుచుండి యేదియో యాలోచించుచుండెను.

ఆతనివయస్సిరువది సంవత్సరములుగాని, అంతకంటె నొకసంవత్సర మధికముగాఁగాని యుండును. ముఖమును, ఆకారమును చూచువారికి హృదయాకర్షకములుగ నుండును. ఇప్పుడాతని శరీరముపైని కట్టుకొన్న తెల్లమామిడంచుల పంచెయు, తొడుగుకొన్న తెల్లని యంగీయును, దక్షిణహస్తమునకు పురోభాగమున వ్రేలాడుచున్న యొక కొంగును వామహస్తమునకు వెనుక వ్రేలాడుచున్న రెండవకొంగును గల యొక యుత్తరీయమును తక్క, వేరు వస్త్రములులేవు. అయిన నాతని వేషము చూచువారి కాతని రూపమునకుఁదగియున్నట్లు తోఁచకపోదు. ఆతని చేతనున్న భారతమాతని కప్పుడప్పుడు తెనుఁగుగ్రంథములను జదువు నభ్యాసమున్నదని తెలియఁజేయుచున్నది. ఆకాలపు విద్యార్థిసంఘములో నాగరికతా మాన్యుల మనుకొనువారివలె నితఁడు ముచ్చెల నుపయోగించుటకు మాఱుగా సాధారణపు చెప్పులజోడునుమాత్రమే దొడిగికొన్నందున, ఇతఁడు శ్రోత్రియ కుటుంబములోనివాఁడని చూచువారి కూహ

కలుగకపోదు. ముఖలక్షణములు సహిత మా యూహను బలపఱుచుచునేయున్నవి. మొగముగుండ్రముగాను, అందముగాను నుండును. నూతనముగావచ్చుచున్న నూనూగు మీసములపసయు, నిమ్నోన్నతముగాక మల్లెమొగ్గలనుతిరస్కరించుచున్న పల్వరుసయు, చంద్రశేఖరశాస్త్రి వదనసౌందర్యమునకు మఱింత యందమిచ్చుచున్నవి. ఇంద్రనీల కాంతులను బోలుకాంతుల నీనుచున్న యాతని విశాలనేత్రములును, వదనలక్ష్మియు, ఆతఁడు చూచినవస్తువులకు వన్నెవెట్టుచు, ఆతని యకళంక సత్ప్రవర్తనమును, దృఢ మనోనిశ్చయమును, అహార్యధైర్యమును, అసమసౌజన్యమును చాటుచున్నవి. ఆతఁడింక నెదగఁదగినకాలమున్నను, ఇప్పటికే యాతని విగ్రహము పొడుగుగానున్నది. వర్ణము చామనచాయగానున్నను, ముఖలావణ్యము దర్శనీయముగానే యున్నదనుటకు సందేహములేదు. బంగారుతీఁగెలతోఁ జుట్టఁబడిన రుద్రాక్షమాల యొక్కటి దక్క నాతని శరీరమున కితరాలంకారములు లేవు.

చంద్రశేఖరశాస్త్రి విజయవాడకు సభాపతులగు వ్యాఘ్రావధానులుగారి ఏకపుత్రుఁడు. అందుచే నీతఁడు గారాబముతోఁ బెంపఁబడి పదవయేటనే జగన్నాథ శాస్త్రిగారి నాలుగవకొమార్తెను వివాహము చేయఁబడెను. పిమ్మట మేనమామకు కొమార్తె పుట్టినప్పటినుండియు, కోడలిపయి నసూయచూపుచు తొందరపడిచేసిన యాతని వివాహమునుగూర్చి భర్తతో నప్పుడప్పుడు కయ్యములాడు తల్లిమీఁద, చంద్రశేఖరశాస్త్రికి తాత్కాలికముగా మనసులో పట్టరాని యాగ్రహము వచ్చుచు వచ్చినను, తల్లిదండ్రులయెడల భక్తిగలవాఁడయి వారిని గౌరవించుటకు బాల్యము నుండియు నభ్యాసపడిన హేతువుచేతను విద్యాగంధములేనివారి మూర్ఖవాక్యములకుఁ గోపగించుకొనుట వివేకునకు లక్షణముగాదని యెఱిఁగినవాఁడగుటచేతను మొత్తము మీఁద నాతఁడు వారి యాజ్ఞానుసారముగానే నడచుకొనుచువచ్చెను. కాని యిటీవల భార్యపోయినప్పటినుండియు, మూఁడుసంవత్సరములైనదాఁటని యీడుగల తన తమ్మునికొమార్తెను వివాహముచేసికొమ్మని నిర్బంధపెట్టుచున్న తల్లిమీఁదను పిల్ల యెంత పిన్నవయస్సులోనున్నను రూపగుణము లెట్టివైనను వరదక్షిణ యధికముగా నియ్యఁగలవారిసంబంధమునే కొడుకునకు చెయ్యవలెనని యోచించుచున్న తండ్రిమీఁదను కూడ నాతనికి భక్తితగ్గఁజొచ్చెను. పత్నీవియోగము సంభవించిన విచారదినములలోనే భర్తకుండు దుఃఖము నించుకైన పాటింపక ద్వితీయ వివాహమునకు కన్యల నిచ్చెదమని వచ్చెడు మనలోని దురాచారము చొప్పున, వ్యాఘ్రావధానులుగారి కోడలు పోయిన వార్త విజయవాడ చుట్టుపట్టులఁ దెలియఁగా శ్రాద్ధదినములలోపలనే యట్టి రాయబారములు రాఁజొచ్చెను. తండ్రియైన వ్యాఘ్రావధానులుగారు ప్రతిష్ఠగల శ్రోత్రియు

లగుటచేతను, ఆ ప్రాంతములనున్న వైదికబృందమున కంతకు నాంగ్లేయ విద్యాభ్యాసముచేత పట్టపరీక్షవంటి గొప్పపరీక్షకుఁ జదువుచున్నవాఁ డీతఁడొక్కఁడే యగుటచేతను, అపరకర్మలు ముగియులోపలనే యతనికి వరదక్షిణలతో పిల్లనిచ్చెదమని వచ్చినవారిసంఖ్య హెచ్చయ్యెను. చంద్రశేఖరశాస్త్రికి మాత్రము, యోగ్యురాలైన భార్యపోవుటచేతనే కాక, కోడలుపోయినదన్న విచారములేక తల్లిదండ్రు లుత్సాహముతోఁ జేయుచున్న వివాహప్రయత్నములచేతఁగూడ విచారమధికముకాఁగా, వచ్చిన సంబంధముల యోగ్యతా యోగ్యతలనుగూర్చి తనతో ముచ్చటింపవచ్చిన బంధుజనులపై కోపపడి యతఁడు ప్రత్యుత్తరమియ్యక యూరకుండుచువచ్చెను. భార్యావియోగమునకు విచారపడక మయిలదినములు గడవకమునుపే ద్వితీయవివాహమునకు నిర్విచారముగా సంబంధములను మాటాడుకొనుట విద్యాగంధము లేనివారి కెవ్వరికో కాని, విద్యాసంపన్నుఁడును సద్గుణపూజితుఁడు నునగు చంద్రశేఖరశాస్త్రివంటి వారికెట్లు మనస్సొప్పును? వ్యాఘ్రావధానులుగారు కొమారుని యాగ్రహమును పాటిగాఁబట్టక, ఇట్టి విషయములలో స్వతంత్రత వహింపవలసిన పెద్దలు తాముండఁగా కొమారుని యాలోచనతో పనిలేదనుకొని, సావధానముగా యోగ్యమైన సంబంధముకుదిర్చి రాఁబోవు వైశాఖమాసములో వివాహము జరిగించవచ్చునని యెంచి, రాయబారములను జరుపుచుండిరి. భార్యకుత్తరక్రియలు జరిగిన వెనుక మరల విద్యాభ్యాసము నిమిత్తము రాజమహేంద్రవరము వచ్చినప్పటినుండియు నాతనికి ద్వితీయవివాహపు తలంపంతగా లేకపోయినను, ఈవిషయమునుగూర్చి తండ్రిగారివద్దనుండి యుత్తరములుమాత్రము వచ్చుచుండెను. తండ్రిగారాలోచించుచున్న సంబంధము లన్నిటియందును కన్యక లేడెనిమిదిసంవత్సరములు దాటని యీడుగలవారే యగుటచే, విజయవాడనుండి యుత్తరము వచ్చినప్పుడెల్లను, తండ్రిగారి యాజ్ఞకులోఁబడి తాను సకలానర్థహేతువని మనఃపూర్తిగా నమ్మిన బాల్యవివాహమును జేసికోవలెనో, వారి యాగ్రహమునకును బంధుజనుల దూషణకును పాత్రుఁడై తనకు విధియైన ధర్మమని యెఱిఁగిన యనాథకన్యకాపరిణయమును జేసికోవలెనో, నిశ్చయింపలేక యతఁడు విచారించుచు వచ్చెను. ఇంతకు నాలుగుదినములక్రిందట నొక యాఱుసంవత్సరముల కన్యక నొకరు వేయిరూప్యముల వరదక్షిణతో నిచ్చెదమని వర్తమానము పంపినారని తండ్రిగారొక యుత్తరము వ్రాసినందున, చంద్రశేఖరుఁడు పూర్వోక్త విధమున జేముతోఁటవద్దనువచ్చి కూరుచుండి యిట్లని వితర్కింపనారంభించెను.

కార్యము తలముకొనివచ్చి నన్ను బహువిధముల వేధించుచున్నది. ఆవల పితృాజ్ఞ; ఈవల నంతరాత్మోపదేశము. నాయనగారి యాజ్ఞానుసారముగా నడుచు

కొన్నచో, బాల్యవివాహములవలన హిందూసంఘమునకు వచ్చునష్టశతములనెఱిఁగియు సత్కార్యాచరణధైర్యములేని పౌరుషహీనుఁడనై యకార్యకరణమునకొడిగట్టవలెను. నా యంతరాత్మ విధించు ధర్మాదేశముల ననుసరించి వర్తించినచో, అపరదుర్వాసులైన నాయనగారుపెట్టు బాములకులోనై జననిందకు భయపడక కార్యశూరుఁడనై యాచారవిరుద్ధమైన మృతభర్తృకావివాహమునకు సాహసింపవలెను. ఏదియో యొక నిశ్చయమును జేసికొని ధర్మభీరుఁడనై యీశ్వర పరాఙ్ముఖుఁడనగుటకో ధర్మశూరుఁడనై యీశ్వరాభిముఖుఁడనగుటకో కాలము సమీపించుచున్నది. ఇప్పుడేమిచేయుదును! ఓ భగవంతుఁడా! నామనస్సిప్పుడేమిచేయుటకును సాహసింపలేక డోలాందోళనము నొందుచున్నది. ఓయార్తిహరా! నా మనోవేదననుబాపి, ఈకార్యనిశ్చయమునందు నామనస్సు ధర్మమునందే వర్తించునట్లనుగ్రహింపుము. ధర్మసమ్మతమగువిధమున నడుచుకొనుటకు నాకు ధైర్యమును పట్టుదలను కలిగింపుము.

ఇట్లనుకొని యాతఁడు కొంతసేపు నిశ్చలమనస్సుతో నుండెను. పిమ్మట కులాచార సంస్కరణమునుగూర్చి తానదివఱకు నితరులతో చర్చించునప్పుడు పలుకుచు వచ్చిన వాక్యములు కొన్ని స్మరణకు రాఁగా—

"నేనిదివఱకు వితంతువివాహము లవశ్యాచరణీయములనియు బాల్యవివాహముల వలన దేశము నానాటికి క్షీణదశకు వచ్చుచున్నదనియు పలుసారులు విద్యార్థిచర్చలలో నేమి, యితరులతో ముచ్చటించునప్పుడేమి, పలుకుచువచ్చినాను. ఎన్నివిధముల నేనాలోచించినను, ఎప్పటికిని నా యభిప్రాయములు మారక, ఆలోచించినకొలఁదిని మఱింత స్థిరపడుచున్నవి. దేశాభిమానమననేమో, పరోపకారమననేమో, యాలోచింపక స్వలాభమునుమాత్రము చూచుకొని యాఱుసంవత్సరముల పసిబాలికను నాకు కట్టిపెట్ట నిశ్చయించిన నాయనగారి పామరాజ్ఞను విని యనుచితకృత్యమును జేయుటకంటె, ఈశ్వరసమ్మతమును, అంతరాత్మప్రబోధితమునగు వితంతు పునఃపరిణయమును జేసికొనుట మంచిదని తోఁచుచున్నది. ఏది యుచితమును ధర్మసమ్మతమునని మనోనిశ్చయముండునో దాని నెన్నికష్టములువచ్చినను విడువక యాచరణమందుంచిన నాఁడే నిజముగా పురుషనామమునకర్హుఁడని యనేకపర్యాయములు గ్రంథములందు చదివియున్నాను."

అనుకొనుచుండఁగా, పురోభాగముననున్న భారతముయొక్క యాచ్ఛాదన పత్రము గాలివశమున పైకిలేచి లోని పుటలు తెరలఁబడెను. అప్పుడు తెరువఁబడియున్న పుటమువంక చూడఁగా, ఈక్రిందిపద్య మాతనికి దృష్టిగోచరమయ్యెను:—

"క. ఒరులే యవి యొనరించిన । నరవర యప్రియము దనమనంబునకగుఁ దా
నొరులకు నవిచేయకునికి । పరాయణము పరమధర్మ పదములకెల్లన్."

అప్పుడతఁడా పద్యమును జదివి మరలఁ జదివి దాని యర్థమాలోచించి మరల నిట్లని యోచింప మొదలుపెట్టెను.

"ఓహో! ఏమి యీ వ్యాసులవారి ధర్మోపదేశము! పేదవానికి పెన్నిధి దొరకినట్లు నాకీధర్మవాక్య మీశ్వరకృపవలననే సమయోచితముగా దొరకినది. నేనిదివఱకు బాలకన్యకలను వివాహములు చేసికొన్న నామిత్రుల నెందఱిని నిందించినాను కాను? అనాథ యువతులను వివాహమాడుట యర్హకృత్యమని యెందఱు విధురులకు బోధించినానుకాను? నా యుపదేశానుసారముగా నేను నడచుకోవలసిన యవకాశ మిప్పుడు నాకు తటస్థించినది. కాఁబట్టి బంధుజనులవలన నాకెన్నికష్టములు వచ్చినను విద్యానేర్చి గుణవతియైన నమృత భర్తృక నెక్కడనైన సంపాదించి వివాహమయ్యెదను.

చంద్రశేఖరశాస్త్రి యిట్లు తనలో ననుకొనుచుండఁగా, అతఁడున్న వైపున కొక విద్యార్థి వచ్చుచుండెను. అతని వయస్సు సుమారు పదునెనిమిది సంవత్సరము లుండును; అయినను బక్క చిక్కిన యాకృతినిబట్టియు, దుర్బలమైన కంఠధ్వనిని బట్టియు చూచుటకాతఁడు పదునేనేండ్లవానివలె కనఁబడును. అతని దేహకాంతి నిమ్మపండుచాయవలెనున్నది. చెవుల యంటుజోడును, ముంజేతి మురుగులును, శిరస్సున ధరింపఁబడిన జరీయుత్తరీయమును నతఁడు ధనవంతుల కుటుంబములోనివాఁడని సాక్ష్యమిచ్చుచున్నవి. చంద్రశేఖరశాస్త్రి పైనిచెప్పఁబడినట్లు ఆలోచించుచు కడపటివాక్యముల ననుకొన్నప్పటికీతఁడు సమీపించి,

"ఏమోయి చంద్రశేఖరశాస్త్రీ! నీవిక్కడ నొంటిగా కూరుచుండి యేమో విచారించుచున్నట్లున్నావు?" అని యడిగెను.

ఆమాటల కులికిపడి వెనుకకుఁ దిరిగిచూచి చంద్రశేఖరశాస్త్రి, "ఓహో! రామూ:రావా? ఎప్పుడును లేనిది నేఁడు నీవీలాగున వచ్చినావేమి? పైకి 'షికారి' వెళ్లుచున్నావాయేమి?' అని యడిగెను.

"ఔను. ఈ ప్రాతఃకాలము మిక్కిలి మనోహరముగా నున్నందున పైకిఁ గొంతదూరముపోయి, పుష్పించి సువాసనలిచ్చుచున్న మామిడిచెట్లు మొదలైనవానిని చూచిరావలెనని బయలుదేఱినాను. నీవు మనస్సులో నేమో విచారపడుచున్నట్లు కనఁబడుచున్నావేమి? నీవప్పుడప్పుడు నాతోఁ జెప్పుచువచ్చిన సంగతినిగుఱించి కాదుగదా? ఈనడుమ నెప్పుడైన మీనాయనగారివద్దనుండి యుత్తరమువచ్చినదా యేమి?'

"వచ్చినది. నేను నీతో భయపడుచు చెప్పినట్లే నాయనగారాతేఁడ్ల దిన్నదాని నెవ్వరో వేయిరూపాయల వరదక్షిణతో నిచ్చెదమన్నారని యొక యుత్తరము వ్రాసినారు. ఏమిచేయుటకును పాలుపోక యిక్కడకువచ్చినాను. నాకీవిషయములో నీవేమి యాలోచన చెప్పెదవు?"

"నేను చెప్పుటకేమున్నది? ఇటువంటి విషయములలో నెవరికి వారు తన సులువు బలువుల నాలోచించుకొని వ్యవహరించవలసినదే కాని యితరులమాటలు విని యేమియు చేయఁగూడదు. సంస్కారపక్షమున మనమిద్దఱము నేకాభిప్రాయులమై యున్నప్పుడు, నేను నీకు వేరే యాలోచనచెప్పుటకేమున్నది? నడుచుచు మాటలాడుకోవచ్చును. పైకి కొంతదూరము పోయివత్తము రమ్ము."

చంద్రశేఖరుఁడును రామారావునుగలిసి కొంతదూరము మౌనముతో నడిచిరి. కొంతసేపటికి రామారావు,

"ఇందులో నీకు తెలియనిదేమున్నది? వివేకదృష్టితో చూచినపక్షమున పట్టపరీక్ష తరగతిలో చదువుకొనుచు యుక్తాయుక్త వివేచనముగలవారమయి దేశాభివృద్ధి నిమిత్తము చేయవలసిన కృత్యమును చక్కగా నెఱిఁగిన మనబోటివారి కాతేఁడ్ల కూనను వివాహము చేసికొనుటకంటె నవమానకరమయినపని యింకొకటియుండదు. అంతకంటె సుగుణవతియైన యనాథవితంతు నొకదానిని వివాహమైనచో బాగుండునని నాకు——

చంద్రశే—— అట్లే నాకును తోఁచుచున్నది. మనము నేర్చిన యుత్తమవిద్య కనుగుణముగా మనము కులాచార సంస్కరణపక్షము నవలంబించి వితంతువును వివాహమగుటయే సర్వోత్తమమును వివేకజనతామాన్యమునగు కృత్యమని నిన్నటినుండియు నేననుకొనుచునే యున్నాను.

రామా—— ఒక్కనీవేయేమి? హిందూసంఘమందిప్పుడున్న దురాచారములను గూర్చియు, వానిని సంస్కరించి దేశాభివృద్ధికి తోడ్పడవలసిన యావశ్యమును గూర్చియు, నిర్మలమైన మనస్సుతో నాలోచించు విద్యాధికుఁడెవ్వఁడిట్లనుకొనకుండును?

చంద్రశే—— ఔనుగాని నాకీవిషయమున నొక్కచిక్కు కనఁబడుచున్నది. సుగుణపూజితురాలును విద్యావతియునగు వితంతు యువతిదొరకుట దుర్లభము.

రామా— పిల్లకేమి! కావలసినంతమందిని సంపాదించవచ్చును. అదియొక కష్టము కాదు. నాకు మఱియొకచిక్కు కనఁబడుచున్నది. మీతండ్రి బహుకోపధారి. దుర్వాసునికున్నంతకోప మాయనకున్నది. అతఁడు విశ్వామిత్రునివలె పట్టుదలకూడఁ గలవాఁడు. నీవాయన కేకపుత్రుఁడవు. తనయిష్టమునకు వ్యతిరేకముగా నిన్నాయన

వితంతువివాహము చేసికొననియ్యఁడు. ఆచారవిరుద్ధముగా వితంతువివాహము చేసికొన్నందున కేకాక, ఒక్కఁడవే పుత్త్రుఁడవయి యెంతో ప్రేమతో పెంచి పెద్దవానిని చేసిన తల్లిదండ్రులనువిడిచి కులమునుండి వెలిపడినందుకుకూడ నిన్ను జనులు నిందింతురు.

చంద్రశే—జనుల మూర్ఖనిందను, జనకుల పామరాభిప్రాయములను పాటిపట్టి వర్తించిన యెడల మనము సంస్కారము చేయుటెట్లు? నాకాభయము లేదు. తల్లిదండ్రులను భక్తితో గారవించుట పుత్త్రునికి ముఖ్యధర్మమే గాని, వారు చెప్పినదెల్లను చేయుట మాత్రము తనయునికి విధి కాదు. చోరుఁడగు జనకుఁడు కుమారునికి దొంగతనము చేయ నాజ్ఞ నియ్యవచ్చును. జారిణియగు మాత కొమార్తెను జారత్వము చేయ నాజ్ఞాపించవచ్చును. అట్టిచోట్లవారు వివేకలేశముగలవారైనచో, తల్లిదండ్రుల యాజ్ఞలని వారి మాటలను శిరసావహించి చెల్లించుటకు మారుగా, ననాదరణీయములని యుల్లంఘింపక మానరు. పాంచభౌతికమై యనిత్యమైన యీ దేహమును మాత్రము పుట్టించుటకు కారణభూతుఁడైన తండ్రిమాటలు, భౌతికాతిరిక్తమును శాశ్వతమునగు నాత్మను ప్రసాదించిన భగవంతుని యుపదేశమునఁ దగిన యంతరాత్మ బోధించు పావనధర్మములకు విరుద్ధముగా నుండునంతవఱకే పాటింప నర్హములు.

రామా— నీయంతరాత్మ చెప్పుచున్న సన్నుతోపదేశములను నిరాకరించి మీ తండ్రిగారియాజ్ఞలను శిరసావహించుమని నేఁజెప్పరాలేదు. మీ తండ్రిగారికోపమును, క్రూరబుద్ధియు, పట్టుదలయు, మూర్ఖతయు నెఱిఁగినవాఁడనగుటచేత, నీవాయన యాగ్రహమునకు నిలువఁగలవో లేవోయని నాకున్న సంశయమును నీతోఁ జెప్పినాను. ఆయన నీకు సకలకష్టములును తీసికొనివచ్చి నీప్రయత్నములకు సర్వవిఘ్నములను జేయఁ జూచును. ఒకవేళ నీవన్నిటికినోర్చి కార్యము సాధింపఁగలిగినను జననిందను భరించి తలయెత్తుకొనుట బహుకష్టము.

చంద్రశే— ఇంతయును నీవు నాకిప్పుడు చెప్పెడి యాలోచన యేమి?

రామా— ఇట్టి మహత్తర సంస్కారములు విద్యార్థిదశలోనుండి తల్లిదండ్రుల కనుపోష్యులమైయున్న మనబోటివారికి సాధ్యములుగావని నా యభిప్రాయము. ఎవ్వరైన పదిమంది చదువుకొన్నవారు కలిసి యీపనికి మొదలుపెట్టినట్టయిన మనము వారితో కలియవచ్చును.

చంద్రశే— నీవు చెప్పినది సత్యము. మరల నేనీవిషయము సావకాశముగా నాలోచించెదను. ఇప్పుడింటికిపోదము రా.

రెండవ ప్రకరణము.

బాలురు సాధారణముగా తమవద్దనున్న వస్తువును విడువనొల్లరనుట సుప్రసిద్ధమే కదా! ఆవస్తువు వారికి హానికరము కావచ్చును; అది తినెడుపదార్థమైనయెడల దాని వలన వారిదేహము చెడవచ్చును; అయినను వారికి దానిపైనున్న యనురాగమెంత గాఢముగానుండును! అజ్ఞానదశయగు శైశవప్రాయములోనున్న పిల్లలు తల్లిదండ్రులు లేమఱియున్నచో కత్తివంటి యపాయకరమైన యాయుధమును చేత ధరించినప్పుడు గాని, ముసిడిపండువంటి యనారోగ్యకరమైన పదార్థమును భుజియింప నున్నప్పుడు గాని, ఆవస్తువును వారివద్దనుండి తీసికొనుట కెంతకష్టముపట్టును! మన యుద్దేశము లనుగాని, రాఁబోవు నాపదలనుగాని యూహించుకోలేక జ్ఞానహీనులైన వారప్పు డెట్లు పెద్దపెట్టున గోలపెట్టుచున్నారు!

కులాచారములు ప్రథమమున నుద్దేశింపఁబడినట్లు దేశమునకు శ్రేయోదాయకములగుటకు మాఱుగా సకలానర్థములకును హేతువులైనప్పుడుకూడ, సామాన్యజనులు వాని నవిమర్శకముగా పాటించుచు, వానివలని యనర్థములను కనిపెట్టి దేశాభిమానమాననీయులు వానినిరూపుమాపుట కెన్ని సుబోధనలను చేసినను, తామట్టి దురాచారములను విడువనొల్లక యిట్లేకదా గొప్పసంక్షోభమును పుట్టించుచుందురు! బోధనలను కార్యరూపమున పరిణమింపఁజేసి, ఆచారవిరుద్ధముగా సంస్కర్తలువ్యవహరించినప్పుడు దేశమంతయు నెట్లుకంపింపఁజొచ్చును! జ్ఞానసంపదయందు బాలురతో తుల్యులని చెప్పఁదగిన పామరజనులు దేశమునకేదియో కీడుమూడినట్లు తలఁచి విస్మయముతో నెట్లో నూత్నాచారములనుగూర్చి మాటలాడుకొందురు!!

చెన్నపురరాష్ట్రమునందు నూతనముగా వితంతువివాహము లారంభమైనప్పుడిట్టి కలకలమొక్కసారిగా పుట్టినది. ఏవార్తాపత్రికను జదివినను, ఈవిషయమును గూర్చి వాదప్రతివాదములు కానవచ్చెను. ఏవీధినిఁజూచినను, ఈ వివాహములను గూర్చియే సంభాషణలు వినవచ్చెను. ఏ పల్లెకుఁబోయినను, ఎన్నఁడు నేవిషయమును గూర్చియు నాలోచింపని యధమజాతులవారుకూడ నీసంగతినిగూర్చియే ముచ్చటింపఁ జొచ్చిరి. ఏగ్రామమునఁజూచినను, పండితులమనుకొనువారు ధర్మజిజ్ఞాసలే చేయుచు, అంతవఱకును బూజుపట్టియున్న తాటియాకు పుస్తకములను విప్పుటలాయెను. ఏచెరువు వద్దఁజూచినను, అమ్మలక్కలిదేమి విడ్డూరమని బుగ్గలపై వ్రేలిడి యాశ్చర్యపడుట లేయాయెను. నిత్యవైధవ్యబాధల ననుభవించుచున్నవారు సహితమీవివాహవార్త విన్న తోడనే, అట్టి కృత్యమునకు సాహసించిన యువతీమణులను నిందింప మొదలుపెట్టిరి.

96 (సశేషము.) గోటేటి - కనకరాజు.

రామచంద్రవిజయము.

మొదటి ప్రకరణము.

శ్రీమంతంబై, సమస్త సంపదలకు నిలయమైన యీ భరతఖండమునందలి దేశము లందు ఫలవంతంబై, యతిపురాతనంబై, యనేకపావన రాజవంశ సమేతమై, యాంధ్ర దేశము దనరుచుండును. ఆదేశమునందు సమస్త జనసేవితమై, బహు పుణ్యక్షేత్ర శోభితమై, గోదావరీనది ప్రవహించుచుండును. ఈ గోదావరీనది ప్రవహించుచున్న మండలములయందన్నిటిలో, జన్మమెత్తి నందులకు ఫలము ఘనులకు నల్వురకుఁగూడ సమానముగ నందవలయునని యెంచియో యన్నట్లు గెలలభారముచేత భూమికిఁ దగులు నట్లు వంగి యతి మనోహరమైన ఫలములచేత నాకొన్న యాపన్నజనంబులకెల్ల నవ్యవధానముగ నాకలిదీర్చుచు, శృంగారతరమైన పువ్వులచేత నేత్రముల కపూర్వపర్వ మొనర్చుచు, సమస్త పుష్పజాతమునుండి వీతెంచువాయువులచేత ఘ్రాణేంద్రియమునకుఁ దృప్తిగావించుచు, దూరప్రయాణములచేత నలసి సొలసివచ్చు పాంథజనంబులకుఁ జల్లని నీడనిచ్చుచు, సర్వావయవములకును నేకకాలముననే మహానందముఁగల్పించుచు, ధరణీరమణికిఁ జేసిన యపూర్వాలంకారములో యనవెలయు తియ్యమామిళ్ళు, పనసలు, అనంటులు, కొబ్బరులు, పోకలు మొదలగు ఫలవృక్షములకుఁ గన్నతల్లియై కోనసీమ భాసిల్లుచుండును. ఆ కోనసీమయందెల్ల సౌందర్యసీమయు, సుఖములకు దాపురంబును నమలాపురముగదా? ఆగ్రామము మొదట చిన్నదైనను, పుణ్యపురుషులనేకులు తమ కీర్తి యాచంద్రతారార్కముగ భూమండలమున వెలయునట్లు బ్రాహ్మణోత్తములకు సుక్షేత్రములయిన భూములనిచ్చి వారి నివాసార్థమై కట్టించిన యగ్రహారములచేత చుట్టుప్రక్కలనున్న గ్రామములకంటె పెద్దదై, లౌక్యులు మిక్కిలి నివసించుటచేత నొకపట్టణమువలెనుండును. కోనసీమ యందంతటను, ముఖ్యముగా నా గ్రామము నందును, భూలోక కల్పవృక్షములని ప్రసిద్ధికెక్కి సార్థకనామమును ధరించిన కొబ్బరి తోట లనేకములుగలవు. ఎంత ధన్యమైన జన్మమో గాని కొబ్బరిచెట్టును చక్కగా పరీక్షించినయెడల వేళ్లు మొదలు మొవ్వవఱకును జనుల కుపయోగించును గాని, యొక తృణమాత్రమైనను వ్యర్థముగాఁబోదు. మహాత్ముల జన్మము ప్రపంచోపకారార్థమే గదా? అట్టి కొబ్బరితోటయందు తోటకొక యిల్లుండును. అందా తోట యజమానుఁడు నివసించును. వేయేల కొబ్బరితోటల మాహాత్మ్యము వర్ణింపనేల? పదివరహాలు గలవాని కంటె పదిగొబ్బరిచెట్లుగలవాఁడు ధన్యుఁడనుమాట సత్యమేయగు. అమలాపురమునం

ఉత్తరమునం దొక చెఱువును, దక్షిణమునం దొక చెఱువునుగలవు. మొదటిచెఱువునకు చుట్టును రెండుప్రక్కల నూరుండును. చెఱువులో దిగుటకు రెండుప్రక్కల మెట్లుగలవు. రాజవీధి యొక్కటే పెద్దదియున్నది. వీధికి రెండుప్రక్కలను గుమ్మముల ముందఱ కొబ్బరిచెట్లుండును. ఆగ్రామమునకు పడమట కూచిమంచివారి యగ్రహారమున్నది. ఆగ్రామమునకుఁజేరియే యొక మామిడితోటగలదు. విఱుగకాసిన యామామిడిచెట్లకాయ లెవ్వరయిన దొంగిలించుకొని పోదురేమో యను భయముచేత చెట్లకు నిలువెత్తున ముండ్లకంచెవేసి, పండుటకర్హమైన కాయలకు దోరబారగనె బుట్టలుకట్టి, చిలుకలు మొదలగు పక్షులు కొరికివేయకుండ చేతిలో నొక యుండవిల్లుబద్ద పుచ్చుకొని, మధ్యమధ్య, పచ్చని మామిడాకులసందునఁ గూర్చుండి తనరంగు దెలియకుండ మోసముఁజేయుచున్న చిలుకవైపున నొక యుండవేయుచు, నొక కాపువాఁడు కాపుకాయుచుండెను. ఆవల కోరడిమీద, మార్గస్థుల దృష్టిదోషమున తోటకు భంగమేమియు గలుగకుండ కాపుదలగా కాపువాఁడు తన శిల్పశాస్త్ర చమత్కారమునంతను వినియోగించి చేసిన వికృతాకారముగల యొక దృష్టిబొమ్మగలదు. అది వేసవికాలమగుటచే నతిమనోహరమైన యా వసంతఋతువునందు, శృంగారలక్ష్మికి పుట్టినింటివలెనున్న యా తోటలోనికివచ్చి విశ్రమించకుండ మార్గస్థులను బెదరించుచుండును. కలసిమెలసి దట్టముగా గుమిగూడుకొన్న వారిని సహస్రకరములవాఁడైన భేదింపఁజాలఁడని యైకమత్యోపయోగములను జనులకుపదేశించుచున్నవో యన గుజ్జుమామిడిగున్నల యాకులు దట్టమై సూర్యకిరణ దుర్గమంబుగా నుండెను. ప్రభాకరుండు తన సహస్రకిరణములను జగమునందు వ్యాపింపఁజేయుచు సర్వభూత భయంకరుండై భూమండలమెల్ల దహించుచుండెను. మృగవారంబులు మృగతృష్ణల జలాశయంబులుగ భావించి దాహనివారణార్థము పరుగులెత్తుచుండెను. చల్లని పందిళ్ళవలెనున్న క్రొమ్మావిగున్నలును మామిడిగున్నల వ్రేలాడుచున్న యలరుజొంపముల మెక్కిమెక్కి కూయు గండుంగోయిలలును, గోయిలకూతల నాలకించుచు మార్గాయాస నివారణ మొనర్చుకొనుచున్న పాంథజనసమూహంబును వేసవికాలలక్షణంబులను వెలిసేయుచుండెను. భూమిమీదరాలి యెండిన యాకులన్నియు గలగల ధ్వనిఁజేయుచు గాలికి గదలుచుండెను. అగ్నివర్షము గురిసినచాడ్పున గాడ్పులు వెచ్చగ వీచుచుండెను. అట్టిసమయమున ప్రభవసంవత్సర వైశాఖ శుద్ధ చతుర్థినాడొక మార్గస్థుఁడు మార్గాయాస నివారణార్థమొక మామిడిచెట్టునీడకువచ్చి, మూటను గ్రిందవైచి దానిమీద కుడిచెయ్యణచుకొని భుజముమీఁది యంగవస్త్రముతో మొగమున స్నానముఁజేసినట్లు పట్టిన చెమటను తుడుచుకొనుచు, తలకుఁజుట్టిన సెనగపువ్వంచు జరీ

యుత్తరీయము చెంగుతో విసురుకొనుచు నేదియో దీర్ఘాలోచనచేయుచుఁ గూర్చుండెను. పచ్చని నిమ్మపండువంటి దేహచ్ఛాయయు, గుండ్రని మొగమును, సోగసైన కాటుక కన్నులును, సౌష్ఠవమైన యవయవములునుఁ గలిగి, సహజమైన లావణ్యము గల యాతని శరీరమునకు రాగికడ్డీలమీద నమర్చిన బంగారు మురుగులును, పుష్యరాగములువేసి తాపిన తమ్మంట్లును నొక వింతయందమును గలిగించుచుండెను. అప్పుడప్పుడే నూతనముగా నంకురించుచున్న నూనూగు మీసములు చెప్పనక్కఱలేకయే యతఁడు పదునెన్మిదివత్సరముల ప్రాయముగల బాలుఁడని తెలియఁజేయును. ఆ కుమారుఁడు తనలో తానేదో వితర్కించుకొనుచుండఁగా నప్పుడొక ముప్పదియయిదు సత్సరముల చామనచాయగల బక్కపలచని పొడుగు బ్రాహ్మణుఁ డా మార్గమునఁ బోవుచు, దూరమున నతనిజూచి, కొంచెము నిదానించి, యెవరాయని యాలోచించి, క్రొత్త మొగమని తెలిసికొని, కిర్రుకిర్రుమని చెప్పులజోడు ధ్వనులుచేయ, నీబాలకుఁడున్న వైపునకువచ్చి 'యెదుట నిలువఁబడి యిట్లు పలుకరించెను.

బ్రాహ్మ— అబ్బాయీ! మనదేవూరు?

బాలు— మాది తాటిపాక కాపురము

బ్రాహ్మ— మీరెవ్వరు? మీయింటిపేరేమి!

బాలు— మేమాఱువేల నియోగులము. మాయింటిపేరు మాచిరాజువారు.

బ్రాహ్మ— నీపేరెవరు? నీతల్లిదండ్రులు బాగున్నారా?

బాలు—నాపేరు రామచంద్రుడందురు. నాకు తల్లి, తండ్రికూడలేరు. తండ్రిగారు చనిపోయి నాలుగు సంవత్సరములయినది. తల్లిగారుపోయి యీవేళ కిరువదిదినములైనది.

బ్రాహ్మ— పాపము! చిన్నతనమునందే తల్లిదండ్రులు లోకాంతరగతులయినారా? పూర్వజన్మకృతము. అయితే మీతండ్రిగారి నామధేయము?

బాలు— మా తండ్రిగారు శ్రీరాములుగారు

బ్రాహ్మ— ఓహోహో! శ్రీరాములుగారి కుమారుడవటయ్యా? సరే. అయితే మీరన్నదమ్ములెందఱు?

బాలు— అన్నదమ్ములును లేరు. అక్కచెల్లెండ్రును లేరు. నేనొక్కడనే. మాబాబయ్యగారిని మీరేమైన నెఱుఁగుదురాయేమి?

బ్రాహ్మ— ఎఱుఁగుదురాయని యడుగుచున్నావా? సరిసరి. మా కూచిమంచివారికి మీరు మిక్కిలి యత్యావశ్యకమైన బంధుకోటిలోవారే. బాంధవ్యమటుండగా మా తాతగారికిని శ్రీరాములుగారి తండ్రిగారికిని ప్రాణస్నేహమని మా తండ్రిగారు

చెప్పుచుండఁగా నే ననేకపర్యాయములు విన్నాను. మా ముత్తాతగారి తమ్మునికిచ్చినది మీ యూరిలోనున్న సత్యరాజువారి యాడుబడుచే.

బాలు— మా గ్రామములో సత్యరాజువారులేరే?

బ్రాహ్మ— నీ కేమి తెలియును? నిన్నగాక మొన్న కన్నుదెరచినవాడవు. నక్క— 'నేనుపుట్టి మూఁడువారములుకాలేదు. ఇంతగాలివాన యెన్నఁడు నెఱుఁగ'నన్నదట. సత్యరాజువారిప్పుడు గన్నవరములోనున్నారు. మీ గ్రామములోలేరు.

బాలు— నామధేయము?

బ్రాహ్మ— నాపేరు శోభనాచలము. మాసంగతి నీవు కుఱ్ఱవాడవగుటచే నెఱుఁగవుగాని మీ పెద్దలందరు నెఱుఁగుదురు. పెద్దాపురమునందు మహారాజుగారియొద్ద మంత్రులుగానున్న అనపపిండివారు మాకు దగ్గఱబంధువులు. రాజమహేంద్రవరములో మాడభూషివారు మా మాతామహులు. మా తండ్రిగారికి మాడభూషివారు పిల్లనిచ్చినపుడు వెయ్యినూటపదార్లు కట్నమిచ్చినారు.

అని శోభనాచలము చెప్పఁగానే రామచంద్రుఁడు గొప్పవారితో మాటలాడుట తటస్థమైనదని సగౌరవముగా మాటలాడఁదలంచి "తమ దర్శనమెన్నఁడును చేయలేదు" అనెను.

శోభ— అవును. దూరమునందున్నపు డెవరికెవారే. నియోగములో బీరకాయపీచు సంబంధము కదిపినగాని యెవరికిదెలియును? కుఱ్ఱవాడవయినను బుద్ధిమంతుడవు. అయితే నీవీ గ్రామమెందుకు వచ్చినావు? ఇక్కడ బంధువులెవరు?

రామ— నాకందఱు బంధువులే. నేనీ గ్రామమున కుపాధ్యాయుల విశ్వనాథశాస్త్రులవారు వచ్చియున్నారని విని, యాయనదగ్గఱ చదువుకొనవలెనని వచ్చినాను. లక్ష్మీసహస్రము చదువుకొనవలెననియున్నది. ఆయన చక్కగా పాఠములు చెప్పగలరా?

శోభ—లక్ష్మీసహస్రమా? ఆలక్ష్మీసహస్రములు విశ్వనాథశాస్త్రులవారికిరావు. ఆయనకు కావ్యపరిశ్రమమేగాని వైదికమునందు ప్రవేశములేదు. లక్ష్మీసహస్రనామములు, విష్ణుసహస్రనామములు, మా గ్రామపురోహితుడైన సోమావధానులకువచ్చును.

రామ— ఆపుస్తకముకూడ నొకకావ్యమే. సహస్రనామములుకావు.

శోభ— ఏమో! చిన్నపుడు కావ్యపంచకమువఱకు చదువుకొన్నాను. వ్యవహారములలో ప్రవేశించినతరువాత తిరిగి యావిషయమై పనిచేయలేదు. అందుచేత జ్ఞాపకములేదు. ఆయనపాఠములు చక్కగా చెప్పఁగలరుగాని నీవు బస యెక్కడచేయవలెనని యాలోచించినావు?

రామ— వంటపూటియింటనుండి చదువుకోవలెనని యున్నది.

శోభ— ఏమీ సదుపాయముగా నుండదు. అందులో మాగ్రామములోనున్న పూటకూళ్ళముండ దిక్కుమాలినముండ. డబ్బు చేతిలోవేసికొని కడుపుగాల్చును. ఉన్నయిల్లది యొకటే.

శోభ— అబ్బాయి! నీవు మాకు కావలసినవాడవు. రెండుమూడు దినములు మాయింటనుండి తరువాత పూటకూళ్ళయింట ప్రవేశించు. గ్రామములోకి వెళ్ళుదము. రా ప్రొద్దుపోయినది.

రామ— తమయింట నెందుకు? వంటపూటియింట, నేనీదినమే ప్రవేశించి చదువుకొనవలెననియున్నది.

శోభ— నీకు మొగమోటముండ పనిలేదు. మాయిల్లు నీకత్యావశ్యకమైన చోటుగాని మఱొకటిగాదు. మనమందరము నొకకంచములో భోజనముచేయవలసిన వాళ్ళము. లే. మూటపుచ్చుకో.

బంధువులు బలవంతముఁ జేయుచున్నపుడు వారియింటికిఁ బోకుండుట బాగుండ దని యాలోచించినను, రామచంద్రుఁడెన్నఁడును పరగృహ నివాసముఁ జేయనందున, మిక్కిలి యనిష్టముతోనె లేచి శోభనాచలముతోగూడ పోవుచు మార్గమధ్యమందు తానీగ్రామము వచ్చినవెంటనే గొప్పవారిస్నేహము దొరకినదనియు తనకిది శుభ సూచకమనియు సంతోషించుచుండెను. శుష్కప్రియములయందు తనకుఁగల యావత్తు సామర్థ్యమును నుపయోగపరచి, తన జన్మమధ్యమందెప్పుడు లక్ష్మీసహస్రమను కావ్యము పేరయినను వినకపోయినను, పంచకావ్యములవరకు చదువుకొనకున్నను, తానుగూడ చదువుకొన్నవాఁడేయని రామచంద్రుని మనస్సుకు తోచునట్లుపలికెను. రామచంద్రు నకు తల్లిదండ్రులు లేరని విన్నప్పటినుండియు, నీతనికి వంటపూటియింటికి ధనమెట్లు వచ్చునని పెద్ద సందేహము శోభనాచలమునుపట్టి బాధించుటచేత శంకానివృత్తిచేసి కొనఁదలంచి మెల్లగా నిట్లు ముచ్చటించెను.

శోభ— అబ్బాయి! వంటపూటిముండకు నెలకు నాలుగురూపాయీలు దక్షిణచవలెనే. పాపము నీకు తల్లిదండ్రులుకూడ లేరు. ఏలాగున చదువుకొందువో యని నాకు సందేహముగానున్నది.

రామ— అయ్యా! చేతులనున్న మురుగు లేబదిరూపాయీలు విలువగలిగి యున్నవి. తమ్మంట్లు పాతికరూపాయలు. ఆరెండును విక్రయించినయెడల నొకసంవత్సరమునర చదువవచ్చును. "నందోరాజా భవిష్యతి" తరువాత దైవమున్నాఁడు నేనున్నాను. అప్పుడుద్యోగస్థుల పిల్లలకు పాఠములుచెప్పి యామాత్రము సొమ్ము సంపాదించఁగలనని నాకు ధైర్యమున్నది.

శోభ—సరే. చక్కని యాలోచన చేసినావు. చదువు కావలసినవాఁడు సొమ్మే పావనముగాఁ జూచుకొనఁడు. చదువునందాసక్తిగలవానిని నిన్నొక్కనినె చూచినాను. కాని యీ గ్రామమునందు కోమట్లు చెడ్డవాళ్ళు. మోసముచేసి వరహావస్తువు దమ్మిడీకి కొనఁగల సామర్థ్యము వారిదగ్గఱనున్నది. పెద్దకోమట్లతో నాకు పెక్కు వ్యవహారములున్నవి. నేను వారిని మనయింటికి పిలిపించి చక్కగా బేరముఁజేసి నష్టములేకుండ నీసొమ్ము నీకు వచ్చునట్లమ్మఁగలను. నీవు తొందరపడి సొంతముగా వ్యవహరింపఁబోకు. ఇక్కడ తలలుతీసి తలలు పెట్టువారలున్నారు.

అని చెప్పగానె రామచంద్రునకు శోభనాచలముమీద మునుపటికంటె నెక్కువ నమ్మకము కుదరగా నాతని సహాయముచేత నెట్లయిన నా గ్రామమునందు సుఖముగాఁ జదువుకొనదలంచెను. ఇట్లు వారిద్దరు మాటలాడుచు గ్రామములోకివచ్చిరి. గ్రామమునకువచ్చి రాజవీథిలో కొంతవరకుపోయి కుడిచేతిమీదుగానున్న సందులో రెండు గుమ్మములుదాటి మూడవగుమ్మముదగ్గఱకుబోయి కొంచెము వెనుకగా వచ్చుచున్న రామచంద్రుఁడు వచ్చువఱకు నిలుచుండి “ఇదే మనలోగిలి” అని చిన్నవీథి యరుగులును కొబ్బరియాకుల దడియునుగల యొక ప్రాత పెంకుటింటిలోనికిఁ దీసికొనిపోయి నావడిమీదనున్న తాటియాకుల చాపమీఁద గూర్చుండుమని చెప్పి తాను లోపలికి పోయి “అమ్మా” యని పిలిచి మెల్లగా నామెతో నిట్లని చెప్పెను.

శోభ— అమ్మా! నీవేమియు విసుగుకొనవద్దు. ఈవేళ మనయింటికి బంధువుడొకడు వచ్చియున్నవాడు. త్వరగా వంటకావలెను.

తల్లి— నీవేదో తెచ్చిపెట్టి నన్ను చంపుచుందువని నేనిదివఱకే యనుకొనుచున్నాను. నీకు ప్రతిదినము నెవడో యొక బంధువు వచ్చుచునేయుండును. నీయుద్యోగమునకు నీసంపాదనకుతోడుచుట్టాలనుకూడ దాపురము చేయవలెనటరా! నాయనా!

శోభ— అబ్బా! ఊరకుండవమ్మా- అవతల పెద్దమనుష్యుడు కూర్చున్నాడు. పెద్దలేదు. పిన్నలేదు. నీగోల యెప్పుడు నీలాగేయున్నది.

తల్లి—ఏమి యూరకుండను? ఎన్నాళ్ళు? ఒకనాడా యొకకథా? ఎల్లకాలము నాకథ యీలాగేయున్నది. కాటికి కాళ్ళుచాపుకొన్న ముండను చాకిరీచేయలేక నానాహింసలుపడుచు నేలాగైన గంజికాచిపోయుదమని యనుకుంటే నీవు పేల్చుకొని తినుచున్నావు. ఎముకలు చిట్లముకట్టిపోవుచున్నవి. రామ! రామ! దిక్కుమాలిన దేవుడు నాకు చావుపెట్టడు. అరువదియేండ్లు వచ్చినందుకు సుఖములేదు. వల్లకాడులేదు. తల్లికడుపున పుట్టినదిమొదలు వచ్చువఱకు నొక్కటే మచ్చుగదా? ఇప్పుడత్తెసరు పెట్టవలెను. నీవేమి? మాటచెప్పగలవు.

అని తన్నుతానుఁ దిట్టుకొనుచు, శోభనాచలమును దిట్టుచు, మరల బియ్యము కడిగి ప్రొయ్యిమీదపెట్టుటకు ప్రయత్నముఁ జేయుచుండెను. శోభనాచలమును, తన తల్లియన్నమాటలను రామచంద్రుడు విన్నాడేమోయని భయముతో నీవలకువచ్చెను. సావడియందున్న కొబ్బరియాకుల పందిరివలన చల్లగా నుండుటచేతను, పందిరికావల వాకిటనున్న కొబ్బరిచెట్లమీదనుండి వచ్చెడు గాలిచేతను, మార్గాయాస నివారణము కాఁగా, నేదో యోచనఁజేయుచు రామచంద్రుఁడు వీరికిజరిగిన కలహము పూర్తిగ వినలేదుగాని కేకలనుమాత్రమువినెను. శోభనాచలము రాఁగానే వారిద్దరిట్లు మాటాడిరి.

రామ— అయ్యా! లోపలనెవరు కేకలువేయుచున్నారు.

శోభ— ఏమిటో! మాయమ్మ నల్లమందుపిచ్చచేత నామీద నెప్పుడైన కేకలు వేయుచుండును. అంతేకాని నీమాటేదిలేదే.

రామ— ఏదో వంటసంగతి యనుకొన్నానులెండి. అందుచేత నడిగినాను.

శోభ—ఆవిడపెద్దది. పుట్టి బుద్ధియెఱిఁగినతరువాత నత్తెసరైనపెట్టి యెఱుఁగదు. మాయాడవాళ్ళు పుట్టినింటికివెళ్ళినారు. వంటబ్రాహ్మణు డిదివరకుండి వెళ్ళిపోయినాఁడు. తిరిగి యెవ్వనినైన నేర్పరుపవలెననుకొనుచున్నాను. ఎవరును కుదరరు. వాళ్ళకు బాగుగ అన్నము కలిగియున్నది.

రామ— అవును. వంటబ్రాహ్మణులు దొరుకుట కష్టమే.

ఇట్లు వారిద్దరు కొంతసేపు మాటాడుచుండిరి. తరువాత వంటయయినదని తల్లి కేకవేయఁగా నిద్దరును లేచి చెఱువునకువెళ్లి స్నానముచేసి యిష్టగోష్ఠి మాటాడుచు భోజనముఁజేసిరి.

రెండవ ప్రకరణము.

భోజనములు కాఁగానే చేతులుకడుగుకొని సావడిమీద వారిద్దరుకూర్చున్నపుడు శోభనాచలము తాంబూలముమాట జ్ఞప్తికిరాఁగా తమలపాకులును చెక్కలును లేకపోవుటచేత, గొప్పవారియింట తమలపాకులుండకపోవునా యనియు, నవి తనయింట లేనందునతాను తక్కువవాఁడనియు రామచంద్రుఁడాలోచించునేమోయని భయమును సందేహమునుపొంది శోభనాచలము తాను నిరంతరము తాంబూలము వేసికొనునట్టి మహాసరసుఁడేయని బంధువునకు ధ్రువముగా తెలియఁజేయుటకై యిట్లని చెప్పెను. "తమలపాకులయిపోయినవి. చాకలివాఁడు వారముదినములక్రిందట సెలవుదీసికొని వెళ్లి తిరిగి రాకపోవుటచేత సంతకుఁబోయి యాకులను దెచ్చువారు లేకపోయిరి.

అదిగాక మాయింటిది గ్రామములో నుండకపోవుటవలన తమలపాకుమీద శ్రద్ధకూడ తప్పినది. అదియున్నప్పుడాకులుచెక్కలు మాయింటినిండ దొర్లుచుండును. ఉదయాస్తమయములు వచ్చినవారందరు నమలుచుండెడివారు.'' అని చెప్పఁగా రామచంద్రుఁడు తమలపాకు లలవాటులేదనిచెప్పి, విశ్వనాథశాస్త్రిలవారి దర్శనము త్వరితముగా చేయవలయునని యుత్సాహముతో శాస్త్రిలవారియింటికి త్రోవచూపుమనియు, పూటకూటియిల్లు గ్రామమున కేప్రక్కనున్నదనియు, తనదగ్గరనున్న వస్తువుల నమ్మివేయుటకు కోమటిని పిలుపించుమనియు రామచంద్రుఁడు శోభనాచలమును తొందరపెట్టెను. శోభనాచలమునకు వస్తువుల నమ్మివేయుటయందు రామచంద్రునికంటె నెక్కువ యాత్రము గలిగియున్నది గనుక శాస్త్రిలవారింటికి మఱునాఁడు వెళ్లవచ్చుననియు, పూటకూటియిల్లు సాయంకాలము చూపుదుననియుచెప్పి కోమటినిమాత్ర మప్పుడే పిలుపించుటకు నిశ్చయించి, యెవరిచేతనైనను ముద్దుల కనకరత్నమునకు వర్తమానము పంపవలెననుకొనుచుండఁగా నిరువదియేండ్ల వయస్సుగల యొక కమ్మవారి చిన్నవాఁడు వచ్చెను. ఈతఁడు శోభనాచలమునకు గుండెకాయ. ఇతనిపేరు వెంకటస్వామి. మార్గాయాసముచేత నీలోఁగా రామచంద్రునకు కొంచెము నిద్రపట్టెను. అతఁడు నిద్రించుచుండఁగా వెంకటస్వామిని వీథిలోనికి దీసికొనిపోయి యరుగుమీదకూర్చుండబెట్టుకొని శోభనాచల మతనితో నేదో గుసగుసలాడి పంపెను. యజమానుని కార్యనిర్వాహమునందు హనుమంతునితో సాటియనిచెప్పఁదగిన యామనుష్యుఁడతివేగముగాఁ బోయి కోమటితోగూడ నక్కడనున్నట్లు మరలివచ్చెను.

కనకరత్నమెప్పుడు వచ్చునాయని యెదురుచూచుచున్న శోభనాచల మతఁడు రాగానే చటుక్కనలేచి వీథిగుమ్మమునొద్ద కెదురుపోయి కమ్మమనుష్యునిదగ్గరనుండి కోమటిని చెయ్యిపట్టుకొని దూరముగాఁ దీసికొనిపోయి, చెప్పవలసిన సంగతులన్నియు చెప్పి యాతని వెంటఁబెట్టుకొని రామచంద్రునియొద్దకువచ్చి యాతని నిద్రలేపెను. లేచి తనయెదుట నల్లని లావుశరీరమును, భూలోకమున నవతరించిన ప్రత్యక్ష విఘ్నేశ్వరుఁడేమోయని భ్రాంతి గలుగఁజేయు పెద్దపొట్టయు, నుదుట పట్టెనామములును, చేతులను మురుగులును, ఎడమచంకక్రింద వస్తువులున్న చౌరలసంచియు, కుడిచేతిలో చిన్న త్రాసునుగల కోమటినిచూచి రామచంద్రుఁడు కూర్చుండుమనిచెప్పెను. అప్పుడు వారందఱీప్రకారముగా మాటాడిరి.

104 (సశేషము.) చిలకమర్తి-లక్ష్మీనరసింహము.

చింతామణి బహుమానములు.

మనోహరములగు వచనప్రబంధములను వ్రాసి పంపినయెడల, వానిలో శ్రేష్ఠమయినవాని నేర్పఱిచి మొదటిదానికి నూటయిరువదియైదు రూపాయలును రెండవదానికి డెబ్బదియైదు రూపాయలును బహుమాన మిచ్చెదమని ప్రకటించియున్నాము గదా? ఆప్రకటన ననుసరించి యీసంవత్సరము పదునైదుగురువచన ప్రబంధముల వ్రాసి మాకుఁ బంపియున్నారు. ఇట్లు పంపినవారిలోఁ గొందఱు భాషాసౌష్ఠవమును మాత్రమే ముఖ్యముగాఁ జూచుకొని కథాచమత్కృతి నుపేక్షించిరి; మఱికొందఱు కథాచమత్కృతికయి ప్రయత్నించినను భాషాసౌష్ఠవము నుపేక్షచేసిరి; ఇంకను గొందఱు రెంటి నంతగాఁ బాటింపక యేయుద్దేశమును లేకయే కథనల్లిరి; నలుగురయిదుగురు మాత్ర మీరెండువిధములయిన యందములను దెచ్చుటకు పాటుపడిరి. ఆరంభదశల నిట్లు వ్రాయఁబడిన గ్రంథములలో దేనినిగాని సర్వోత్తమ మయినదని నిర్ధారణము చేయుటకష్టము. ఉన్నవానిలో సమష్టిమీఁద నాలోచించిచూడఁగా, గోటేటి కనకరాజుగారిచేత రచియింపఁబడిన వివేకవిజయమును చిలకమర్తిలక్ష్మీనరసింహముగారిచేత

యింపఁబడిన రామచంద్రవిజయమును బహుమానార్హములయినవని యేర్పడినవి
నను పయి రెండుగ్రంథములు నించుమించుగా సమానగుణవంతములుగానే కన
ంబున, వానిలో నొకటియే యగ్రగౌరవమున కర్హమయినదని
వలసుపడెనే.

ACKNOWLEDGMENT.

మ-రా-శ్రీ,	రు.	అ.	పై.
,, బి- సీతారామయ్యగారు, గోపవరము-	౩	౦	౦
,, టి- రాజగోపాలరావుగారు, బెజవాడ-	౨	౮	౦
,, ప్రెసిడెంటు తాలూకాబోర్డు, రాజమండ్రి-	౩౩	౮	౦
,, బి- గోపాలఅయ్యర్ అవర్గళ్, అమలాపురం-	౩	౦	౦
,, సి-యచ్- వెంకట్రామయ్యగారు, విశాఖపట్నము-	౨	౬	౦
,, సి- వెంకట్రావుగారు, పెనుగుమూడి-	౩	౦	౦
,, పి- వెంకటచలంగారు, విశాఖపట్నము-	౩	౦	౦
,, హెడ్డుమాస్టరు యచ్ యచ్ మహారాజా బాలికా పాఠశాల, విజయనగరము-	౩	౦	౦
,, వి- పెరుమాళ్ రెడ్డిగారు, గోపాలపురం-	౨	౯	౦
,, పి- సంజీవయ్యగారు, చెన్నపురి-	౩	౦	౦
,, ప్రెసిడెంటు తాలూకాబోర్డు నందియాల్-	౩౦	౧౮	౦
,, కే- రథాంగపాణిరావుగారు, ఈడూరు-	౩	౦	౦
,, కే- కృష్ణస్వామిరావు యస్క్వైర్, త్రివాండ్రమ్-	౬	౦	౦
,, సెక్రటరీ సాహిత్యసమాజము, విజయనగరము-	౩	౦	౦
,, యస్- రామారావుగారు, విశాఖపట్నము-	౩	౪	
,, గోపాలపురం ప్రొప్రయిటరుగారు-	౩	౦	
శ్రీనివాస అయ్యంగారు, నెలూరు-	౩	౦	
	౩	౦	

ACKNOWLEDGMENT.

మ-రా-శ్రీ,		రు.	అ.
,,	బి- సీతారామయ్యగారు, గోపవరము-	౩	౦
,,	టి- రాజగోపాలరావుగారు, బెజవాడ-	౨	౪
,,	ప్రెసిడెంటు తాలూకాబోర్డు, రాజమండ్రి-	౩౩	౪
,,	బి- గోపాలఅయ్యర్ అవర్‌గళ్, అమలాపురం-	౩	౦
,,	సి-యచ్- వెంకట్రామయ్యగారు, విశాఖపట్నము-	౨	౬
,,	సి- వెంకట్రావుగారు, వెనురుమాడి-	౫	౦
,,	పి- వెంకటచలంగారు, విశాఖపట్నము-	౩	౧
,,	హేడ్డుమాష్టరు యచ్ యచ్ మహారాజా బాలికా పాఠశాల, విజయనగరము-	౩	
,,	వి- పెరుమాల్ రెడ్డిగారు, గోపాలపురం-	౨	
,,	పి- సంజీవయ్యగారు, చెన్నపురి-	౩	
,,	ప్రెసిడెంటు తాలూకాబోర్డు నందియాల్-	౩౦	
,,	కే- రథాంగపాణిరావుగారు, ఈడూరు-		
,,	కే- కృష్ణస్వామిరావు యస్క్వైర్, త్రివాండ్రమ్-		
,,	సెక్రటరీ సాహిత్యసమాజము, విజయనగరము-	౨	
,,	యన్- రామారావుగారు, విశాఖపట్నము-	౩	
,,	గోపాలపురం ప్రొప్రయిటరుగారు-	౧	
,,	ఆర్- ఎ- శ్రీనివాస అయ్యంగారు, నెల్లూరు-	౧	
,,	డి- వెంకట్రామరెడ్డిగారు, బుచ్చిరెడ్డిపాలెము-		
,,	యన్- కుప్పస్వామి అయ్య అవర్‌గళ్, కాళహస్తి-		
,,	వి- వెంకట సూర్యనారాయణరావుగారు, విశాఖపట్నము-	౨	
,,	బి- రామలింగేశ్వరప్పగారు, రామచంద్రపురం-	౩	
,,	సి- యచ్- చలమయ్యగారు, చెన్నపురి-		
,,	టి- భగవంతంగారు, డిటో		
,,	జి- సీతారామయ్యగారు, డిటో		
,,	యన్- నారాయణరావుగారు, వియజనగరం-		
,,	యన్- కృష్ణారావుగారు, నందియాల్-		
,,	శ్రీ శ్రీ శ్రీ విక్రమదేవు మహారాజాగారు, మాడుగుల-		
,,	సి- లక్ష్మినరశింహముగారు, చెన్నపురి-		
,,	పి- బ్రహ్మానందరావుగారు. కాకినాడ-		

చింతామణి బహుమానములు.

మనోహరములగు వచనప్రబంధములను వ్రాసి పంపినయెడల, వానిలో శ్రేష్ఠ నవాని నేర్పఱిచి మొదటిదానికి నూటయిరువదియైదు రూపాయలును రెండవ దెబ్బదియైదు రూపాయలును బహుమాన మిచ్చెదమని ప్రకటించియున్నాము. ఆప్రకటన ననుసరించి యీసంవత్సరము పదునైదుగురు వచన ప్రబంధములను మాకుఁ బంపియున్నారు. ఇట్లు పంపినవారిలోఁ గొందఱు భాషాసౌష్ఠవమును మే ముఖ్యముగాఁ జూచుకొని కథాచమత్కృతి నుపేక్షించిరి; మఱికొందఱు మత్కృతికయి ప్రయత్నించినను భాషాసౌష్ఠవము నుపేక్షచేసిరి; ఇంకను గొంద నంతగాఁ బాటింపక యేయుద్దేశమును లేకయే కథనల్లిరి; నలుగురయిదుగురు ఈరెండువిధములయిన యందములను దెచ్చుటకు పాటుపడిరి. ఆరంభదశలో ఁబడిన గ్రంథములలో దేనినిగాని సర్వోత్తమ మయినదని నిర్ధారణము ము. ఉన్నవానిలో సమష్టిమీఁద నాలోచించిచూడఁగా, గోటేటి కనక చేత రచియింపఁబడిన వివేకవిజయమును చిలకమర్తిలక్ష్మీనరసింహముగారిచేత ఁబడిన రామచంద్రవిజయమును బహుమానార్హములయినవని యేర్పడినవి. పయి రెండుగ్రంథములు నించుమించుగా సమానగుణవంతములుగానే కనఁ , వానిలో నొకటియే యగ్రగౌరవమున కర్హమయినదని నిర్ధారణముచేయు పడలేదు. కాఁబట్టి రెండును సమానగౌరవమునకే యోగ్యములయినవని రెండు బహుమానములకును నిర్ణయింపఁబడిన ధనమును మొత్తముచేసి గ్రంథకర్తలకును సమానముగా పంచిపెట్టుటకు నిశ్చయించినాము. మమునుబట్టి యిద్దఱు గ్రంథకర్తలకును చెఱి నూఱు రూపాయలను మిచ్చి గ్రంథముల నింకఁ బ్రచురించుట కారంభించినారము. మఱియు బంపఁబడిన పుస్తకములలో బులుసు పాపయ్యశాస్త్రిగారు రచియించిన గాసమను చిన్నపుస్తకము బహుమానమును పొందకపోయినను రచనా నీతిబోధకత్వము మొదలయిన గుణవిశేషములనుబట్టి యిందు ప్రచురింపఁ ు. పయి సంవత్సరపు "చింతామణి బహుమానముల" నిమిత్తము వ్రాయ నపేక్షించువా రవలంబింపవలసిన నియమములు మొదలయిన పయినెల పత్రికలోఁ బ్రకటింపఁబడును.

రాజమహేంద్రవరములోని శ్రీవివేకవర్థనీ కార్యస్థానమున వెలకుదొరకు పుస్తకములు.

	రు. అ. పై.
నీతిచంద్రిక, విగ్రహము (హితోపదేశము ననుసరించి కఠినశైలిని వ్రాయఁబడిన కావ్యము.)	౧- ౨- ౦
నీతిచంద్రిక, సంధి- (విగ్రహముయొక్క తరువాతిభాగమయిన వచనకావ్యము.)	౦- ౬- ౬
రాజశేఖరచరిత్రము-	౧- ౨- ౦
సత్యరాజాపూర్వదేశయాత్రలు, మొదటిభాగము- ...	౦- ౬- ౬
సత్యరాజాపూర్వదేశయాత్రలు- రెండవభాగము.	౦- ౬- ౬
అభిజ్ఞానశాకుంతలము- (కాళిదాసుని నాటకమునకు తెలుఁగు) ...	౦-౧౩- ౦
రత్నావళి- (శ్రీహర్షదేవవిరచితమయిన సంస్కృతనాటకమునకు తెలుఁగు)	౦- ౬- ౬
మాళవికాగ్నిమిత్రము- (కాళిదాసప్రణీతమైన నాటకమునకు తెలుఁగు)	౦- ౬- ౬
ప్రబోధచంద్రోదయము-(కృష్ణమిశ్రవిరచిత సంస్కృతనాటకమునకు తెలుఁగు)	౦- ౭- ౬
రాగమంజరి- (ఇంగ్లీషుననుసరించి తెలిఁగింపఁబడినవింతయైన నాటకము)	౦- ౭- ౬
కల్యాణకల్పవల్లి (96 ప్రతులుగలమిక్కిలి రమ్యమయిన నాటకము)	౦- ౯- ౦
ప్రహ్లాదనాటకము- (భక్తిప్రధానమయిన వచనరూపనాటకము)	౦- ౪- ౬
చమత్కారరత్నావళి నాటకము- ...	౦- ౪- ౬
బాల్యవివాహము- (అతిబాల్యవివాహమువలని నష్టములను దెలుపు నాటకము)	౦- ౩- ౬
వ్యవహారధర్మబోధిని (న్యాయసభలలోని యక్రమములనుబోధించు నాటకము)	౦- ౩- ౬
వేశ్యాప్రియప్రహసనము-	౦- ౩- ౬
కౌతుకవర్ధని- (హాస్యప్రధానమయిన చిన్ననాటకము.)	౦- ౨- ౬
హాస్యసంజీవని, మొదటిభాగము (వివేకవర్ధనిలోనుండి తీసి ప్రకటించిన హాస్యసంభాషణలు.)...	౦- ౪- ౬
హాస్యసంజీవని, రెండవభాగము (వివేకవర్ధనిలోనుండి తీసి ప్రకటించిన హాస్యసంభాషణలు.)	౦- ౪- ౬
తిర్యగ్విద్వన్మహాసభ, మూషకాసురవిజయము.(బొమ్మలతోనున్న హాస్యసంభాషణలు.)	౦- ౨- ౬
మహారణ్యపురాధిపత్యము. (బొమ్మలతోనున్న విచిత్రమయినకల్పితకథ)	౦- ౩- ౬
వెనీసువర్తకచరిత్రము. (షేక్స్పియర్ నాటకమునుండి ద్విపదకావ్యముగా రచించిన ప్రథమద్వితీయాంకములు.)	౧- ౪- ౬

ఇంగ్లీషు ప్రహసనముల ననుసరించి వ్రాయఁబడిన వింతలయిన

హాస్యనాటకములు. రూ. అ. పై.

		రూ.	అ.	పై.
౧-	అపూర్వబ్రహ్మచర్యప్రహసనము-	౦-	౨-	౬
౨-	విచిత్రవివాహప్రహసనము-	౦-	౨-	౬
౩-	మహాబధిరప్రహసనము-	౦-	౨-	౬
౪-	పునర్మరణప్రహసనము-	౦-	౨-	౬
౫-	బలాత్కారగానవినోద ప్రహసనము-... ...	౦-	౪	
౬-	కలహప్రియాప్రహసనము-	౦-	౨-	౬
౭-	మహామహోపాధ్యాయప్రహసనము-.... ...	౦-	౨-	౬
౮-	యోగనిద్రా ప్రహసనము-	౦-	౨-	౬
౯-	మహావంచకప్రహసనము-	౦-	౨-	౬
౧౦-	అసహాయశూర ప్రహసనము-	౦-	౨-	౬

	రూ.	అ.	పై.
అభాగ్యోపాఖ్యానము. (పద్యరూపముననున్న హాస్యప్రబంధము-)	౦-	౨-	౬
శుద్ధాంధ్ర నిరోష్ఠ్యనిర్వచన నైషధము- (అచ్చతెలుఁగు నలచరిత్ర పద్యకావ్యము-)	౧-	౪-	౬
రసికజనమనోరంజనము- (అపరూపమయిన అచ్చతెలుఁగుశృంగార ప్రబంధము-)	౦-	౬-	౬
కవిరాజమనోరంజనము- (పురూరవశ్చచరిత్ర, వింతయిన శృంగారప్రబంధము-)	౦	-౯-	౦
ముల్లరామాయణము-	౦-	౧౧-	౦
ప్రభావతీప్రద్యుమ్నము-	౦-	౧౩-	౦
పాంచాలీపరిణయము-	౦-	౬-	౬
పత్రికవిలాసము-	౦-	౪-	౬
జాక్ గిల్బిక్ వేటగీతములు-	౦-	౧-	౬
నీతిదీపిక- (బాలురకునిమిత్తము చేయఁబడిన నీతిపద్యములపుస్తకము-)	౦-	౨-	౬
స్త్రీనీతిదీపిక- (బాలికలనిమిత్తము చేయఁబడిన నీతిపద్యములపుస్తకము-)	౦-	౨-	౬
చంద్రమతీచరిత్ర-(స్త్రీలకుమిక్కిలిఉపయుక్తమైననీతిబోధకపుస్తకము)	౧-	౪-	౬
సత్యవతీచరిత్రము- (స్త్రీలకుఉపయుక్తమయిన కల్పితకథ-)	౦-	౪-	౬
సత్యసంజీవని- (స్త్రీలకుపయోగించెడు నీతిబోధకమయినకథ-)	౦-	౪-	౬
సత్యాద్రౌపదీసంవాదము, మాతృపూజ & పితృపూజ- ...	౦-	౧-	౬
సంగ్రహవ్యాకరణము- (పఠితులకుపయోగించు సులభమయిన తెలుఁగు వ్యాకరణము-)	౦-	౫-	౬

ఈక్రింది పుస్తకములు పదునాలుగు షేక్స్పియరను మహాకవియొక్క నాటకకథల ననుసరించి వ్రాయఁబడిన మనోహరములయిన కథలు.

శారీరశాస్త్రసంగ్రహము- (వైద్యులకును జనసామాన్యమునకును గూడ మిక్కిలి యుపయుక్తమై పటములతోఁ బ్రకటింపఁబడిన శరీరతత్త్వమును తెలుపు గ్రంథము.) ౧- ౧- ౦

ఆంధ్రకవుల చరిత్రము, మొదటిభాగము- ౦- ౧౧-౦

దేహారోగ్యధర్మబోధిని- (స్త్రీలకును బాలకులకును అత్యంతోపయుక్తమయిన శరీరారోగ్యధర్మములను బోధించు పుస్తకము.) ౦- ౪- ౬

ఉపన్యాసమంజరి- (మతవిషయకములును నీతివిషయకములును నయిన యుపన్యాసములుగలది.) ౦- ౬- ౬

అథర్వణకారికలు- (తెలుఁగువ్యాకరణమునుగూర్చిన సంస్కృతశ్లోకములు) ౦- ౨- ౬

ఆంధ్రతర్కసంగ్రహము- (అన్నంభట్టకృతమయిన తర్కసంగ్రహము తెలుఁగు.) ౦- ౧- ౬

కావ్యసంగ్రహము- ౧- ౨- ౦

ఈ క్రిందివి బ్రహ్మశ్రీ కందుకూరి-వీరేశలింగముగారిచే నప్పుడప్పుడు చేయఁబడుచువచ్చిన యుపన్యాసములు.

		రు.	అ.	పై.
౧.	వేశ్యాకాంతలయుపన్యాసము-	౦-	౨-	౦
౨-	అతిబాల్యవివాహము-	౦-	౨-	౦
౩-	విగ్రహారాధనము-	౦-		౧
౪-	ఐకమత్యము-	౦-		
౫-	ఈశ్వరదత్తపుస్తకములు-	౦-		
౬-	దానములు	౦-	౧-	౬
౭-	స్త్రీపునర్వివాహచరిత్ర-	౦-	౧-	౬
౮-	స్త్రీపునర్వివాహవిషయకోపన్యాసము- ...	౦	౨-	౬
౯-	స్త్రీపునర్వివాహవిషయక ప్రథమవిజ్ఞాపనము. ...	౦-	౨-	౬
౧౦.	స్త్రీపునర్వివాహ విషయక ద్వితీయవిజ్ఞాపనము ...	౦-	౨-	౬
౧౧-	స్త్రీపునర్వివాహశాస్త్రసంగ్రహము- ...	౦-	౩-	౬
౧౨-	స్త్రీపునర్వివాహవ్యాపారముయొక్క భూతవర్తమానస్థితులు.	౦-	౧-	౬
౧౩-	సకాయకష్టకర్తలు- ...	౦-	౧-	౬
౧౪-	దేశీయమహాసభయు దానియుద్దేశములును-	౦-	౪-	౬
౧౫-	జన్మాంతరము.	౦-	౨-	౬
౧౬-	స్వయంకృషి	౦-	౨-	౦
౧౭-	ఈశ్వరోపాసనము-	౦-	౨-	౬
~~౧౮- శంకరాచార్యులు.~~		౦-	౧-	౬
౧౯-	హిందూమతములు-	౦-	౧-	౬
౨౦-	ప్రార్థన-	౦-	౧-	౬
౨౧-	మానుషధర్మము	౦-	౨-	౦
౨౨.	విద్యాధికులధర్మములు.	౦-	౨-	౦
౨౩-	వర్ణము-	౦-	౨-	౬

నీతికథామంజరి అను ఈసపుకథలు ప్రథమభాగము- ఇంగ్లీషునుండి తెలుఁగుభాషకనుకూలముగా నీతిపద్యములతో వచనరూపమున తెనిఁగింపఁబడి చిత్రపటములతో ప్రకటింపఁబడినది. బాలురకును బాలికలకునుజనసామాన్యమునకునుమిక్కిలియుపయుక్తముగానుండును.) ౦- ౯- ౦

పదిరూపాయలకంటెతక్కువగాని మొత్తమునకు పుస్తకములు కొన్నపక్షమున నూటికి పదిరూపాయులవంతున పుస్తకములధికముగానియ్యఁబడును.

ఈపుస్తకములు కావలసినవారు, గోదావరిజిల్లా, రాజమహేంద్రవరము శ్రీవివేకవర్ధనీ ముద్రాక్షరశాల మేనేజరుగారికి వ్రాసితెప్పించుకోవచ్చును.